టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్
సగర్వంగా నిల'బడి'
LEAP
పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50



టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్
సగర్వంగా నిల'బడి'
LEAP
పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్


# సగర్వంగా నిల'బడి'

## టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

LEAP

## పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

**షైనింగ్ స్టార్స్‌కు అభినందనలు... టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు...**

అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన..

**ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..**

**వారి బంగారు భవితకు బాటలు వేయండి..**



దుల్ల చిన్నారి
జెడ్పీ హైస్కూల్, సంపర



సిరిగినీడి రిషిత లక్ష్మీ నిహారిక
జెడ్పీ హైస్కూల్, సమంతకుర్రు



బవిరెడ్డి దివ్య తేజశ్రీ
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్), కొల్లూరు



తనకంటి సాయిశ్రీ
ఎంజెపిఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) నెరవాడ



ఎస్ దిషిత సాయి
జెడ్పీ హైస్కూల్ వరదయ్యపాలెం



నంద్యాల కార్తీక
జెడ్పీ హైస్కూల్ పి లక్ష్మీవాడ



పత్రి హర్షిణి
జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, తుని



ఆర్.డి వైష్ణవి
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) హెచ్.ఎస్. కోటపల్లి (పీలేరు)



కోల లక్ష్మీ వెంకటేశ్వర్
జెడ్పీ హైస్కూల్, నాగులగుట్టపల్లి (సురభి)



గాలిదేవర హర్షిణి సత్యదుర్గ
జెడ్పీ హైస్కూల్, పి లక్ష్మీవాడ






కొర్రకూటి యశ్విత
బీఎస్ఆర్ఎన్ జెడ్పీ హైస్కూల్ నాగుల వెల్లటూరు



వేగిరాజు కావ్య హాసిని
మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ శ్రీనగర్, కాకినాడ



మహమ్మద్ ఏ ఫర్హీన్
ఎస్టీబీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బీఎన్ స్ట్రీట్, విజయవాడ




**పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్**

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



లేహ్‌లోని విమానాశ్రయంలో గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్‌సక్సేనా తదితరులు

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు గిరిజనులు మృతి

### శోక సంద్రంలో జంపర్‌కోట గ్రామం

**సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** సీతంపేట దోనుబాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో జంపర్ కోట గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మృతి చెందారు. దీంతో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రాయకురిడి గ్రామంలో జరిగే గ్రామ దేవత పండగలకు వీరంతా ఆటో ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా సీతంపేట సమీపం ఒకటో గేద్ద మలుపు వద్ద ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి సంఘటనలో జంపర్ కోటకు చెందిన జీలకర్ర మోహన్‌రావు (60) జీలకర్ర వరలక్ష్మి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మోహన్‌రావు తలకు బలమైన గాయం తగలడంతో సంఘటనా స్థలంలోనే చనిపోయాడు. వరలక్ష్మికి స్వల్ప గాయం తగలడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. దోనుబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో జంపర్ కోట గ్రామానికి చెందిన ప్రయాణికుల ఆటోలో రాయకురిడి గ్రామ దేవత ఉత్సవాలు వచ్చి తిరిగి ప్రయాణంలో జంపర్ కోట ఘాట్ రోడ్‌లో ఆటో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కొండ గొర్రె శ్రావణి ఊలక శాంతి, హారిక భూలక్ష్మితో పాటు ఆటో డ్రైవర్ అక్కు పల్లి రవణ సంఘటనా స్థలంలో మృతి చెందగా మల్లమ్మకు తీవ్ర గాయాలు తగలడంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇది ఆటోలో చిన్న చిన్న పిల్లలు కూడా ఉండడం వారికి స్వల్ప గాయాలు తగిలాయి. ఈ సంఘటనపై సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు దోనుబాయి ఎస్ఐ శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పాలకొండ డి.ఎస్.పి రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఇటు బెయిలు.. అటు అరెస్టు

>> మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి 35సి(3) నోటీసులు అందించారు. అదే సమయంలో గుంటూరు జిల్లా కొత్తపేట సిఐ వీరయ్య, ఎస్సైలు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ సిఎం చంద్రబాబునాయుడుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని ఏప్రిల్ 13న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో పూడి శ్రీహరిని అదుపులో తీసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే శ్రీహరి తరపున న్యాయవాదులు రేపు ఏ సమయంలో హాజరు కావాలంటే ఆ సమయంలో హాజరవుతామని పేర్కొనగా అందుకు వారు అంగీకరించలేదు. కేసు నెం77/2026కు సంబంధించి 47,48 నోటీసులు అందించిన అనంతరం పూడి శ్రీహరి వద్ద సంతకాలు తీసుకుని ఆపై అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. కాగా కుప్పం కోర్టుకు గురువారం మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్ హాజరై న్యాయవాదులతో చర్చి ంచారు.

## విప్లవాత్మక మార్పులు

>> వాళ్ల రాద్ధాంతం చేయడాన్ని మనం ఖండించాలి. రాజధాని అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని దీటుగా ఎదుర్కోవాలి. ఇతర దేశాల్లో చదరపు అడుగు ఎంతకు నిర్మిస్తున్నారు అనేది మనం తెలుసుకుని అసలు నిజాలు చెప్పాలి. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఇదే టెక్నాలజీతో చేసే నిర్మాణాల కంటే మనం తక్కువ ఖర్చుతో చేస్తున్నాం అని సీఎం చెప్పారు. అసెంబ్లీ, సచివాలయం భవనాలు, హైకోర్టు ఐకానిక్ స్ట్రక్చర్స్ వస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నారని.. అందరూ వచ్చి చూసేలా భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని మంత్రులకు తెలిపారు. ధరల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. పెట్రోల్, డీజిల్‌పై ప్రతిపక్షం చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పాలని సూచించారు. తొలుత ఇంధన కొరత వచ్చింది... మనం వెంటనే స్పందించాం. ఇప్పుడు పెట్రోల్ బంకులలో సాధారణ పరిస్థితి ఉంద్ధి అని అన్నారు. ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రులు వెంటనే స్పందించాలన్నారు.

**ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోవాలి..**

ఒక స్థాయి ఉద్యోగుల నియామకాల్లో ఏఐ, ఐటీ తప్పనిసరి చేయాలని సీఎం అన్నారు. మంత్రులు కూడా ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోకుంటే వెనుకబడిపోతారని తెలిపారు. జలాధార, జల హారతి కార్యక్రమాల్లో మంత్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలని మంత్రి రామానాయుడికి సీఎం సూచించారు. పెరుగుతున్న ఎండలు, ఉష్ణోగ్రతలపై మంత్రులు పర్యవేక్షించాలని.. ప్రజలకు తగిన జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీరు, ముందస్తు చర్యలను మంత్రులు పర్యవేక్షించాలని ఆదేశించారు.సూర్యఘర్ లక్ష్యాల కోసం ఇంకా బాగా పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికి సీఎం సూచించారు. సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యాలను సీఎంకు మంత్రి వివరించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లొచ్చిన మంత్రులు అక్కడి అధ్యయనాలపై వ్యక్తిగతంగా నివేదికలు ఇవ్వాలన్నారు. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరు ఓ స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. పుట్టపర్తి వద్ద ఏరోస్పేస్ డిఫెన్స్ క్లస్టర్‌కు వేగంగా అనుమతులు రావటం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగమని చంద్రబాబు ప్రశంసించారు. సింగపూర్ వెళ్లి వచ్చిన మంత్రులు.. అక్కడ నేర్చుకున్న విషయాలను మిగతా మంత్రులకు వివరించే అంశంపై కూడా త్వరలోనే సమావేశం అవుదామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## న్యాయశాఖలో కొత్తగా 21 పోస్టులు

>> నిర్మాణం ఉంటుందని వెల్లడించారు. ఒక్కొక్కటి 43 టవర్స్ ఉంటాయి 2 టవర్స్‌లోనే అన్ని సదుపాయాలు ఉంటాయని స్పష్టం చేసారు. పోలవరం నిర్వాసితులకు ఇళ్లు నిర్మించుకునేందుకు 3.57 లక్షలు ఇవ్వనుండగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాక బయట కట్టుకుంటాం అంటే భూమికి లక్ష రూపాయలు అధనంగా ఇవ్వాలని మంత్రిమండలిలో నిర్ణయించారని పయ్యావుల వివరించారు.

## అంతర్జాతీయ స్థాయిలో అమరావతి

>> జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంపుకు అలానే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంచెందుకు ఆమోదం లభించింది. వివిధ సంస్థలకు భూములను కేటాయించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవన రులు, రెవెన్యూ, రవాణ శాఖలకు సంబంధిం చి పరిపాలనా అనుమతులు, సేవల మెరుగు ప్రతిపాదనలకు ఆమోదించింది.

## 4న లాసెట్

>> మహిళలు ఉన్నారు. హాల్ టికెట్ల డౌన్‌లోడ్ ఏప్రిల్ 20వ తేదీ నుండి ప్రారంభమైందని తెలిపారు. అత్యధికంగా గుంటూరులో 14కేంద్రాలు అతి తక్కువగా విజయనగరంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మేనెల 4వతేదీ ఉదయం 9గంటల నుండి 10.30గంటల వరకు మూడు సంవత్సరాలు ఎల్ ఎల్ బి, మధ్యాహ్నం 2గంటల నుండి 3.30గంటల వరకు ఐదు సంవత్సరాల ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం ప్రవేశాలకుపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్ష ప్రారంభ సమయం తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాల్‌లోకి ప్రవేశం అనుమతించబడదన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు / పాన్ కార్డు / ఓటర్ ఐడీ / పాస్‌పోర్ట్ / డ్రైవింగ్ లైసెన్స్) తప్పనిసరిగా తీసుకురావాలి. రఫ్ వర్క్ కోసం బ్లూ,నలుపు బాల్‌పాయింట్ పెన్నులు మాత్రమే అనుమతించబడతాయి.

ప్రశ్నపత్రంపై ఎటువంటి సందేహాలు ,వివరణలు పరీక్ష సమయంలో స్వీకరించబడవు.హాల్ టికెట్, పెన్ ,గుర్తింపు కార్డు తప్ప ఇతర ఏ వస్తువులు కూడా పరీక్షా హాల్‌లోకి అనుమతించబడవు.

అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న అన్ని సూచనలను, పరీక్ష కేంద్ర వివరాలు, సెషన్ సమయాలు ,మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి ఖచ్చితంగా పాటించాలని ఆమె తెలిపారు. ఈమీడియా సమావేశంలో వర్సిటీ పిఆర్‌ఒ డాక్టర్ రజని పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

01-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, కృత్తిక కార్తె
పౌర్ణమి రా.10.54
స్వాతి తె.4.35
వర్జ్యం : ఉ.8.26-ఉ.10.11
దు.ఉ.8.15 - ఉ.9.06, 2)మ.12.30-మ.1.21
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం :** చిట్టి పొట్టి వివాదాలు ఈ రోజు చోటు చేసుకున్నప్పటికీ మీపై అవి పెద్దగా ప్రభావం చూపవు. బంధువుల కలయిక.

**వృషభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**మిథునం:** వద్దు అనుకున్న పలు అవకాశాలు దగ్గరకు రానున్నాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం:**నిర్మాతలకు, ఎగ్జిబ్యూటర్లకు, డిస్ట్రిబ్యూటర్లుకు అనుకూల ఫలితాలే గోచరిస్తున్నాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** మీ చేతికందవలసిన ధనంలో మూడువంతులు చేతికందుతుంది. మీ అంచనాలు దరిదాపుగా నిజమవుతాయి.

**కన్య:** విదేశీయాన యత్నాలు, దూరప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. వస్తుభద్రత పట్ల జాగ్రత్త వహించండి.వస్త్రలాభం.

**తుల:**చాలా విషయాలలో ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** అంతిమ విషయాలు మాత్రం మీ సొంతమవుతాయి. సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగవలసి ఉంటుంది.

**ధనుస్సు:** అనేక సందర్భాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. కాని వాటిని పాటించరు.చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**మకరం:** సంతాన విద్యా విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి పరంగా సాధారణంగా వుంటుంది.వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** ముందుచూపుతో అనేక కార్యక్రమాలను ఏకకాలంలో ప్రారంభిస్తారు. ఆరోగ్యం పరంగా జాగ్రత్తలు అవసరం.

**మీనం :**సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల అండదండలు సాధించుకోవడానికి ఎంతో కృషి చేస్తారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గూడు కూలింది.. గుండె చెదిరింది!

>> కూల్చివేసింది. దీంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. వృద్ధులు గర్భిణీలు పిల్లలతో మేము వేసవికాలం ఎక్కడ తలదాచుకోవాలంటు బాధితులు శోకాలు పెడుతున్నారు. ప్రభుత్వం చివరికి న్యాయస్థానం కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వివరాల లోకి వెళితే మత్స్యపురి గ్రామంలో ట్యాంకు పోరంబోకులో తరతరాలుగా ప్రధానంగా ఎస్సీలు 27 కుటుంబాల వరకు జీవిస్తున్నారు అలాగే వారి పక్కన మరి కొన్ని కుటుంబాల వారు కూడా జీవిస్తున్నారు. బ్రిటిష్ వారి కాలం నుండి తాము ఇదే స్థలంలో ఇళ్లలో జీవిస్తున్నామని వారు చెబుతున్నారు గతంలో తమకు ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చారని తమ పూర్వీకులకు రెవెన్యూ సంబంధించిన నెంబర్ లు తెలియకపోవడంతో వేరే నెంబర్లలో ఇల్లు కట్టుకుని ఉండవచ్చునని నేడు వందల సంవత్సరాల తర్వాత ఇల్లు తొలగించడం ఏమిటని ఇదేమి దారుణమని ప్రశ్నిస్తున్నారు అయితే దీనికి కారణం దళితులకు, పేదలకు పక్కనే ఉన్న పట్టా భూములు జిరాయితీ భూముల రైతులకు ఉన్న వివాదాలే ఈ జిల్లా తొలగింపుకు కారణమని తెలుస్తుంది. తమ బోదులను ఆక్రమించారంటూ వివాదాల నేపథ్యంలో రైతులు హైకోర్టుకు వెళ్లి ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని పిటిషన్ వేశారు. దీంతో హైకోర్టు ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించింది. అయితే దళితులు దశాబ్దాల తరబడి ఉండడంతో అధికారులు కూడా వెంటనే ఇళ్ల ను ఖాళీ చేయించలేకపోయారు. దీంతో రైతులు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద మళ్లీ హైకోర్టును ఆశ్రయించారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు అధికారులను తీవ్రంగా మందలించడంతో జిల్లా అధికారులు సైతం మత్స్యపురి గ్రామానికి వచ్చి యుద్ధ ప్రాతిపదికన పేదల 27 ఇళ్లను ఖాళీ చేయించారు.. అయితే ఇక్కడ వారికి పునరావాసం కల్పించకపోవడం విశేషం. పేదలు కోర్టును ఆశ్రయించడంలో వాదనలో వినిపించడంలో వైఫల్యం చెందడం వల్లే పేదల ఇల్లు అధికారులు ఖాళీ చేయించారని పలువురు భావిస్తున్నారు. ఎంత జరుగుతున్న ఏ నాయకుడు వారికి పునవాసాన్ని కల్పించలేదు ఎవరు భరోసాన్నివ్వకపోవడం వారి తలరాత కావొచ్చు. కనీసం కలెక్టర్ అయిన స్పందించి తమను ఆదుకోవాలని ఆ పేదలు కోరుతున్నారు.

## 24 X 7 నాణ్యమైన విద్యుత్

>> విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక, సంసిద్ధత అవసరమని ఆయన పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, అన్ని రంగాలలో నిరంతర, నాణ్యమైన, నమ్మకమైన 24గంటలు గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు సమర్థవంతమైన, అత్యవసర ప్రణాళికను ఏర్పాటు చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.ఏపిజెన్‌కో-ఎన్‌హెచ్‌పీసీ సంయుక్త సంస్థ (ఏంజెల్) 5వ బోర్డు సమావేశం కూడా కే విజయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి (ఏంజెల్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల ఏర్పాటు, పురోగతిని ఆయన సమీక్షించారు. ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు పొందడం, టెండర్ ప్రక్రియలను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలని విజయానంద్ సూచించారు. అదేవిధంగా, జలవనరుల శాఖ (డబ్ల్యూఆర్‌డీ) నెడ్ క్యాప్ తో సమన్వయం చేసుకొని నూతన ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పీఎస్‌పీలు) కోసం అవసరమైన ఇన్‌పుట్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నెడ్ క్యాప్ ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్కుల్లో సౌర విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ప్రాజెక్ట్ అమలు లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్‌హెచ్‌పీసీ, ఏపిజెన్‌కో మధ్య నిరంతర సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు.గడికోట, అరివేటి పల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఏపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. సూర్య సాయి ప్రవీణ్‌చంద్, ఏపి విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృధ్వీ తేజ్ ఇమ్మడి, పి. పుల్లా రెడ్డి, ఏంజెల్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, డైరెక్టర్ అమితాభ్ ఝా, ఏపిజెన్‌కో హైడెల్ డైరెక్టర్ సుజయ్ కుమార్; ఏపి ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏ.కె.వి. భాస్కర్, జె.వి. రావు తో పాటు విద్యుత్ రంగానికి చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో

## ఇటలీ భారత్‌లమధ్య రక్షణరంగ భాగస్వామ్యం మరింత పటిష్టం

### ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టోతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత్ ఇటలీ దేశాలమధ్యరక్షణరంగ భాగస్వామ్యం మరింత బలపడే విధంగ ఆరెండుదేశాల రక్షణమంత్రుల సమక్షంలో ఒప్పందాలు రిగాయి. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇటలీ రక్షణమంత్రి గ్యూడో క్రోసెట్టో భారత్ పర్యటనలో భాగంగా గురువారం ఆయనతో చర్చలుజరిపారు. ద్వైపాక్షిక మిలిటరీ పరస్పర సహకార ప్రణాళికపై ఇరువురు మంత్రులమధ్య చర్చలుజరిగాయి. మాణెక్‌షా కేంద్రంలోజరిగిన ఈచర్చల్లో రక్షణరంగ పారిశ్రామిక సహకారం రెండుదేశాలమధ్య మరింతపెరగాలని సూచించారు. ఇరుదేశాల రక్షణమంత్రులు కూడా భారత్ ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యం శాంతి, సుస్థిరత, స్వేచ్ఛ, పరస్పర గౌరవం ఆధారంగానే ముందుకు వెళతాయని స్పష్టంచేసారు. కొత్తగా జరిగిన మిలిటరీ కోఆపరేషన్‌ప్రణాళికప్రకారం ఇక రానున్న కాలంలో రెండుదేశాల సాయుధ దళాలు, రెండుదేశాల మిలిటరీ సంప్రదింపులు వచ్చే ఏడాదినుంచే ప్రారంభం అవుతాయని రక్షణశాఖ ప్రకటన విడుదలచేసింది.

అనేక మౌలిక సమస్యలు, కీలక అంశాలపై మా ఇద్దరిమధ్య సమగ్ర చర్చలుజరిగాయని ప్రాంతీయ, ప్రపంచ స్థాయి అంశాలు కూడా చర్చకు వచ్చాయని రాజ్‌నాథ్‌సింగ్ ట్వీట్‌చేసారు. అలాగే పశ్చిమాసియాలో ఉన్న ప్రస్తుతపరిస్థితిపైనా చర్చించామన్నారు. రెండుదేశాలకు ఉపకరించేవిధంగా రక్షణరంగ పారిశ్రామిక సహకారం అంటే ఉత్పత్తి, తయారీ వినియోగం వంటి వాటిలోకూడా చర్చించామని, భారత్ ఆత్మనిర్భర్‌భారత్ ప్రణాళికతోఆటు ఇటలీ రక్షణరంగ సహకార కార్యాచరణపైనా చర్చలు జరిపామని తెలిపారు. అలాగే రెండుదేశాల సైనికదళాలు పరస్పరం కవాతులు, విన్యాసాలు చేసుకోవడం ద్వారా రక్షణరంగ భాగస్వామ్యం అవగాహణ మరింతపెరుగుతుందన్నారు. అంతకుముందు జాతీయ అమరవీరుల స్థూపం వద్ద ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టో నివాళులర్పించారు. అలాగే మానెక్‌షా కేంద్రంలో ఇటలీ రక్షణమంత్రి త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించారు.

## టెన్త్‌లో బాలికలే టాప్

>> 78.39 ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. మొత్తంగా బాలురుతో పోలిస్తే 5.22 శాతం అధిక ఉత్తీర్ణత బాలికలు సాధించడం విశేషం. దాదాపు 2161 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదు, 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వాట్సప్ నంబరు 9552300009 ద్వారానూ ఫలితాలు చూసుకునే అవకాశం ఉంది. మన మిత్ర 9552300009 నంబర్‌కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లలో కూడాఫలితాలు అందుబాటులో ఉన్నాయి. మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలిచింది.ఈ జిల్లాకు 96.07 శాతం ఉత్తీర్ణత లభించింది. రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శాతం 95.85 శాతం ఉత్తీర్ణత. మూడో స్థానంలో విజయనగరం జిల్లాలో 91.08 శాతం ఉత్తీర్ణత లభించింది.జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు గమనిస్తే కర్నూలు జిల్లా 71.08 శాతం ఉత్తీర్ణత .విశాఖపట్నం 89.51శాతం ఉత్తీర్ణత, గుంటూరు 88.89శాతం, ఉత్తీర్ణత .తూర్పు గోదావరి 88.49 శాతంఉత్తీర్ణత, కృష్ణా జిల్లా 88.06 శాతం ఉత్తీర్ణత. స్టీఆర్ జిల్లా 87.91 శాతం ఉత్తీర్ణత, నెల్లూరు 87.37 శాతం ఉత్తీర్ణత అనంతపురం 77.17 శాతం ఉత్తీర్ణత,చిత్తూరు 76.69 శాతం ఉత్తీర్ణత లభించగ చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 57.12 ఉత్తీర్ణతశాతంతోనిలిచింది. చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతంగా ఉంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈసారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 83.69 శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండ్ క్లాస్‌లో 11.87 శాతం విద్యార్థులు, థర్డ్ క్లాస్‌లో పాసైన 4.44 శాతం విద్యార్థులు పాసయ్యారు. మే 25 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి మే 1 నుంచి 9 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 1 నుంచి దరఖాస్తుకు అవకాశం ఉంది.

**పదో తరగతి ఫలితాల్లోనూ ఏపీ సెకండ్ ప్లేస్‌లో నిలిచిన ఎంజేపీ బీసీ గురుకులాలు..**

టెన్త్ ఫలితాల్లో 96.02 శాతం సాధించి స్టేట్ సెకండ్ ప్లేస్ లో ఎంజేపీ గురుకులాలు నిలిచారు. 596, 593 మార్కులు నరవాడ ఎంజేపీ స్కూల్ విద్యార్థులు సాధించారు. 100 స్కూళ్లకు గానూ 30 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు దక్కాయి. విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రభుత్వ పరిధిలో ఉండే గురుకులాల్లో ఎంజేపీదే టాప్ ప్లేస్‌గా నిలిచింది,ఎంజేపీ గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత హర్షం వ్యక్తంచేసారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు మంత్రి తెలిపారు. బీసీ బిడ్డల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితమే ఈ అత్యుత్తమ ఫలితాలు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు బీసీ బిడ్డలు, వారి తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు అంటూ మంత్రి సవిత ప్రకటన విడుదల చేసారు.

## ఇరాన్‌లో 21 మంది ఉరితీత

### 4వేలమందికిపైగా నిరసనకారుల అరెస్ట్

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** పశ్చిమాసియాలో ఇరాన్ సాగిస్తున్న యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తుంటే మరోవైపు ఇరాన్ ప్రభుత్వం తన స్వదేశీ పౌరులపై కూడా దాడులు కొనసాగిస్తోంది. యుద్ధం మొదలైన ఈ రెండు నెలల కాలంలోనే కనీసం 21 మందిని ఆ దేశ ప్రభుత్వం ఉరితీసిందని, 4వేల మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం చీఫ్ వోల్కర్ టర్క్ ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇరాన్ ప్రభుత్వం తమ దేశ పౌరులతో అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. జనవరిలో జరిగిన నిరసనల కారణంగా 9 మందికి, ప్రతిపక్ష గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో 10 మందికి, గూఢచర్య నేరంపై మరో ఇద్దరికి మరణశిక్షలు అమలు చేశారు. జాతీయ భద్రత పేరుతో 4,000 మందిని జైళ్లలో బంధించారు. నార్వేకు చెందిన ఇరాన్ హ్యూమన్ రైట్స్ సంస్థ లెక్కల ప్రకారం ఏప్రిల్ 8వ తేదీన కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా అరెస్టులు ఆగలేదని, మరో 767 మందిని అదనంగా అదుపులోకి తీసుకున్నారని తెలిపింది.

## కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇచ్చేయండి

### బ్రిటన్ కింగ్ ఛార్లెస్‌ను కోరిన న్యూయార్క్‌మేయర్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** న్యూయార్క్ సిటీ మేయర్ జోహ్రాన్ మామ్‌దానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తనకు కింగ్ ఛార్లెస్3తో మాట్లాడే అవకాశం వస్తే, కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇవ్వాలని కోరేవాడినన్నారు. కోహినూర్ వజ్రాన్ని అప్పగించమని కింగ్ ఛార్లెస్‌ను ఎంకరేజ్ చేసేవాడినని ఓ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. బ్రిటీష్ చక్రవర్తి కింగ్ ఛార్లెస్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఒకవేళ కింగ్ ఛార్లెస్‌ను కలిస్తే ఏం అడుగుతారని మామ్‌దానీని అడిగిన సందర్భంలో ఆయన ఈ సమాధానం ఇచ్చారు. అమెరికా ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడడం గౌరవప్రదంగా ఉన్నట్లు కింగ్ ఛార్లెస్ తెలిపారు. వైట్‌హౌజ్‌లో తనకు, క్వీన్ కమిల్లాకు ట్రంప్ దంపతులు విందు ఇచ్చినట్లు ఛార్లెస్ పేర్కొన్నారు. న్యూయార్క్ సిటీలో ఉన్న 9/11 స్మారకాన్ని కింగ్ ఛార్లెస్ దంపతులు విజిట్ చేశారు. ఉగ్రవాద బాధితులకు నివాళి అర్పించారు. మన్‌హట్టన్‌లో పేద పిల్లలు, కుటుంబాలకు మద్దతు ఇస్తున్న హార్లేమ్ గ్రోన్ అర్బన్ ఫామ్స్‌ను కూడా ఛార్లెస్ సందర్శించారు.

## యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలి

### వ్యవసాయ, పశుసంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సుమారు 25 లక్షల మంది రైతులు పశుసంవర్ధక రంగంపై ఆధారపడి ఉన్నారని ఏపీ వ్యవసాయ,పశుసంవర్ధకశాఖా మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం ఉదయం పశుసంవర్ధక మార్గదర్శిని ఈ-మ్యాగజైన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 2025- 26లో ఈ రంగం ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి కలిగిందని చెప్పారు. యువత సాంకేతిక రంగాలవైపు వెళుతూ పశుసంవర్ధకానికి దూరమవుతున్నారని అన్నారు. ఏఐ ప్రభావంతో ఉద్యోగాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోందని.. అందుకే యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలని కోరారు. పాడి పశువులు, కోళ్లు, పందుల పెంపకాన్ని వాణిజ్యపరంగా చేపట్టాలని మంత్రి సూచించారు.విశాఖలో 3 రోజుల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని.. ఇప్పటివరకు 1500 మందికి శిక్షణ ఇచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. అందులో 200 మంది విజయవంతంగా వ్యాపారం ప్రారంభించారన్నారు. ఏప్రిల్ నుంచి ఈ మ్యాగజైన్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. స్మైల్ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా అందరికీ చేరుస్తున్నామన్నారు. పశుఆరోగ్యం, పోషణ, మార్కెటింగ్‌పై పూర్తి సమాచారం అందుతుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణలో ఏపీ హైకోర్టు గురువారం విచారణ నిర్వహించింది అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ప్రభుత్వం తరపున కోర్టుకు పలు ముఖ్యమైన అంశాలను నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. దీంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని స్పష్టం చేశారు వేసవి సెలవుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోమని, ఎన్నికలను అనుకూల సమయంలో నిర్వహిస్తామని ఏజీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు పై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. బీసీల జనగణన సర్వే వేగంగా కొనసాగుతోందని చెప్పారు. మరో నెల రోజుల్లో ఈ సర్వే పూర్తవుతుందని వెల్లడించారు. ఈ సర్వే పూర్తయ్యాకే ఎన్నికల ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50

మూడో కాన్పుకు ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే: -మద్రాసు హైకోర్టు

మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి

9

పెనుభారం మోపిందని కేబినెట్‌లో పాక్ ప్రధాని షరీఫ్ ఆందోళన
800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు

## ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు



9

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేత మా సొంత నిర్ణయమే!

9





# టెన్త్‌లో బాలికలే టాప్

## 87.90 శాతంతో వారిదే పైచేయి..

### బాలురు ఉత్తీర్ణత 82.68 శాతం

### పార్వతీపురం జిల్లా టాప్, అల్లూరి జిల్లా లాస్ట్

### మే 25 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

### విజేతలైన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలు వెలువడ్డాయి."ఎక్స్' వేదికలో ఫలితాలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ విడుదల చేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలను తెలియజేశారు. ఫెయిల్ అయినవారు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇక పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 85.25గా నమోదైంది. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 81.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ ఏడాది ఉత్తీర్ణత మరింత మెరుగైంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90గా ఉండగా, బాలురు ఉత్తీర్ణత శాతం 82.68గా నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో >>2

## అంతర్జాతీయ స్థాయిలో

# అమరావతి

### క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణంతో మౌలిక వసతులు



గురువారం అమరావతిలో చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం దృశ్యం

### ఎస్టీఎఫ్‌లో 385 మంది హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

### ఢిల్లీలో కొత్త ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణం

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో 26 అంశాలకు ఆమోదం

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో రూపొందించిన ప్రణాళికలను అమలు చేసే దిశలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు 20కిపైగా అజెండాల అంశాలపై చర్చ సందర్భంగా పలు మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ క్రమంలోనే మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినెట్ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సీఎం చంద్రబాబుఅధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం 20కుపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి 21 కొత్త పోస్టులు సృష్టికి ఆమోదం లభించింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ ఆన్‌రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, ఈటీసీ శిక్షణ కేంద్రాల్లో 20 పోస్టులు (6 రెగ్యులర్, 14 అవుట్ సోర్సింగ్) సృష్టించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**ఢిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణం**

అదనంగా మరో 9 ఆఫీస్ సబ్‌ఆర్డినేట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు అలానే ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్ల అంచనాతో కొత్త ఏపీ భవన్ నిర్మాణ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. నెల్లూరు, కాకినాడ, కర్నూలు, కడప ప్రాంతాల్లో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాజెక్ట్ విలువపై 2% స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చే ప్రతిపాదనకు ఇంక కృష్ణా నది తీర రక్షణ పనులకు రూ.443.26 కోట్లతో 3ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు ఇచ్చారు.

**క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం**

అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సచివాలయ, జీఏడీ, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు, రాష్ట్ర శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు ఆమోదం లభించింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు రూ.1180.54 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. మొత్తంగా అమరావతిలో రూ.2,540 కోట్లతో పలు అభివృద్ధి చేపట్టాలని ఏపీ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. అమరావతి 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, >>2



# 4న లాసెట్

### 13 జిల్లాల్లోని వంద కేంద్రాల్లో పరీక్షలు

### సిఇటి చైర్‌పర్సన్ ఆచార్య ఉమ

**తిరుపతి,ఏప్రిల్ 30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రపదేశ్‌వ్యాప్తంగా మేనెల 4వతేదీ రెండు సెషన్లలో లాసెట్ ప్రవేశపరీక్షలు జరగనున్నాయి. 13 జిల్లాల్లోని వంద పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి. పరీక్ష ప్రారంభమైన తరువాత నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరు. పరీక్షలు ప్రారంభానికి కనీసం ఒకటిన్నర గంట ముందుగా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. లాసెట్ -2026 ప్రవేశపరీక్ష వివరాలను గురువారం ఉదయం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి, సిఇటిచైర్‌పర్సన్ ఆచార్య వెన్నం, ఉమ, కన్వీనర్ ప్రొఫెసర్ సీత కుమారి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్ పరీక్షలను మేనెల 4వతేదీన జరుగుతాయని, ఈ లాసెట్ పరీక్షలకు 30,020మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 20,101 మంది పురుషులు, 9,919 మంది >>2

## విద్యారంగంలో

# విప్లవాత్మక మార్పులు



### ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులలో అవగాహన పెంచాలి

### 100 రోజుల ప్రణాళిక రూపొందించిన, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఆధునిక సాంకేతికత అవసరతలకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి విద్యార్ధులకు అవగాహన కల్పించాలన్నారు. కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని అవసరం ఉందన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యా విభాగాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు...రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల రీస్ట్రక్చరింగ్ జరగాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్ లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులు అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. క్వాంటం టెక్నాలజీపై కోర్సును ప్రారంభించిన ఆంధ్రా యూనివర్సిటీని అభినందించారు. ఏయూకి ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లు ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయం ప్రస్తావించారు. విద్యారంగంలో ప్రత్యేకించి మంచి సంస్కరణలు తీసుకుని రావడంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటులో మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రపంచ స్థాయి వర్శిటీలతో ఏపీ విశ్వవిద్యాలయాలు పోటీ పడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వర్సిటీలు అంటే డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలు కాకుండా సమాజం కోరుకునే ఆవిష్కరణలకు వేదిక కావాలన్నారు. విద్యార్థులు సంపద సృష్టించే మార్గదర్శకులుగా తయారుకావాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది 81.1 శాతంగా ఉన్న ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది 85.25 శాతానికి పెరిగిందని అన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం 5.22 శాతం ఎక్కువగా ఉండటం సంతోషకరమని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేష్ విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల ప్రణాళికతో ఉత్తమ ఫలితాలను సాధించడం ప్రశంసనీయమని అన్నారు. సమీక్షకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, విద్యాశాఖ ఉన్నతాధికారులు హజరయ్యారు.

**ప్రత్యర్థి పక్షం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి: సిఎం చంద్రబాబు**

ప్రత్యర్థి పక్షం ప్రభుత్వ అభివృద్ధిపై చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సింగపూర్‌లో మంత్రుల శిక్షణపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేయడంపై ఏపీ కేబినెట్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులతో మాట్లాడుతూ మనం పాలనలో శిక్షణ కోసం, సంపద పెంపు కోసం వెళ్లాం. సింగపూర్ వాళ్లు ఎవరికీ ఇవ్వని అవకాశం మనకు ఇచ్చారు. దీనిపై కూడా వైసీపీ >>2



గురువారం కుప్పం కోర్టు నుంచి బయటకు వస్తున్న పూడి శ్రీహరి

### పూడి శ్రీహరికి

# ఇటు బెయిలు అటు అరెస్టు

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ సిపిఆర్వో పూడి శ్రీహరికి కుప్పం కోర్టులో బెయిల్ మంజూరైంది. అయితే మరో కేసులో గుంటూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. గురువారం ఉదయం పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం కోర్టులో హాజరు పరిచారు. వాదోపవాదాలు విన్న తర్వాత న్యాయమూర్తి శ్రీహరికి యాభైవేల సొంత పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేశారు. అలాగే అతనికి 35సి(3)బిఎన్ఎస్ఎస్ నోటీసులు అందించాలని ఆదేశించారు. కాగా అప్పటికే కుప్పం కోర్టు బయట గుంటూరు జిల్లా కొత్తపేట పోలీసులు వేచి ఉన్నారు. >>2

## న్యాయశాఖలో

# కొత్తగా 21 పోస్టులు

### హోంశాఖలో 20 యేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు ఆమోదం: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిని అన్ని రంగాలకు పరిమితం చేసి, కార్యదక్షతతో సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. హోమ్ శాఖ లో 20ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులకు ఆమోదం తెలిపామని వివరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధిని అన్ని దిశలో జరపడంతో ఆయా ప్రభుత్వ శాఖల్లో దీర్ఘకాలిక అపరిష్కృత అంశాలను పరిష్కరిస్తున్నామన్నారు. న్యాయశాఖలో 21పోస్టులు కొత్తగా సృష్టించామన్నారు. దాదాపు 41అంశాల పై మంత్రివర్గం



నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రాష్ట్ర విభజనలో భాగంగా వచ్చిన భూమిలో దిల్లీలో ఏపీ భవన్ నిర్మాణానికి ఎన్బీసీసీ సంస్థ ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారని తెలిపారు. స్వర్ణాంధ్ర భవన్ తరహాలో మంచి పేరు కూడా పెట్టాలని సీఎం సూచించారన్నారు. స్థానిక సంస్థల్లో షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ కాంప్లెక్స్ లలో యూనిఫాం రేటు పెట్టి ప్రతి ఏడు 7 శాతం పెంచేలా చర్యలకు క్యాబినెట్ ఆమోదం తెలిపినన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కృష్ణా నది కుడి కరకట్ట డిజైన్ మార్చి 443.26 కోట్ల తక్కువ ఖర్చుతో చేపట్టే మూడు ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కరకట్ట నిర్మాణ ఖర్చును 1300కోట్ల రూపాయల నుంచి 443.26కోట్లకు తగ్గించామని అన్నారు. 11కిలోమీటర్ల మొత్తం కరకట్టలో 4 కిలోమీటర్ల మేర రోడ్డు కు సంభందించి ఈ చర్యలు ఉంటాయన్నారు. రాజధాని అమరావతి లో పరిపాలన భవనాలకు సంబంధించిన ఖర్చులకు పరిపాలన అనుమతులు మంజూరు క్యాబినెట్లో లభించింది. క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్లు ఒక్కోటి 43 అంతస్తులు ఉంటాయని తెలిపారు. సెల్ అండ్ కోర్ స్ట్రక్చర్ కోసం 1200 కోట్లు క్వాంటం వ్యాలీకి 37 లక్షల చదరపు అడుగులకు >>2

# 24 X 7 నాణ్యమైన విద్యుత్

### సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**విజయవాడ, ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితో పాటు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెరుగుతున్న పవర్ డిమాండ్ ను అందుకునేందుకు విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్పష్టం చేశారు. విద్యుత్ సౌధ నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు ఏఎన్ జి ఈ యల్ (ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి) జాయింట్ వెంచర్ కంపెనీలతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, ప్రజలకు వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన విద్యుత్ ను 24 గంటలు సరఫరా చేసేందుకు పగడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, రోజువారీ డిమాండ్ సుమారు 275 మిలియన్ యూనిట్లు (ఎంయూ)కు చేరిందని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు పెరగడం, లోడ్ పరిస్థితులు అధికమవుతున్న నేపథ్యంలో, రుతుపవనాలు ప్రారంభమయ్యే వరకు గరిష్ట వేసవి కాలంలో విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే మే, జూన్, జూలై నెలల్లో తీవ్రమైన వేడి పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పడే >>2



వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఇళ్లను కూల్చుతున్న దృశ్యం

### కోర్టు తీర్పుతో పేద ప్రజల ఇళ్లు తొలగింపు

### ఇదేమి సంక్షేమ రాజ్యం.. నిరాశ్రయుల ఆక్రోశం

### మత్స్యపురి గ్రామంలో ఉద్రిక్తత

# గూడు కూలింది.. గుండె చెదిరింది!

**ఏప్రిల్ 30, పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో:** ఏళ్ల తరబడి గూడు కట్టుకుని కాపురముంటున్న పేద గుండెలు కోర్టు నిర్ణయంతో రోడ్డుపాలయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలో యాదృచ్ఛికంగా ఊహించని పరిస్థితులు తలెత్తుతున్నాయి. దశాబ్దాల తరబడి రోడ్ల పక్కన, కాలువల పక్కన చెరువుల పక్కన నివాసం ఉంటున్న వందలాది మంది పేదలు నిరుపేదలు నిరాశ్రయులవుతున్నారు... కాలుష్యం పేరుతో, ట్యాంకు పోరంబోకు స్థలం పేరుతో రోడ్ల అభివృద్ధి పేరుతో పేద ప్రజల ఇళ్ళను తొలగిస్తున్నారు. వెంటనే వారికి పునారావాసం, కల్పించకపోవడం, ప్రత్యామ్నాయంగా ఇళ్ళు వారు ఇవ్వకపోవడం తో వారు రోడ్ల మీద పడడంతో జన జీవన స్రవంతిలో కలవడానికి, సాధారణ జీవనం తిరిగి ప్రారంభించడానికి ఎన్నో ఆటుపోట్లు ఇబ్బందులుకు గురవుతున్నారు.. ఉండి నియోజకవర్గంలో ఇల్లు తొలగింపు ప్రారంభమై ప్రహసనంగా మారిన విషయం తెలిసిందే.. నేడు తాజాగా భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో గురువారం ట్యాంక్ పోరంబోకులో నివసిస్తున్నారంటూ 27 మంది పేదల ఇళ్ళను అధికార యంత్రాంగం >>2

వార్త

ఒక పనిని బాగా చేయడం మాత్రమే కాకుండా మరింత బాగా చేయాలన్న అదనపు కోరికను కలిగి ఉండడాన్ని సామర్థ్యం అంటారు.

- హెచ్. గిల్బర్స్

# వ్యయం జానెడు.. వ్యర్థం బారెడు!

శక్తికి మించిన సహాయం కానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయోస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందన్న విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువైంది. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందిన కాడికి అప్పు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే ఇది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఏదో ఒక నాటికి చేతులు ఎత్తక తప్పని పరిస్థితులు ఏర్పడతాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం. ఆస్తులు కుదువ పెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిణమిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లు దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చేస్తుందో వేరే చెప్పక్కర్లేదు. గత రెండు,మూడు దశాబ్దాలుగా దేశంలో అనేక రాష్ట్రాలు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చి కార్యక్రమాలకు హద్దుపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఓట్లకోసం, అధికారం కోసం, సీట్ల కోసం ప్రజలు అడిగినవే కాదు అడగనివి, ఊహించని వరాలు కూడా గుప్పిస్తున్నారు. వాటిని తీర్చేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దీంతో మిగులు, నిధులతో ఉన్న రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీయే యేటావేలాది కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. మరొకపక్క పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పిట్టను కొట్టా పొయ్యిలో పెట్ట అన్నట్లుగా ఉంది. నెలానెలా ఉద్యోగస్తుల జీతభత్యాలకు కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొంది. మరొకపక్క ప్రజలను ఆరోగ్య పరంగా, ఆర్థికంగా తీవ్రంగా కృంగదీస్తున్న మద్యం ద్వారా ఆదాయం సమకూర్చుకునేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. మరొకపక్క దళారులు చేసే మోసాలు అన్నీఇన్నీ కావు. కృత్రిమ కొరత సృష్టించి ధరలను సామాన్యులు అందుకో లేనంతగా పెంచేసుకుంటున్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. మనది సంక్షేమ ప్రభుత్వమే, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న లక్షలాది మంది నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గా లకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవ్వరూదీన్ని వ్యతిరేకించరు, వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుపై జరుగుతున్న దోపిడీ మాట ఏమిటి? అంతులేని అవినీతి సంగతి ఏమిటి? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ఇప్పటికే కొన్ని లక్షల కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. ఏపద్దు కింద ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకుని వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వివరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య పది, ఇరవైశాతానికి మించరనివారు స్పష్టం చేస్తున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంది. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఒకదానికి ఒకదానికి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం? ఏది అసత్యమన్నది పాలకులకు తెలియంది కాదు. ఒకటి, రెండు కాదు, యేటా వేలాది కోట్ల దళారుల కైవసం అయిపోతున్నది. బినామీ, బోగస్, కార్డులను ఏరివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా అంతగా సఫలీకృతం కావడం లేదు. దేశవ్యాప్తంగా చూసినా ఎన్ని లక్షల బోగస్ కార్డులు ఉన్నాయో లెక్కలకు అందదు. ఈ కార్డులపై పేదలకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు, బియ్యం ఒకటేమిటి ఇండ్లతోసహా భోంచేశారు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను పూర్తిగా ఏరి వేయలేని నిస్సహాయ, నిర్భాగ్య పరిస్థితి. దళారుల ఆట కట్టించలేని దౌర్భగ్య పరిస్థితి. మరొకపక్క అవినీతి విజృంభించిపోతున్నది. ఇంకొక పక్క రైతులకు గిట్టుబాటు కానరావడం లేదు. అందుకే ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. ఈ సంక్షేమ కార్యక్రమాన్ని కొందరు దళారులకు,మరికొందరు వ్యాపారులకు కల్పతరువుగా మారుతున్నాయి. లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే అందుకు పెద్దగా తప్పు పట్టలేం. కానీ నెలనెలా ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న కొందరు అధికారులను విమర్శించే కంటే వీరిని ప్రోత్సహిస్తున్న రాజకీయ నాయకులను నిందిం చాలి. ఏదిఏమైనా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, నిర్మాణాత్మక కార్యక్రమాల నిధులు పక్కదారి పట్టకుండా దళారుల పాలు కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ నడుం కట్టాల్సిన తరుణమిది. ప్రజాపాలకులు అనేవారు ప్రతిపైసా ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయం విస్మరించరాదు.

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవ వాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.



అరిస్టాటిల్

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరుతీర్పు అత్యంత పవిత్రమైనది. ప్రజలు ఒకసిద్ధాంతాన్ని నమ్మి తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. అయితే ఇటీవల రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులు ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు గురై పక్షాలు మార్చడం ప్రజాస్వామ్యవిలువలకే గొడ్డలిపెట్టు. ప్రస్తుతం ఉన్న ఫిరాయింపు నిరోధక చట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఈ చట్టంలోని లొసుగులను వాడుకుని ప్రతినిధులు స్వార్థప్రయోజనాల కోసం పక్షాలు మారుతున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరో పక్షంలోకి వెళ్లడం ఓటర్లను మోసంచేయడమే. ఫిరాయింపులకు పాల్పడినప్పుడు సభ్యత్వం తక్షణమే రద్దు అయ్యేలా కఠిన నిబంధనలు ఉండాలి. సభాపతి నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యం ఫిరాయింపుదారులకు వరంగా మారుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విస్తారమైన పంటలు

తెలంగాణకు ఉండే విస్తారమైన వనరులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీని వినియోగించి ప్రయోగాలు చేసే అవసరం ఉంది. తెలంగాణలో పెరిగిన నీటి వసతి కారణంగా విస్తారంగాపంటలు పండుతున్నాయి. అందులో మక్కలు, వరి వంటివి కొన్ని కోట్ల మెట్రిక్ టన్నులు పండుతున్నాయి. ఉదాహరణకు వరి 2014లో 48 లక్షల మెట్రిక్ టన్నులు పండితే నేడు 4 కోట్ల మెట్రిక్ టన్నులు పండుతున్నది. మరి ఇవన్నీనిల్వచేయడానికి సరిపోయిన గన్నిబాగ్స్ ఉన్నాయా అన్నది పెద్దప్రశ్న అయితే ఒకనాడు పల్లె పల్లెనపల్లెర్లు మొలిసే అనిపాడుకున్న తెలంగాణ నేడు భారతదేశ అన్నంగిన్నెగా తయారైంది.

- భారత అవినాష్, జనగామ

### నిధుల కొరత

నేటి ఆధునిక కాలంలో ఒక దేశాభివృద్ధి ఆదేశ విశ్వవిద్యాలయాలు చేపట్టే పరిశోధనలపైనే ఆధారపడి ఉంటుంది. విజ్ఞాన ఆధారిత సమాజంలో ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు. అమెరికా, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా మాత్రమేకాకుండా, అత్యాధునిక పరిశోధనా వేదికలుగా వర్ధిల్లుతున్నాయి. అమెరికా తనమొత్తం దేశీయ ఉత్పత్తిలో 3శాతం కంటేఎక్కువ నిధులను పరిశోధనల కోసం వెచ్చిస్తూ, పరిశ్రమలతో బలమైనఅనుసంధానాన్ని కలిగి ఉంది.

- కె.రామారావు, నల్గొండ

### ఉత్తుత్తి మాటలేనా!

ముఖ్యమంత్రి, అటవీశాఖామంత్రి, ప్రభుత్వభూములు ఆక్రమిస్తే జైలే గతి అని ఈమధ్య ప్రకటనలు ఇస్తున్నారు. మరి ఆచరణలో అది ఏమి కనపడటం లేదు. తిరుపతి జిల్లా బీఎన్ కండ్రిక మండలం కల్లివెట్టు గ్రామం దగ్గర సర్వేనంబర్ 295 లోని అంజూర్ అటవీ భూమిని కల్కి ట్రస్టు వారు ఏరకమైన అనుమతులు లేకుండా ఆక్రమించి ఆశ్రమం నిర్మించారు. ఈ భూమి నీ ఒక వ్యక్తి ఎవరికో అమ్మగా, వారినుండి మేము కొన్నాము అని కల్కి ట్రస్టు వారు ప్రభుత్వానికి సమాధానం ఇచ్చారు. ఒరిజినల్ పత్రాలు లేకుండా 21 ఎకరాల భూమిని కల్కి ట్రస్టు వారికి ఎలారిజిస్టర్ చేశారు? ఎవరికి ఎంత ముట్టినది ? తేల్చాలి. అది వాస్తవంగా అటవీ భూమి చుట్టూ డీప్ అంజూర్ అటవీ భూమి ఉండగా మధ్యలో ప్రవేట్ ల్యాండ్ ఎలా ఉంటుంది,? రెవెన్యూ వారిని మేనేజ్ చెసి కల్కి వాళ్ళు రిజిస్టర్ చేయించుకున్నారు.

- నార్నేవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### తోటివారితో పోల్చుకోకూడదు

పబ్లిక్ పరీక్షల్లో ఏదైనా తరగతి లేదా ఇంటర్ పరీక్ష ఫలితాలు వెల్లడించిన తర్వాత కొంత మంది విద్యార్థులు వారి సహచర మిత్రులు కాస్త ఎక్కువ మార్కులు వచ్చిన తరుణంలో లేదా ఆశించిన ఫలితం రానప్పుడు కుంగుబాటు మరీ విపరీతమై అందరికీ బాధాకరమైన పనికి ఆలోచనా రహితంగా సొంత నిర్ణయాలు తీసుకోవడం ప్రసక్తే లేదు. పరీక్ష తర్వాత సంతృప్తి లేనప్పుడు వెంటనే రెండోమారు ప్రయత్నానికి పూర్తి ధ్యానంతో దృష్టిసారించాలి. జీవితంలో ఇదేమీ ఆఖరి ఛాన్సు కాదు. తోటివారితో పోల్చుకోవడం సందర్భంకానేకాదు. తల్లితండ్రులకు ఆనందం లేదా భరోసా కలిగించాలి. చదువుమీద విశ్వాసం దానికి తగిన శ్రమవారికి వారే పెంచుకోవాలి. బలహీనత ధోరణి ఎక్కడైనా కష్టాలు తెస్తుందని గుర్తెరగాలి

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### నిధులను విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీయంబర్స్‌మెంట్ బకాయి నిధులను సకాలంలో విడుదల చేయక పోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఫీజ్‌లు చెల్లించాలని విద్యార్థులపై వత్తిడి చెయడం వల్ల ఫీజ్‌లు చెల్లించే ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే ప్రమాదం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మీనమేషాలు లెక్కించకుండా ఫీజ్ బకాయినిధులను విడుదలచేసి నిరుపేదలు ఉన్నత విద్యనభ్యసించేలా సహకరించాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# పర్యావరణ అసమతుల్యంతో ఎండ తీవ్రత

**అభివృద్ధి చెందుతున్న ఆధునిక టెక్నాలజీతో సమాంతరంగా పర్యావరణానికి కూడా హాని కలుగకుండా వాతావరణాన్ని పరిరక్షి ంచుకునే విధానాలు మానవుడు అవలంబించగలగాలి. లేకుంటే అత్యధికంగా ఎండ తీవ్రతతో వచ్చే ఉపద్రవాలు మానవాళికి తీవ్ర నష్టం కలిగించడమే కాకుండా మానవుడు ప్రకృతిలో చేసేటువంటి వ్యతిరేక కార్యకలాపాలు మానవజాతి ఒక మచ్చగా మిగిలిపోతాయి. తద్వారా భూగోళంపై జీవకోటి అస్తవ్యస్తమైపోయే ప్రమాదం లేకపోలేదు. ఎండ తీవ్రత వల్ల మానవులతో పాటు సహజంగా భూమిపై సంచరించే పక్షులు జంతు జాతి అంతరించిపోయే అవకాశం లేకపోలేదు. పరిసరాల చుట్టూ సమతుల్యమైన పర్యావరణం కొరకు అవసరమైన చోట ప్రకృతివనములను సమృద్ధిగా పెంచుకునేందుకు ప్రతి ఒక్కరు మరింత భాగస్వాములు కావాలి. ఈక్రమంలో ఇకనైనా మానవులు ప్రత్యక్షంగా పరోక్షంగా పర్యావరణానికి నష్టం కలిగించే విధానాలకు స్వస్తి పలికి పర్యావరణ పరిరక్షణకు మరింత తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంటుందేమో.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

ప్రస్తుతం ఎండాకాలం ప్రారంభ దశలోనే తీవ్రమైన వేడితోపాటు వడ గాలులు అధికమవుతున్నాయి. ఈ క్రమంలో కాలాలకు అనుగుణంగా భూగోళంపై అనేక వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో నిరంతరం ఉండే వేడికన్నా అత్యధిక ఉష్ణోగ్రతలు గణనీయంగా నమోదు కావటం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా వీస్తున్న వడ గాలులతో ఇంట్లో నుండి బయటకు రావడానికి సంకోచించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సూర్యుడి నుండి భూమి గ్రహించిన అధిక వేడిని తిరిగి భూతలం నుండి పైకి వెళ్లకుండా వేడి త్వరగా చల్లగా కాకుండా మోతాదుకు మించి భూ వాతావరణంలోకి అధికంగా విడుదలవుతున్న కార్బన్ దయాక్సైడ్ లాంటి విష వాయువులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ క్రమంలో భూ ఉపరితలం వాతావరణం అత్యధిక ఉష్ణోగ్రతలు కలిగి ఉండటం వల్ల మానవులు తట్టుకునే ఉష్ణోగ్రత కంటే అధికమైన ఉష్ణోగ్రతలు నమోదై తీవ్రమైన గ్లోబల్ వార్మింగ్ ప్రభావం ఏర్పడి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. దీనికి ప్రధానంగా మానవుడు భూగోళం మీద పర్యావరణ పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకోకపోవడమే అనిపిస్తుంది. భూ వాతావరణంలో సహజంగా ఉండే వివిధ వాయువుల నిష్పత్తి కంటే భూమి పై మరింతగా కలుషిత వాయువులు ఎక్కువవుతున్నాయి. దీనికి ప్రధానంగామానవ అవసరాలకు ఉపయోగిస్తున్న మోతాదుకు మించిన ఇంధనాలు వాడకం, మితిమీరిన పారిశ్రామికీకరణ, కార్బన్డయాక్సైడ్, విషవాయువును స్వీకరించి స్వచ్ఛమైన ఆక్సిజన్ను విడుదల చేసే పర్యావరణ పరిరక్షణకు అవసరమైన వృక్ష సంపదను సమృద్ధిగా పెంచుకోలేకపోవడం, ఆటవిక ప్రాంతం తరిగిపోతుండడం వంటిఅంశాలపై మానవులు నిర్లక్ష్యధోరణి కలిగి ఉండడంవల్ల అధికంగా విషపూరిత వాయువ్యర్థాలతో వాతావరణం కలుషితం అవుతూ పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇటీవల వాతావరణ శాఖ విశ్లేషకుల సూచనలు గమనిస్తే రాబోయే సమీప కాలంలో సూపర్ ఎల్నినో వచ్చే అవకాశం లేకపోలేదని వార్తలు వినిపిస్తున్నాయి. అంటే భూమి వేడెక్కడం, అధిక వేడి గాలులు రావడమే కాకుండా ఉష్ణోగ్రతలు గణనీయంగా నమోదు అవుతాయని అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఆ పరిస్థితి సంభవిస్తే కరవు కాటకాల వంటి పరిస్థితి ఎదురు కావచ్చుఏమో. ఎండ తీవ్రత వల్ల కూడా భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బావుల్లో, బోర్లలో, చెరువుల్లో, కుంటల్లో నీరు తగినంత లేకపోవడంతో త్రాగు నీటి కరవుతోపాటు వ్యవసాయానికి నీరు లేకపోవడం, పంటలు పండకపోవడం ఇలాంటి అనేక సమస్యలు మానవ సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం లేకపోలేదు. కొంతమంది స్వార్థపూరిత స్వప్రయోజనాల కొరకు యధేచ్ఛగా ప్రకృతి వనరులను నాశనం చేస్తూ పర్యావరణ వినాశనానికి కారణం అవుతుండడం వల్లే వాతావరణంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడుతూ అధిక ఎండ తీవ్రతలతో జనజీవనం అస్తవ్యస్త



వం కావడం సర్వసాధారణం అవుతున్నదని అనిపిస్తుంది. కొన్నిసార్లు మానవులు ఎండ తీవ్రతను తట్టుకోలేక ప్రాణాపాయ స్థితిలో పడిపోతుంటారు. బయట సంచరించే గూడు లేని మూగ జీవాలు జంతువులు, పక్షులు సైతం తీవ్రమైన ఎండ తాకిడికి అల్లాడిపోతున్నాయేమో. మానవాళి తన చుట్టూ ఉన్న పరిసరాల్లో సమతుల్యమైన పర్యావరణంకోసం వృక్ష సంపదను తగినంతగా పెంచుకోలేకపోవడం, ఇష్టానుసారంగా మోతాదుకు మించిన ఇంధనాల వాడకం దీనివల్ల గ్లోబల్ వార్మింగ్ అధికమై వాతావరణ సమతుల్యత లోపించడం వల్ల తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అర్థం చేసుకోవాల్సిన అవసరం మానవ సమాజానికి ఉండాల్సిందే. స్వప్రయోజనాల కొరకు కావచ్చు మానవ అవసరాలకు కావచ్చు వృక్షాలను ఉపయోగించుకునే రీతిలో మానవాళి మరల సరిపడా వృక్షాలు పెంచకపోవడం వల్ల తరుచుగా వాతావరణ పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. కానీ ప్రస్తుతం ఆధునిక నాగరికత ప్రపంచంలో మానవుని అవసరాలు సులభతరం చేసుకునే రీతిలోమానవ మేధస్సు ప్రకృతికి సమాంతరంగా కృత్రిమ వాతావరణ యంత్రాలను సృష్టిస్తున్నప్పటికీ, ఇలాంటివన్నీ కూడా సరైన పద్ధతుల్లో వాడినప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుంది. లేకుంటే వాటి నుండి వచ్చేటువంటి విషతుల్యమైన వాయువ్యర్థాలు వాతావరణంలో కలిసిపోయి దుష్ప్రభావాన్ని చూపెడుతూ మానవ మనుగడకే ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదు. పట్టణాలు నగరాలలో జన సాంద్రత కూడా అధికం కావడం అవసరాలకు అత్యధిక ఇంధన వాహనాలను ఉపయోగించడం అందులో నుండి వచ్చేటువంటికార్బన్ దయాక్సైడ్ ,కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషవాయువులు మోతాదుకు మించి వాతావరణంలో కలిసిపోవడం ఒకఎత్తు అయితే కృత్రిమ యంత్ర పరికరాలు అయినా ఎయిర్ కండిషన్స్, రిఫ్రిజిరేటర్లు, కోల్డ్‌స్టోరేజ్‌ల వాడకం అందులో నుండి తరచుగా వెలువడుతున్న క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో కార్బన్లు వంటి విషతుల్యమైన వాయు పదార్థాలు వాతావరణంలోని ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి. తద్వారా విభిన్న ప్రాంతాల్లో ఎండ తీవ్రతలో వ్యత్యాసం గోచరిస్తుంది. ఏదిఏమైనప్పటికీ అధునాతనమైన పద్ధతుల ద్వారా మానవుడు తన అవసరాలను సులభతరం చేసుకునే రీతిలో అనుసరిస్తున్న విధానాలతోపాటు జనసాంద్రత పెరిగిపోతున్న పట్టణ నాగరిక అభివృద్ధిలో తరచుగా పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న ఆధునిక టెక్నాలజీతో సమాంతరంగా పర్యావరణానికి కూడా హాని కలుగకుండా వాతావరణాన్ని పరిరక్షించుకునే విధానాలు మానవుడు అవలంబించగలగాలి. లేకుంటే అత్యధికంగా ఎండ తీవ్రతతో వచ్చే ఉపద్రవాలు మానవాళికి తీవ్ర నష్టం కలిగించడమే కాకుండా మానవుడు ప్రకృతిలో చేసేటువంటి వ్యతిరేక కార్యకలాపాలు మానవజాతి ఒక మచ్చగా మిగిలిపోతాయి. తద్వారా భూగోళంపై జీవకోటి అస్తవ్యస్తమైపోయే ప్రమాదం లేకపోలేదు. ఎండ తీవ్రతవల్ల మానవులతో పాటు సహజంగా భూమిపై సంచరించే పక్షులు జంతుజాతి అంతరించిపోయే అవకాశం లేకపోలేదు. పరిసరాల చుట్టూ సమతుల్యమైన పర్యావరణం కొరకు అవసరమైన చోట ప్రకృతి వనాలను సమృద్ధిగా పెంచుకునేందుకు ప్రతిఒక్కరు మరింత భాగస్వాములు కావాలి. ఈక్రమంలో ఇకనైనా మానవులు ప్రత్యక్షంగా పరోక్షంగా పర్యావరణానికి నష్టం కలిగించే విధానాలకు స్వస్తిపలికి పర్యావరణ పరిరక్షణకు మరింత తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత ఎంతైనాఉంటుందేమో. •

# దేశ నిర్ణయాలు విదేశీ ప్రభావంలో ఉన్నాయా?

డాక్టర్ ఎ. భార్గవరాజ్

భారతదేశం చరిత్రాత్మకంగా అలీన విధానంలో కీలక పాత్ర పోషించింది. కానీ ప్రస్తుతం అమెరికా వైపు వాలుతున్నది, ఈ పరిణామాలు సమతుల్యత" నుంచి 'ఒకవైపు వాలడం' సూచిస్తున్నాయని విమర్శలు ఉన్నాయి. ఒకప్పుడు భారత్ అలీన దేశాలకు నాయకత్వం వహించి ప్రపంచానికే శాంతి దేశంగా, మధ్యవర్తిత్వం వహించే విధంగా ఉండేది. కానీ ప్రస్తుతం మన దేశ పరువు ప్రపంచ దేశాలతో ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు మాటలు, మన విదేశీ వ్యవహారాల దగ్గర పరువుపోతోంది. భారత విదేశాంగ విధానం ప్రస్తుతం మారుతున్న దిశలో వుంది. భారత్‌ను నరకంతో పోల్చడంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ ఆ కథనాలను చూశాము వాటిని అక్కడితో వదిలేస్తున్నామని చెప్పారు. ఇది సరైన సమాధానమేనా. ట్రంప్‌ను మాటమాటకి మా మిత్రుడు అనిచెప్పే ప్రధాని, ట్రంప్‌కి సమాధానం చెప్పలేడా లేదా నోరు రాదా? 2014 కు ముందు మన్మోహన్ సింగ్‌ను మౌనముని అని ప్రతిసారి విమర్శించిన ప్రధాని ఇప్పుడు మూగముని అయ్యాడని తెలుస్తోంది. భారతదేశం ప్రపంచ శక్తులతో భాగస్వామ్యం చేస్తుందా? లేక వాటి ప్రభావం వల్ల నడుస్తుందా? అనేది కేవలం విమర్శ కాదు, ఒక దేశ భవిష్యత్తుపై ఆలోచనను రేకెత్తిస్తోంది. ప్రధాని విదేశీ పర్యటనలలో భారత్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు లేదా విదేశీ నేతలు భారత్ను అవమానించినప్పుడు ఆయన మౌనంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షాలు విమర్శకులు ప్రధాని 'దేశభక్తి'ని ప్రశ్నిస్తున్నారు. డోనాల్డ్‌ట్రంప్ వంటి విదేశీ నేతలు భారత దేశంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినప్పుడు, ప్రధాని మౌనంగా ఉన్నారని, ఇది దేశ బలహీనతకు సంకేతమని, చేతగానితనంగా ప్రపంచ దేశాల మధ్య నిలుపుతున్నారు. ప్రపంచ వేదికలపై భారతదేశానికి గుర్తింపు పెరిగిందని, మోదీ పాలనలో దేశం 'విశ్వగురువు'గా ఎదుగుతోందని కేంద్రనాయకులు వాదిస్తారు. భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరినప్పుడు, తన జోక్యంతోనే ఆపరేషన్ సిందూర్ ముగిసిందని, తద్వారా భారీ ప్రాణ నష్టాన్ని తప్పించానని ట్రంప్ పదేపదే చెప్పుకొచ్చారు. వీటిపై ప్రధాని నోరుమెదపలేదు. విదేశీ నేతల వ్యాఖ్యలపై మౌనం అనేది కొన్నిసార్లు దౌత్యపరమైన వ్యూహంకావచ్చు లేదా వాణిజ్య లేదా భౌగోళిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం కావచ్చు. కానీ ఒక దేశాన్ని మాటమాటకి అగౌరపరచి మాట్లాడడం, దానికి ప్రధాని మౌనం వహించడం దేశ కీర్తికి మంచిదికాదు. అమెరికా పర్యటనలో ఒక అధికార పార్టీకి చెందిన రామ్‌మాధవ్ వంటి కీలక నాయకుడు ఆషామాషీ కాదు, పార్టీ వ్యూహకర్త మేము మీరు చెప్పిన అన్నింటికి ఒప్పుకున్నాము కదా ...రష్యా నుంచి ఆయిల్ కొనడం తగ్గించాము, మీరు వేసిన 50 పన్నులకు ఒప్పుకున్నాము, ఆయుధాలు మీ దగ్గరే కొన్నాము ఇలా మేము అన్నీ చేశాం, ఇంకా ఎందుకు ఒత్తిడి? అనే భావనను రామ్ మాధవ్ వెలిబుచ్చడం ఒక విధంగా అమెరికా భారత్ సంబంధాల్లో అసమానతను సూచిస్తావుంది. అంటే ఇదికేవలం భారత ప్రభుత్వంపై విమర్శ మాత్రమే కాదు, అంతర్జాతీయ సంబంధాల అసమానతపైకూడా ఎలా ఉందో తెలుస్తోంది. ఇది స్వతంత్ర విదేశాంగ విధానంపై సందేహాన్ని కలిగిస్తోంది. ఈ భరింపులు ఎవరికోసం దేశం కోసమా లేక వ్యక్తిగత పరువు కోసమా లేక కార్పొరేట్ల కోసమా అనేది ప్రధాని సెలవివ్వాలి. దేశీయ నిర్ణయాలపై బాహ్య ప్రభావం ఉందా? అనే ప్రశ్న ప్రభుత్వం ప్రచారం చేసే ఆత్మనిర్భర్ భారత్‌కు ముమ్మాటికీ వ్యతిరేక సంకేతమే. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ పాకిస్థాన్‌కు మద్దతుగా భారత్‌ను హెచ్చరించారు. అయితే ఇందిరా గాంధీ ఏమాత్రం భయపడకుండా అమెరికా మాకు యజమాని కాదు అని ముఖంమీదే స్పష్టంచేశారు. అమెరికా బెదిరింపులకు ఆమె తలొగ్గలేదు. అమెరికా వెళ్ళినప్పుడు, నిక్సన్ ఆమెను తక్కువ చేసి మాట్లాడినా ఆమె హుందాగా, ధైర్యంగా సమాధానమిచ్చారు. మేక్ ఇన్ ఇండియా నినాదం ఉన్నప్పటికీ, రక్షణ రంగంలో విదేశాలపై ఆధారపడటం పెరిగింది. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులకు అధిక ప్రాధాన్యతనివ్వడం, కార్పొరేట్ అనుకూల విధానాలు పాటించడం ప్రజా రంగసంస్థలను ప్రైవేటీకరణ చేయడం కూడా విదేశీ ప్రమేయమే ఎక్కువగా ఉందని తెలుస్తోంది. స్వతంత్రతను కోల్పోవడం ప్రమాదకరం, విదేశీ జోక్యంపెరగడం, దేశ ప్రయోజనాలు పక్కన పడే ప్రమాదం వుంది. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఇటువంటి ప్రధాని లేరని భవిష్యత్తులో చరిత్రే సమాధానం చెబుతుంది. •

# శ్రమ జీవులకు నిరంతర స్ఫూర్తి మేడే



వాసం శెట్టి సుభాష్

దేశానికి కర్షకుడి అవసరం ఎంత ఉందో కార్మికుడి అవసరం కూడా అంతే ఉంది. అభివృద్ధిలో కార్మిక రంగానిది కీలక పాత్ర. శ్రీ శ్రీ అన్నట్లు శ్రమకు మించిన ఆయుధం లేదు. శ్రమ శక్తి లేనిదే ఏ దేశ అభి వృద్ధి జరగదు. అందుకే శ్రమను గౌరవించాలి, గుర్తించాలి. శ్రమ దోపి డికి వ్యతిరేకంగా ఎందరో మహాను భావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిం ది. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినో త్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శ నంగా నిలుస్తుంది. నేడు 140వ మేడే పండుగను జరుపుకోవడంతో పాటు చంద్రన్న సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర శ్రామికుల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. 19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడింది. పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధిక లాభాలు పొందుతుండేవారు. కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పని చేయించేవారు. పని స్థలాల్లో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావు. దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. ఈ పరిస్థితికి భిన్నంగా, శ్రమదోపిడీ నుంచి బయటపడేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మేడే. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే. మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా




రైల్వే స్టేషన్‌లో1862లో సమ్మె చేశారు. అప్పటివరకు రైల్వే కార్మికులు 10 గంటలు పని చేసేవారు. అయితే ఆ పోరాటం విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారకపోవడంతో ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1923లో మొదటిసారిగా భారత దేశంలో మేడేను పాటించారు. అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా మే డేను పాటిస్తున్నారు. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్ళదని నమ్మే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని శ్రామికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కార్మికుల సంక్షేమంపై చంద్రన్న ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నది. చంద్రబాబుకు ఉన్న అపార అనుభవం, ముందు చూపు వల్ల తమకు మంచిరోజులు వచ్చాయని కార్మికలోకం సంబరపడుతున్నది. అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించిన ఘనత చంద్రన్నకే దక్కుతుంది. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలు, జీవన ప్రమాణాలను పెంచే దిశగాకూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలతోసహా వివిధ సంస్థల సహకారంతోవారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా రాష్ట్రంలోని కార్మికులు దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొంది, అధిక ఆదాయం ఆర్జించేలా అవకాశాలు మెరుగు పడతాయని చెప్పవచ్చు. ఇది కూటమి ప్రభుత్వం ఘనతే. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటాబేసను అనుసంధానించడంతోపాటు కార్మికులు లేటరల్ ఎంట్రీద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా ప్రణాళిక రూపకల్పన జరుగుతున్నది. ఆధునిక పనిముట్లను కార్మికులకు అందించి నైపుణ్యాలు పెంచిఅధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం కల్పనదిశగా కసరత్తు సాగుతున్నది. రాష్ట్రంలోని 20లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణను కూటమిప్రభుత్వంచేస్తున్నది. తరచు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ తీవ్ర అనారోగ్య సమస్యలున్న వారిని గుర్తించి, యూనివర్సల్ హెల్త్ పాలసీతోపాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తున్నారు. కార్మిక, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరం. కార్మికవర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. నాలా చట్టంరద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లేఅవుట్లకు అనుమతులు సరళతరంచేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్నినిల బెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. 175నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా మారింది. 140వ మేడే సందర్భంగా శ్రామికుల జీవితాల్లో మరిన్ని చంద్రోదయ క్రాంతులు ప్రసరించాలని ఆశిద్దాం. •

(రచయిత: కార్మిక శాఖ మంత్రి)

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 11:00 Page 1



# భక్తి శ్రద్ధలతో నృసింహా జయంతి

**పొన్నూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణంలోని శ్రీ భావనారాయణస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ



నృసింహస్వామివారి దేవాలయంలో జయంతి ఉత్సవాలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. యాజ్ఞీకస్వామి నారాయణం రాంబాబు నేతృత్వంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు జయంతి విశేషాలను వివరించారు. వైశాఖ శుద్ధ త్రయోదశి, స్వాతి నక్షత్రం రోజున తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించడం కోసం శ్రీహరి(శ్రీమన్నారాయణుడు) నృసింహుని గా అవతరించిన రోజును నృసింహ జయంతిగా ప్రసిద్ధి పొందినది. హిరణ్యకశిపుడు ఎన్ని విధాలుగా బాధించినను త్రికరణ శుద్ధిగా ప్రహ్లాదుడు 'నారాయణ మంత్రాన్ని' సదా జపించడం చేత ఆ పరమాత్మ తన భక్తుని రక్షణార్థం ఉగ్ర నృసింహునిగా అవతరించి హిరణ్యకసుపుని సంహరించి తన భక్తుడైన ప్రహ్లాదుని కాపాడాడు. ప్రతి భక్తుడు మనోవాక్కాయ కర్మలచే పరమాత్మను ఆశ్రయించినచో ఆయన అనుగ్రహమునకు పాత్రులవుతారని ఈ నృసింహావతారం వల్ల తెలియుచున్నది. "ఇందుగలడందు లేడని సందేహింపవలదు" అని ప్రహ్లాదుడు చెప్పినట్లు సర్వాంతర్యామియైన శ్రీమహావిష్ణువుని ఆశ్రయించిన వారికి సకల శుభములు కలుగుతాయి. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో పరివారదేవతగా వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారికి ఉదయం విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. నృసింహునికి ఇష్టమైన పానకం, వడపప్పులను నివేదన చేసి భక్తులకు పంచి పెట్టారు. ధర్మర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, కూరాకుల సత్యనారాయణ, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫిషియో సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# గుంటూరు వార్త

## కనువిందు చేసిన చందనాలంకరణ

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భావనారాయణస్వామి మూలవిరాట్‌కు చందనాలంకరణ చేశారు. ఈ చందనాలంకరణలో దర్శనమిస్తున్న స్వామివారిని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. అర్చకస్వాములు నారాయణం రాంబాబు, గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్‌లు పూజాధికార్యాక్రమాలు నిర్వహించారు. చందన అలంకరణకు భక్తులు ముందుకు రావడంతో ఈ అలంకరణ చేసినట్లు అర్చకస్వాములు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# మే1నుంచి 30వ తేదీ వరకు ఇళ్ల గణన

**గుంటూరు ఏప్రిల్ 30, ప్రభాత వార్త ప్రతినిధి :** జనాభా గణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి, జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. మే 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనాభా గణనపై అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 62,434 కుటుంబాలు స్వీయ గణనలో వివరాలు నమోదు చేసుకున్నాయని తెలిపారు. జనాభా గణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతోందని చెప్పారు. జిల్లాలో 3,803 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. 4,046 మంది ఎన్యుమరేటర్లను, 720 సూపర్వైజర్లను, 23 మంది ఛార్జ్ అధికారులను నియమించామన్నారు. ఇందులో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది 3213, జూనియర్ సహాయకులు 383 మంది, సీనియర్ సహాయకులు 220 మంది, ఇతరులు 950 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బంది అందరికీ శిక్షణ నిర్వహించామని చెప్పారు. ఎన్యుమరేటర్లకు జనాభా గణనకు అవసరమయ్యే కిట్లు పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు అంకితభావంతో పనిచేసి సరయిన డేటా సేకరణ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లు మే 1వ తేదీన తమకు కేటాయించిన ఇళ్లను తమ ఎన్యూమరేషన్ కి సంబంధించి హద్దులు సరి చూసుకుని మే 30వ తేదీ వరకు ప్రతి ఇంటిని సందర్శించి, మ్యాప్ ఆధా రంగా సరిహద్దులను గుర్తించి వారి మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. జనాభా గణన ప్రారంభించే ముందు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతం లే అవుట్‌ను సిద్ధం చేసి అప్‌లోడ్



చేయాల్సి ఉంటుందన్నారు. స్వీయ గణన ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అవకాశం కల్పించగా, ఇళ్ల గణన మే 1వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ఎన్యుమరేటర్స్ కి, సూపర్వైజర్లకు ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్స్ జన గణనకి వచ్చినప్పుడు ఐడీ కార్డులను పరిశీలించి వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చే వ్యక్తిగత సమాచారం చాలా సురక్షితంగా ఉంటుందన్నారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన తదితర ప్రణాళికలు రూపొందించడానికి వీలవుతుందన్నారు. జనాభా గణనలో వివరాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు కోల్పోవడం జరగదని, ప్రజలందరూ ధైర్యంగా, ఖచ్చితమైన సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించాలని కోరారు. ఖచ్చితమైన జనగణన వల్ల భవిష్యత్తులో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన వంటి ప్రభుత్వ ప్రణాళికలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జన గణనకి వచ్చే సిబ్బందికి స్వీయ నమోదు చేసుకున్న వారు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడిని తెలపాలని సూచించారు. జనాభా గణనలో వచ్చే సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1855 కు కాల్ చేయవచ్చున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, మున్సిపల్ కమిషనర్‌లు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా అభివృద్ధికి రూ.19,362 కోట్లు..!

**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అధికారుల చిత్తశుద్ధి ఉండాలి**

**జిల్లాలో భారీగా రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు**

**దిశా నిర్దేశం చేసిన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్**

**బాపట్ల,ఏప్రిల్30.ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని, జిల్లాలో రూ. 19,362 కోట్ల వ్యయంతో భారీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ, సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, అమలవుతున్న పథకాలపై అధికారులతో కలిసి ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. పేదరికాన్ని పారద్రోలాలంటే యువత విద్యావంతులై, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎంపీ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.



**రైల్వే నెట్‌వర్క్‌లో విప్లవాత్మక మార్పులు**

జిల్లాలో రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు భారీ నిధులు మంజూరైనట్లు ఎంపీ వివరించారు.విజయవాడ గూడూరు: 4వ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 3,000 కోట్లు. తెనాలి రేపల్లె: రెండో లైన్ నిర్మాణానికి రూ. 600 కోట్లు.

**కొత్త లైన్లు:** రేపల్లెబాపట్ల (రూ. 2,200 కోట్లు), నిజాంపట్నంబాపట్ల (రూ. 2,250 కోట్లు), బాపట్లమార్కాపురం (రూ. 4,000 కోట్లు) ప్రతిపాదనలు ప్రస్తుతం డీపీఆర్ దశలో ఉన్నాయి.

**వంతెనలు:** జిల్లాలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, ఏతేరు, అప్పికట్ల, బాపట్లలో అండర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి. వీటికి తక్షణమే భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**గ్రీన్ ఫీల్డ్ హైవే.. పర్యాటకానికి ఊతం**

నేషనల్ హైవే: గుంటూరు నుంచి నిజాంపట్నం వరకు రూ. 1,500 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవేకు కేంద్రం ఆమోదం తెలిపింది. అలాగే, 216 జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు రూ. 2,500 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

బౌద్ధ వారసత్వం: భట్టిప్రోలులోని చారిత్రాత్మక బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ. 25 కోట్లు వెచ్చించనున్నట్లు ఎంపీ తెలిపారు. దీనివల్ల పర్యాటక రంగం పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**విద్యా, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్య**ఎంపీ ల్యాడ్స్ నిధులతో 42 పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు.జిల్లాలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.స్కైడిప్ ప్రతి మండలంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించి మానవ వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ట్రీట్మెంట్ ప్లాంట్లు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, జడ్పీ సీఈవో చిరంజీవి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలి**

**- నిర్మాణ వ్యర్ధాలను రోడ్ల పక్కన వేసే వారిపై భారీగా అపరాధ రుసుం**

**- పోస్టర్ ఫ్రీ సిటీకి ప్రతి ఒక్కరి సహకారం అవసరం**

**నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త ) :** వార్డ్ సచివాలయాల వారీగా పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. గురువారం ఏటి అగ్రహారం, రామిరెడ్డి నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు సరిగా జరగకపోవడాన్ని గమనించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత



ఇవ్వాల్సిన తరుణంలో విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ చెత్త సేకరణకు ప్రజారోగ్య కార్మికులు ఇంటి వద్దకే వస్తున్నారా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా బాధ్యతగా తడి, పొడి వ్యర్ధాలను వేరు చేసి అందించాలని సూచించారు. ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని, ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి అక్కడ జిఎంసి బోర్డులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నగరంలో నిర్మాణ వ్యర్ధాలను ఎక్కడపడితే అక్కడ వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఒకసారి వ్యర్ధాలను తొలగించిన తర్వాత తిరిగి అక్కడ వ్యర్ధాలను వేస్తే భారీగా అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఎస్ సాంబయ్య, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



చర్యలు తీసుకోవడానికి 12 ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిఎంసి ప్రత్యేక అధికారి సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు కమిషనర్ మయూర్ అశోక్ లు సుందర గుంటూరు నగర రూప కల్పనలో భాగంగా నగరాన్నిఖిఖిపోస్టర్ ఫ్రీ సిటీఖిఖిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిందని, నిబంధనలు మీరి పోస్టర్స్ అంటించే వారు, ప్రింటింగ్ ప్రెస్ లపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఆలోచింపజేస్తున్న నాటిక ప్రదర్శనలు

**వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పట్టణంలో జూనియర్ కాలేజి నందు నందమూరి తారక రామారావు నాటక పరిషత్ నిర్వహిస్తున్న ఆహ్వాన నాటిక ప్రదర్శనలు రెండో రోజు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్య అతిథగా పాల్గొన్న



ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు నాటక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. సామాజిక ఇతివృత్తంగా సాగుతున్న నాటిక ప్రదర్శనలను ప్రజలు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ప్రదర్శన కారులను సన్మానించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో కళాపరిషత్ నిర్వాహకులు బొల్లా వెంకట కోటయ్య,రామకోటేశ్వరరావు,ముత్తినేని గిరిబాబు కూచి రామాంజనేయులు,గుమ్మడి ప్రసాదరావు,ఏజిపి ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అమ్మ చెక్కిన బొమ్మ....... సాధారణ కుటుంబానికి చెందిన అబ్బాయి పెరిగే క్రమంలో అమ్మాయిగా మారాలనుకుంటున్న తరుణంలో అన్న తండ్రితో పాటు సమాజం నుంచి ఎదురవుతున్న అవమానాలు వివక్షతతో మానసిక సంఘర్షణకు లోనవుతాడు అది గమనించిన తల్లి సమాజంతో పాటు భర్తకు ఎదురు నిలబడి తన బిడ్డకు అండగా నిలుస్తుంది. ఆమె పడే శ్రమ ఆవేదన నాటికలో హైలెట్‌గా నిలిచింది. కుమారుడు చివరికి అమ్మాయి (పేరు వెన్నెల)గా మారి అమ్మ అండతో ఐఎఎస్ అధికారి కావడం అమ్మ చెక్కిన బొమ్మ నాటిక ఇతివృత్తం. ఇందులో నటించిన హార్షిని మేకల నటనతో ప్రత్యేక ప్రసారం అందుకుంది. రచన జ్యోతి రాజ్ బి శెట్టి దర్శకత్వం వెంకట్ గోవాడ కాగా హైదరాబాద్‌కు చెందిన కళాకారులు ఇందులో నటించారు. రెండో ప్రదర్శన ఆకలితో సరదాగా హాస్య నాటికను చిలకలూరిపేట కళాకారులు ప్రదర్శించారు,అద్దేపల్లి భారత్ కుమార్ రచించగా షేక్ షఫీ దర్శకత్వం వహించారు. చివరిగా కన్నీటికి విలువెంత నాటికను కాకినాడ కళాకారులు ప్రదర్శించారు. రచన డి ఉమాశంకర్ కాగా దర్శకత్వం డి.విజయ్ నిర్వహించారు.

# వృద్ధురాలు దుర్మరణం

**ముప్పాళ్ళ ఏప్రిల్ 30ప్రభాతవార్త:** ముప్పాళ్ళమండల పరిధిలోని నార్నపాడు అడ్డరోడ్డు వద్ద గురువారం ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ప్రయాణంలో అజాగ్రత్తగా ఉన్న "చున్నీ" ఒక మహిళ ప్రాణాలను బలితీసుకుంది. ద్విచక్ర వాహనంచక్రంలో చున్నీ చిక్కుకోవడంతో కిందపడి మహబూబ్ బీ (60) అనే వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదం జరిగిన తీరుస్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారం. సత్తెనపల్లి ముస్లిం పేట 27 వ వార్డు చెందిన మహబూబ్ బీ తన మనవడితో కలిసి బైక్‌పై నరసరావుపేట నుంచి సత్తెనపల్లికి బయలుదేరారు. మార్గమధ్యంలో నార్నపాడు



అడ్డరోడ్డు సమీపానికి చేరుకోగానే, ఆమె వేసుకున్న చున్నీ ప్రమాదవశాత్తు బైక్ వెనుక చక్రంలో చిక్కుకుపోయింది. చున్నీ బలంగా లాగేయడంతో మహబూబ్ బీ బైక్ పై నుంచి కిందపడిపోయారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. కళ్లముందే నాయనమ్మ ప్రాణాలు కోల్పోవడంతో మనవడు కన్నీరుమున్నీరయ్యాడు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే మహిళలు తమ చీర కొంగులు, చున్నీల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్సై అనిల్ ఈ సందర్భంగా సూచిస్తున్నారు. చిన్నపాటి అజాగ్రత్త ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని వారు హెచ్చరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా యాలాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి కళ్యాణం

**గురజాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో కొలువై ఉన్న పలనాడు యాలాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిపారు. శాంతి హోమాలు అనంతరం గుంటూరుకు శ్రీను భక్తి పాటలతో భజనా కార్యక్రమం, నూతనంగా ఏర్పాటు చేసిన





గరుడ, ఆంజనేయస్వామి విగ్రహాలకు చింతలపూడి శ్రీనివాసరావు, అశోక్ కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి విడదల రజని, మాచర్ల నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వాలు,బ్యాంకులు చేయూత అందిస్తున్నాయి : ఎంపీ లావు,ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘ మహిళల ఆర్థికాభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్నాయని, వారి ఆర్థికాభివృద్ధికి చేయూత నందిస్తున్నాయని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయల సహకారంతో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించే మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు.



యడ్లపాడు మండలం చెంగిజ్ ఖాన్ పేటలో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ ఆర్థిక సహాకారంతో ఏర్పాటు కానున్న మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్‌కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు మానసపుత్రికలు దేశానికే గర్వకారణంగా నిలిచాయి అని, చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా సంఘాలు నేడు దేశానికే గర్వకారణంగా నిలిచాయని, అంచెలంచెలుగా తమ ఆర్థిక ఉన్నతికి వారు చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం బ్యాంకులు రుణాలు అందించడంలో ఉదారంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నేడు యడ్లపాడు మండలంలో తొలి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. దీంతో పాటు కట్టుబడివారిపాలెం, బుక్కాపురం, చిలకలూరిపేట పట్టణంలో కూడా ఈ తరహా యూనిట్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మునగాకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుతో మునగ రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందన్నారు. ఎకరాకు రూ.లక్షకు పైబడి ఆదాయం వస్తుందన్నారు. రైతులతో పాటు, డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే ప్రాసెసింగ్ యూనిట్లను వీలైతే భవిష్యత్ లో గ్రామానికొకటి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు కూడా మహిళల ఆర్థిక ఉన్నతికి తమవంతు చేయూత నందిస్తున్నాయని, బ్యాంకు రుణాల చెల్లింపులో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో మండలానికో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం : ఎంపీ లావుమునగ ఆకుతో ఎనలేని ప్రయోజనాలు లభిస్తాయని, రూ.1కోటి 40 లక్షలతో జిల్లాలో మొదటి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేశామని, తొలి దశలో మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటుచేసి, అవి విజయవంతమైతే వాటి



సంఖ్య మరింత పెంచుతామని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో పాటు.. డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో ఈ తరహా ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయడంతో పాటు, ఉత్పత్తుల తయారీ, విక్రయ నైపుణ్య శిక్షణను కూడా అందిస్తున్నామని ఎంపీ చెప్పారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులతో పాటు, ప్రాంతాలను బట్టి తయారయ్యే ఇతర ఉత్పత్తులు, వస్తువులకు కూడా తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. చిలకలూరిపేట పట్టణంలో ఫర్నీచర్ తయారీ, మార్కెటింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరినట్టు ఎంపీ చెప్పారు. అదేవిధంగా భవిష్యత్ లో జిల్లాలోని 28 మండలాల్లో ఈ తరహా యూనిట్ల ఏర్పాటు జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంలో భాగంగా త్వరలోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రంలో ఏర్పాటైన యూనిట్లను పరిశీలించి, డ్వాక్రా సభ్యులతో మాట్లాడతారని లావు తెలిపారు. ఈ ప్రాంత మునగ రైతులు ఇకపై ఆకుని కూడా అమ్ముకొని లబ్ధి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపురి వెంకయ్య, తులావ మాణిక్యాలరావు, యినాదుల భాస్కర్, దుర్గారావు, ఆంజనేయులు, వెంకట్రావు, డిఆర్డిఓ పిడి ఝాన్సీ రాణి, సిబిఐ ఆర్ఎం, యడ్లపాడు మండల ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు సురక్షితంగా హజ్ పూర్తి చేసి తిరిగి రావాలి

**నగర మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీల**

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ) :** హజ్ యాత్రికులకు స్టేట్ హజ్ కమిటీ ద్వారా గురువారం బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఎంతో విజయవంతంగా జరిగిందని నగర మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీల అన్నారు. గుంటూరు నగరంలోని ఎం కన్వెన్షన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు అవసరమైన సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ పవిత్ర యాత్రకు సిద్ధమవుతున్న ప్రతి యాత్రికుడు సుఖంగా, సురక్షితంగా హజ్ పూర్తి చేసి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆమె ప్రార్థిస్తున్నానని తెలిపారు.



# అంగరంగ వైభవంగా భావదేవుని పరిణయం...





**పొన్నూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కమనీయం.... కళ్యాణం.... శ్రీ భావదేవుని పరిణయం చూతమురారండి.... అంటూ పొన్నూరు పరిసర ప్రాంతాల ప్రజలు దేవాలయంలో జరిగే కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారి నవాహ్నిక బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కళ్యాణోత్సవం జరిగింది. ఉదయం శ్రీ భావదేవునికి విశేష అర్చనలు, హోమాలు, అభిషేకాలు, పెండ్లికుమారిని చేయడం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం రాత్రికి స్వామివారు గజవాహనంపై రాజలాంఛనాలతో పెండ్లికుమారునిగా ఎదురుకోలోత్సవానికి పట్టణంలోని అంబీసీకేఫ్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. అటుగా సుందరవల్లీ, రాజ్యలక్ష్మి అమ్మవార్లు పల్లకీలో ఎదురురాగా విశేష అర్చనలు ఎదురుకోలోత్సవం జరిగింది. ఈ ఉత్సవం సందర్భంగా భక్తులు, దేవాలయ సిబ్బంది ఒకరికొకరు గులాంలు చల్లుకుని వేడుకగా భక్తులందరూ కలిసి స్వామివారితోపాటు దేవాలయంలోని కళ్యాణమండపం వద్దకు విచ్చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంపై సుందరవల్లీ, రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారికి యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్.భట్టాచార్యులు, అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్ తదితరులు కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామివారి తలంబ్రాల మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిడుబ్రోలు వాస్తవ్యులు చింతకింది సుధాకర్ కుటుంబీకులు స్వామి, అమ్మవార్లకు పసుపు, కుంకుమ, తలంబ్రాలు, పట్టు వస్త్రములు భక్తిశ్రద్ధలతో సమర్పించి ఆలయ మర్యాదలను అందుకున్నారు. దేవాలయం అనువంశిక ధర్మకర్త శ్రీమంత్ రాజావాసిరెడ్డి సుధాస్వరూప్ బహద్దర్ మన్నె సుల్తాన్ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రతి రోజు ఉత్సవం గ్రామోత్సవానికి బయలుదేరే ముందు పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ ఉత్సాహంగా, ఆనందంగా వేడుకలను నిర్వహిస్తున్నారు. ధర్మర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, కూరాకుల సత్యనారాయణ, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫిషియో సభ్యుడు పొన్నూరు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# 2026 పది ఫలితాలలో గుంటూరు నారాయణ ప్రభంజనం



**గుంటూరు విద్య ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పది ఫలితాల్లో ఏ.పి రాష్ట్రస్థాయిలో నారాయణ విద్యార్థులు 598 వంటి టాప్ మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా గుంటూరు జిల్లాలో 595 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిందని నారాయణ జోనల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన అభినందన సభలో నారాయణ విద్యాసంస్థల జీయం వి. విజయభాస్కర రెడ్డి, డీజియం తార్నాక చంద్రశేఖర్ విజేతలకు శుభాకాంక్షలు తెలుపగా డీన్లు పడాల వల్లభరావు, వాసురి కోటేశ్వరరావు, ఐ వెంకటేశ్వరరావు గారు విద్యార్థినీ, విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా డీను పడాల వల్లభరావు, ఏజియం వెంకటేశ్వరరావు, విజయబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులకు ఎదగాలంటే పునాది పదవ తరగతి విద్యయేనని, అలాంటి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్రమశిక్షణ నేర్పించి, ఏకాగ్రతను చేకూర్చి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేయించి, ఉన్నతస్థాయి మార్కులు సాదించుటలో మా పిల్లలకు తోడ్పడ్డారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారని అన్నారు.విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వెలిబుచ్చుతూ 98.79 శాతం పాస్పర్సెంటేజ్ సాధించుటతో పాటు గుంటూరుజిల్లా నారాయణ పాఠశాల పది విద్యార్థులకు 600కు గాను 595 బి హేమచంద్ర , సాధించారని 23 మంది అత్యుత్తమ మార్కులు సాధించారని ప్రిన్నిపాల్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వవరావు, ప్రమీల కుమార్, రమాదేవి, సుభాని, శిరీష, సుహాసిని, కోఆర్డినేటర్ సీతారమయ్య, ఏజియంలు, ప్రిన్సిపాల్స్ తో పాటు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

# పది ఫలితాలలో జైన్ హై స్కూల్ ఘన విజయం..



**గుంటూరు విద్య ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని సంగడిగుంట ప్రాంతంలో ఉన్న జైన్ హై స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తాను చాటుకున్నారు. అద్భుత ఫలితాలతో పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచుతూ గుంటూరు వన్ పరిధిలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.డి. మున్ను తెలిపారు.గురువారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సాధారణ స్థాయి విద్యార్థులతోనే అసాధారణ ఫలితాలు సాధించడం తమ సంస్థ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి. కాషిష్ 582 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకోగా, జె. మనస్విని మరియు ఎస్.కే. మోహిసినా ఇద్దరూ 581 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే ఎస్.కే. హుమ్మిన్ 578 మార్కులు సాధించి విశేష ఫలితం నమోదు చేశారు. ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం విశేషమని, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి వ్యక్తిగత శ్రద్ధతో బోధించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు.విద్యతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని, సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని డాక్టర్ మున్ను తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర స్థాయిలో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సక్రమ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా జైన్ హై స్కూల్ విద్యా రంగంలో ముందంజలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి కనకదుర్గ ఇంకా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో విద్యార్థులు బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు

# వివిఐటియులో ఏటీసీ16 శిబిరంలో
# ఫైరింగ్ సాధనలో 287ఎన్‌సీసీ కేడెట్లు



**గుంటూరు విద్య ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** గుంటూరు, ఆంధ్రప్రదేశ్: గుంటూరు 10 (ఏ) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీకి చెందిన మొత్తం 287 మంది కేడెట్లు నంబూరులోని వీవీవీఐటీయూ (జుజుIగిగే)లో నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరం (తిగిది16)లో ఫైరింగ్ సాధనలో విజయవంతంగా పాల్గొన్నారు. కేడెట్లలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు ఆయుధాల వినియోగ నైపుణ్యాలను పెంపొందింపచేందుకు రూపొందించిన శిక్షణ కార్యక్ర మంలో భాగంగా ఈ ఫైరింగ్ సెషన్ నిర్వహించబడింది. శిక్షణ పొందిన ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఎన్‌సీసీ అధికారుల పర్యవేక్షణలో కేడెట్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ ఆసక్తిని ప్రదర్శించారు.సర్వాంగీణ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరంలో డ్రిల్, శారీరక దారుఢ్యం, నాయకత్వ లక్షణాలపై వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఫైరింగ్ సాధన శిబిరంలో ముఖ్య ఆకర్షణగా నిలిచి, కేడెట్లకు ప్రాయోగిక అనుభవాన్ని అందిస్తూ వారి ఉత్సాహాన్ని పెంచింది.ఈ కార్యక్రమంలో కేడెట్లు చూపిన చురుకుదనం మరియు మెరుగైన ప్రదర్శనను అధికారులు అభినందించారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో సిమ్స్ విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఎస్ ఎస్ సి ఫలితాలలో సిమ్స్ మై స్కూల్ విద్యార్థులు 100 శాతంతో విజయభేరి మ్రోగించారు. 550 పైన సాధించిన విద్యార్థులు 70 మంది,500 పైన సాధించిన విద్యార్థులు 80మంది విజయం సాధించారు. బి.లాస్య లిఖిత 585 మార్కులు, ఎస్ డి. మసీరా 580 మార్కులు, కె. కావ్యంజలి 579, ఆళ్ళ కీర్తన సాయి 577 మార్కులు, ఎం.జెస్సీ 572, జి. జ్ఞాన నందిని 570,,పాశం జయశ్రీ 570 మార్కులు సాధించారు. సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ డైరెక్టర్ బి .భరత్ రెడ్డి మాట్లాడుతూ అధ్యధిక మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులను మరియు స్కూల్స్ ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులను అభినందించారు, అలాగే భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు రావాలి అని అన్నారు. సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బి.శివశిరీష మాట్లాడుతూ ఉత్తమమైన,విలువలతో కూడిన విద్య ని అందించడం మా లక్ష్యం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ విద్యార్థిని,విద్యార్థులను అభినందనలు తెలియ చేశారు.

# సాహితీ జగత్తులో శ్రీశ్రీ రచనలు అజరామరం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాందీ ప్రస్థావన చేసిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు రచనలు సాహితీ జగత్తులో అజరామరంగా నిలిచిపోతాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు,కళాకారులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సాహితీవేత్త విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ శ్రీశ్రీ ది ఒక సాహిత్య చరిత్ర అని,శ్రీశ్రీ కి ముందు తర్వాత అనేంతగా ప్రభంజనం సృష్టించారన్నారు.కవిత్వమంటే యతిప్రాసలు,అలంకార యుతంగా ఉండాలనే నిబంధనను పక్కనబెట్టి కాదేది కవితకు అనర్హం అంటూ వచన కవిత్వానికి కొత్త భాష్యం చెప్పారన్నారు.కవి జమదగ్ని మాట్లాడుతూ ధనికస్వామ్య దురాశా పిశాచికి బలియైఅల్లాడుతున్న పేదల వాణిని వినిపింపచేసిన విప్లవ కవి అన్నారు.ఆయన రాసిన మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలో బలంగా నాటుకుపోయిందన్నారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ,కవి ఏ.వి.రావు, ప్రసంగించారు.

# మే 3న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో ఈ వారం గుండెజబ్బులపై సమగ్ర అవగాహన సభ ఏర్పాటు చేయబడింది.మే 3వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే 393వ అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ నూతక్కి విజయలక్ష్మీ ప్రధానవక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యాబిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# పదవ తరగతి ఫలితాలలో
# సుమేధ విద్యార్థుల విజయ ప్రభంజనం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** స్థానిక ఎస్వీఎన్ కాలనీ లోని సుమేధ హై స్కూల్ విద్యార్థులు గురువారం విడుదలైనటువంటి పదవ తరగతి రిజల్ట్స్ యందు గొప్ప ఫలితాలను సాధించారు. రోషన్



ఇమ్మానుయేల్ మరియు నిహారిక అను విద్యార్థులు 589 మార్కులతో స్కూల్ టాపర్స్ గ నిలిచారు. అదేవిధంగా 10 మంది విద్యార్థులు 580కి పైగా మార్కులు 30 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు 55 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు మరియు 89 మంది విద్యార్థులు మొదటి తరగతి లో ఉత్తీర్ణత సాధించారు.. ఫలితాలలో ఉత్తీర్ణత సాదించినటువంటి విద్యార్థులను డైరెక్టర్ మున్నంగి చంద్ర శేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాంబాబు అభినందించారు.

# నెహ్రూ నగర్ కూడలిలో
# మంచినీటి చలివేంద్ర ప్రారంభం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నెహ్రూ నగర్ కూడలిలో మున్సిపల్ కార్పొరేషన్ ఔజన్యంతో ఎంఎల్ఏ నసీర్ అహమ్మద్ సూచనతో మంచి నీటి



చలివేంద్రాన్ని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ దాసరి రాజా మాష్టారు ప్రారంభించారు.మండు వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడటమేకాకుండా, రహదారుల వెంపటి మంచినీటిని త్రాగేందుకు అందుబాటులో ఉంచే నిర్ణయాన్ని అమలు పరుస్తున్న నగరపాలక సంస్థ కమీషనర్ టీంకు రాజా మాష్టారు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమ ములో కూటమి నాయకులు అందరూ పాల్గొన్నారు. ఎర్రగోపు,గుడిపల్లి వాణి,అరవపల్లి శ్రీను,శిఖా వాసు,పాలకాయల వెంకట్,త్రిపుర తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు

# టెన్త్ ఫలితాల్లో వివేక విద్యాసంస్థ విద్యార్థుల విజయ భేరి

**తెనాలి ఏప్రిల్30(ప్రభాతవార్త):** గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తెనాలి పట్టణంలోని వివేక విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఈ సందర్భంగా వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ, వివేక విద్యాసంస్థల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని,తమ విద్యాసంస్థకు చెందిన షేక్ కమ్రాన్ అక్మల్ మరియు వై.సిరిచందన లకు 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిందని, అలాగే షేక్ రహమతున్నీసా 591 మార్కులు మరియు ఎస్.చరిత చౌదరి 590 మార్కులు షేక్ ఆఫియా ఫర్హీం 588,యశ్వంత్ వెంకట అఖిల్ 586,ఎన్.చైతన్య కృష్ణారెడ్డి, దాసరి కార్తీక్,పి.హర్షిత శ్రీ, షేక్ మెహసిన్ తబుస్సుమ్ 585 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 18 మంది విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారని, 22 మంది విద్యార్థులు 570 కి పైగా మార్కులు సాధించారని, ఇంగ్లీష్ మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులలో 100కి 100 మార్కులు సాధించిన ఘనత వివేకా పబ్లిక్ స్కూల్ దేనన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన విద్యాసంస్థగా ఇప్పటికే మంచి గుర్తింపు సాధించి ప్రతి సంవత్సరం దానిని నిలబెడుతున్నందుకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం మరియు




ఉపాధ్యాయులు, వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, సీఈవో ఉదయ్ కిరణ్, ప్రిన్సిపాల్స్ సౌరయ్య, వీరయ్య చౌదరి,లకుమాదేవి, గణేష్ తదితరులు అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డీన్ సునీల్, ఎన్.శ్రీనివాసరావు,మురళి, రాంబాబు,ఠాగూర్, లావణ్య, రోజా తదితరులు పాల్గొన్నారు.

# 10 పరీక్షల్లో అరవింద మోడల్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు

## 99 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



**మంగళగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి లోని అరవింద మోడల్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మొత్తం 600 మార్కులకు గాను కే. శరణ్య, ఎం.తనుశ్రీ 589 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ఎన్. జ్ఞానేశ్వరి, ఆర్. జశ్విత 583 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.ఈ ఏడాది స్కూల్ 99 ఉత్తీర్ణత సాధించడం విశేషం. విద్యార్థుల్లో ప్రతి ఇద్దరిలో ఒకరు 500కు పైగా మార్కులు సాధించడ గమనార్హం.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ క్రమశిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల సహకారం వల్లే తమ పిల్లలు ఈ స్థాయి ఫలితాలు సాధించారని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సాయి అరవింద్ ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల నిరంతర కృషి క్రమశిక్షణ వల్ల చక్కని ఫలితాలు సాధించడం పట్ల ఇన్చార్జి సత్య శేఖర్ ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ డైరెక్టర్ శ ఇంద్రాణి, ప్రిన్సిపల్ శ్రీ సాయి అరవింద్, అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌కు10వ తరగతి ఫలితాల్లో ఘన విజయం

## 100 ఉత్తీర్ణతతో మంగళగిరిలో అగ్రస్థానం..



**మంగళగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పదో తరగతి పరీక్షా ఫలితాలలో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ విషయాన్ని పాఠశాల డైరెక్టర్ కె.వి. ఫ్రాన్సిస్, పాఠశాల ప్రిన్సిపల్ షబానా ఫ్రాన్సిస్ వెల్లడించారు..ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు హాజరైన 76 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. మొత్తం 600 మార్కులకు గాను జంజనం మోక్షజ్ఞ 589 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. కే. శివ యశ్వంత్, గోలి సుమతి లు 581 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.అదేవిధంగా 500 మార్కులకు పైగా 32 మంది విద్యార్థులు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచింది. పాఠశాల స్థాపన నుంచి ఈ సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు నమోదయ్యాయని డైరెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమశిక్షణతో విద్యాభ్యాసం జరగేలా పర్యవేక్షించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాగే తాను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం వల్లే ఈ ఉత్తమ ఫలితాలు సాధించామని అన్నారు

# ఎస్ఎస్సి ఫలితాల్లో అద్భుత విజయాలు సాధించిన అరవింద హై స్కూల్-కుంచనపలి



**మంగళగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** అరవింద స్కూల్స్ కుంచనపల్లి మంగళగిరిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ళీళీది పబ్లిక్ పరీక్షల్లో విశేష ఫలితాలను సాధించాయి. మొత్తం 98.55 ఉత్తీర్ణత శాతం నమోదు చేసి తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు.ఈ పరీక్షలకు హాజరైన 208 మంది విద్యార్థుల్లో 205 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తూ, 87 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. మెరిట్ విద్యార్థులు: షేక్ అస్మాజాన్ - 593 మార్కులు, ఉరిటి కృష్ణ శాస్త్రి - 592 మార్కులు, పల్లి జీవిత - 591 మార్కులు, యక్కంటి మనస్విని - 589 మార్కులు, కట్టా శరణ్య- 589 మార్కులు, మాదపాటి తనుశ్రీ - 589 మార్కులు,ప్రణాళికాబద్ధమైన , ఒత్తిడి లేని , సృజనాత్మకతతో కూడిన విద్యను అందించిన ఉపాధ్యాయుల కృషిని, తల్లిదండ్రుల సహకారాన్ని యాజమాన్యం అభినందించారు . ఈ విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# ఎస్ఎస్సి 2026 ఫలితాలలో స్టేట్ టాప్ మార్కుతో భాష్యం

**గుంటూరు విద్య ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఎస్ ఎస్ సి 2026 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. గురువారం చంద్రమోళీనగర్ లోని భాష్యం మెయిన్ క్యాంపస్ లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యార్థి జి. దినేష్ 600కి 598 మార్కులతో స్టేట్ టాప్ మార్కు సాధించాడన్నారు. కె.సాయికార్తీక్ 597, ఎన్.వి.శ్రీశ్రావ్య 597, టి.లోకేష్ 597, బి.ఇ. శార్వీ 596, బి. వి. యశశ్రీ 596, ఎం. మనోజ్ఞ 596, జి. లోహితాశ్రీ 596, జె.ఎస్.సాయిఆదిత్య 596, కె.లాస్య 596 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. 590 ఆ పైగా మార్కులను 214 మంది, 580 ఆ పైగా 1108, 570 ఆ పైగా 2293, 550 ఆ పైగా 4253, 500 ఆ పైగా 7515 మంది విద్యార్థులు సాధించారన్నారు. మ్యాథ్స్ 100కు 100 సాధించిన విద్యార్థులు 1753, 95 ఆ పైగా 4824, 90 ఆ పైగా 6494 మంది మరియు సైన్స్ లో 100కు 100 సాధించిన విద్యార్థులు 464, 95 ఆ పైగా 3673, 90 ఆ పైగా 5966 మంది విద్యార్థులు అని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు భాష్యం ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ లు అభినందనలు తెలిపారు.

# తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు
# గుత్తికొండకు గోవాడ సోదరుల సత్కారం

**మంగళగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన గుత్తికొండ ధనుంజయరావు ను గురువారం మంగళగిరి ఆంజనేయ కాలనీలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవాడ దుర్గారావు, రవి సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా



గుత్తికొండను గోవాడ బ్రదర్స్ శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గుత్తికొండ పార్టీ ఆవిర్భావం నుంచి పద్మశాలియ సామాజిక వర్గంతో పాటు, ఇతర బీసీ సామాజిక వర్గాల్లోకి తెలుగుదేశం పార్టీ విధివిధానాలను తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో పొలిట్ బ్యూరో స్థాయికి ఎదిగిన గుత్తికొండ పట్టుదల, కృషి, అంకితభావం పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఆదర్శనీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని గోవాడ బ్రదర్స్ ఆకాంక్షించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలు భాగస్వాము కావాలి
# మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్30(ప్రభాతవార్త):** స్వచ్ఛ సర్వేక్షణ్ లో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. గురువారం పట్టణంలోని చినరావూరు పార్కులో ఏర్పాటుచేసిన సెల్ఫ్ ఎన్యూమరేషన్, స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్ బ్యాక్ సెంటర్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. జనగణన 2027



కు సంబంధించి ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే విధంగా చూడాలని దానితోపాటు స్వచ్ఛ సర్వేక్షన్ లో తెనాలి పురపాలక సంఘం ప్రథమ స్థానం సాధించేందుకు సిటిజన్ ఫీడ్ బ్యాక్ మరింత ఎక్కువగా చేయాలని చెప్పారు. చినరావూరు పార్కును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం 12వ వార్డులోని ఈద్గాను కమిటీ మెంబర్ల తో కలిసి పరిశీలించారు. ఈద్గాకు సంబంధించి చేయవలసిన పనుల గురించి చర్చించారు. అనంతరం పట్టణం లోని13 వ వార్డు16వసచివాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు. అందించాలని అన్నారు. విధుల పట్ల అలసత్వ వహించవద్దని, సమయపాలన పాటించాలని సూచించారు.కమీషనర్ వెంట ఇంచార్జి ఏఈ బాషా, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# 10 పరీక్ష ఫలితాల్లో 86.48శాతం ఉత్తీర్ణత

**యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పరిధిలోని మొత్తం 356మంది విద్యార్థులకు గాను పరీక్షలకు హాజరైన 355మంది విద్యార్ధిని, విద్యార్థులలో 307మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద మండల శాతం 86.48గా





నమోదు అయ్యింది. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులు, శ్రీ శంకర్ సేవాసమితి పాఠశాల, సెయింట్ అన్స్, చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రథమంగా 579మార్కులతో జెడ్పీ పాఠశాల జగ్గాపురం విద్యార్థి డి అరవింద్, 576మార్కులతో ఏపి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థి కె దిలీప్ కుమార్, ప్రైవేట్ పాఠశాల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని చాగంటి మౌనిక 582మార్కులతో మండల స్థాయిలో నిలిచింది.

# సెయింట్ ఆన్స్ సిఈసి టాపర్స్‌కు సిఏ ఫౌండేషన్ బుక్స్‌ని అందించిన ప్రముఖ వైద్యులు ముద్దిన రమేష్ బాబు

**యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సెయింట్ ఆన్స్ సిఈసి విద్యార్థులు షేక్ ఆయేషా, పల్లపు అంకిత, శివ నాగ లక్ష్మిలకు సీఏ ఫౌండేషన్ పుస్తకాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు ముద్దిన రమేష్ బాబు మరియు విశ్రాంత ఉపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు చేతులు మీదుగా ముగ్గురు విద్యార్థులకు 15 వేల రూపాయలు విలువచేసే సిఏ ఫౌండేషన్ బుక్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు ముద్దిన రమేష్ బాబు మాట్లాడుతూ మేము కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారమే అని గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం వారి ప్రతిభకు నిదర్శనమని భవిష్యత్తులో వారు మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ విద్యాసంస్థలు క్రమశిక్షణకు కమ్యూనికేషన్స్ గ్రూప్ సబ్జెక్టులలో కూడా 100కు 100 మార్కులు సాధించటం విద్యాసంస్థల ప్రతిభకు నిదర్శనమని విద్యార్థులందరూ ఇటువంటి కళాశాలలో చదివి



ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రీతి మాట్లాడుతూ ఈ విద్యార్థులను ప్రోత్సహించడానికి విచ్చేసిన ప్రముఖ వైద్యులు ముద్దిన రమేష్ బాబుకు మరియు సిహెచ్ సుబ్బారావుకు అభినందనలు తెలిపారు సెయింట్ ఆన్స్ విద్యాసంస్థలు బాలికల ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షతో ఏర్పాటు చేయడం జరిగిందని అటువంటి విద్యను అందించడం ద్వారా సమాజంలో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సివిక్స్ లెక్చరర్ షేక్ అబ్దుల్ జబ్బర్ అధ్యక్షత వహించగా మదర్ జ్యానమేరి స్టార్ మదర్ సిస్టర్ రోజా సిస్టర్ శాంత సిస్టర్ లతోపాటు అధ్యాపకులు సాగర్ సార్ శైదు, లక్ష్మణ్, సునీల్, దీపికా మొదలగు వారు పాల్గొన్నారు.

# వైభవంగా రంగనాయక స్వామివారి కళ్యాణోత్సవ వేడుక

**యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభూసమేత రంగనాయకస్వామి వారి అలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి, రంగనాయక స్వామివార్లకు అర్చకులు పర్చూరి రామకృష్ణ మాచార్యులు నేతృత్వంలో కళ్యాణ వేడుకల్ని నేత్రపర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు అర్వపల్లి మనోహర్, నాగజ్యోతి, దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమాలను గ్రామపెద్దలు, దేవాదయా అధికారులు పర్యవేక్షించారు.



# 10 ఫలితాల్లో వివేకానంద హై స్కూల్ సత్తా

**వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ సత్తా చాటింది. పాఠశాల విద్యార్థి పి.వెంకటేశ్వర్లు 600కు 591 మార్కులు సాధించి



స్కూల్ ఫస్ట్‌గా సాధించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించి 100 ఫలితాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు ఛైర్మన్ సయ్యద్ రఫీక్ అహ్మద్,డైరెక్టర్ సయ్యద్ ఆరీఫ్, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:** అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి జయంతి శుభ సందర్భంగా 108 పొంగళ్ళు 108



పొయ్యిలు 108 మంది మహిళల చేత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పాల్గొని పొంగలి మహోత్సవ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పొంగల్ అనంతరం స్వామివారి ఉత్సవమూర్తితో మేళతాళాలతో కనకతప్పట్లతో స్వయంగా ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ ఆలయ కార్యనిర్వాక నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి గత 12 సంవత్సరాలుగా నిత్య అన్నదానాన్ని సనాతన కార్యక్రమాలను జయప్రదం చేయడంలో వారు దిట్ట అని గిరిప్రదక్షిణ కార్యక్రమంలో కూడా కీలక పాత్ర పోషించి కార్యక్రమానికి చేయూతనందించిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పల్నాడు జిల్లా వార్త



# మెకానిక్ షెడ్డులోకి దూసుకు వెళ్లిన లారీ

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేటలో గురువారం సాయంత్రం పెను ప్రమాదం తప్పింది. రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలోని కర్నూలు గుంటూరు హైవేలో లారీ రోడ్డు పక్కనే ఉన్న మెకానిక్ షెడ్యూల్ లోకి దూసుకుపోయి, బోర్లా పడింది. అంత పెద్దనే ఆ మెకానిక్ షెడ్డులో నుంచి కార్మికుడు బయటకు వచ్చి పక్కనే పనిచేస్తూ ఉండటంతో ప్రమాదం తప్పిందని సాటి మెకానిక్ లు ఊపిరి పీల్చుకున్నారు. లారీ షెడ్డులోకి దూసుకువెళ్ళడంతో సుమారు రూ. 3 లక్షలకు పైగా నష్టం కలిగినట్టు మెకానిక్స్ చెబుతున్నారు. తనకు నిద్ర మత్తు రావడంతోనే ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నాడు.



# క్రోసూరు పెద్ద చెరువుకు జలకళ

**జలధార జల హారతితో చెరువు పునరుద్ధరణ దిశగా అడుగులు**

**జలకళతో క్రోసూరు ప్రాంత రైతు ఇంట సిరుల పంట**

**గుంటూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాంత రైతులకు సాగునీటి ఆశాదీపమైన స్థానిక పెద్ద చెరువు పునరుద్ధరణకు నోచుకుంది. సుమారు 400 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న చెరువు ఈ ప్రాంత సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన జలధార జల హారతి కార్యక్రమం కింద ఈ చెరువును



ఆధునీకరించే పనులు వేగవంతం కానున్నాయి.ఈ చెరువు కింద వందలాది ఎకరాల స్థిరీకరించబడిన ఆయకట్టు ఉంది. ప్రధానంగా వరి, మిర్చి వంటి పంటలు పండించే రైతులకు ఈ చెరువు ప్రధాన నీటి వనరు. గతంలో సరైన నిర్వహణ లేక గుర్రపుడెక్క పేరుకుపోవడం, కాలువలు పూడికతో నిండిపోవడం వల్ల చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం కష్టమయ్యేది. అయితే ఇప్పుడు చేపట్టబోయే పనుల ద్వారా ఆయకట్టులోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా సాగునీరు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

**జలధార జల హారతి పనుల విశిష్టత ..**

జలధార జల హారత కింద ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించనున్నారు. మొదటిది చెరువులో భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించడం. దీనివల్ల 400 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ సామర్థం పెరుగుతుంది. తీసిన మేలైన మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం వల్ల భూసారం కూడా మెరుగుపడుతుంది. రెండవది దెబ్బతిన్న తూములు, కాలువల మరమ్మతులు చేయడం. దీనివల్ల నీటి వృథా అరికట్టబడి, ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుంది. మూడవది చెరువు గట్ల పటిష్టత, ఇది వరద ముప్పు నుంచి గ్రామాలను కాపాడుతుంది.ఈ భారీ చెరువు నిండుకుండలా మారడం వల్ల కేవలం వ్యవసాయానికే కాకుండా, భూగర్భ జలమట్టం పెరగడానికి ఎంతో దోహదపడుతుంది. దీనివల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి తప్పుతుంది. పశువులకు త్రాగునీరు, మత్స్యకారులకు ఉపాధి వంటి అదనపు ప్రయోజనాలు ఈ పునరుద్ధరణ ద్వారా చేకూరనున్నాయి. జలధార ,జల హారతి కింద క్రోసూరు చెరువు రూపురేఖలు మారడం అనేది ఈ ప్రాంత అభివృద్ధికి ఒక శుభపరిణామం. ఈ పనులు పూర్తయితే, పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడుతూ రైతు ఇంట సిరుల పంట పండుతుందనడంలో అతిశయోక్తి లేదు.

# తెదేపా జాతీయ, రాష్ట్ర కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**చిలకలూరిపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన జాతీయ, రాష్ట్ర కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పార్టీ ప్రత్యేక ఆహ్వానం



మేరకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో కార్యనిర్వాహక అధ్యక్షునిగా మంత్రి నారా లోకేష్ ,పొలిట్ బ్యూరో ప్రత్యేక ఆహ్వానితులుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు ప్రమాణ స్వీకారం చేయగా వారికి అభినందనలు తెలియజేసి, అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ శుభాభినందనలు తెలియజేస్తూ పార్టీ మరింత బలోపేతం దిశగా ఈ నూతన కార్యవర్గం విజయవంతంగా ముందుకు సాగాలని మర్రి రాజశేఖర్ ఆకాంక్షించారు.

# ప్రజల మనసులు గెలిచిన పోరాట యోధుడు నారా లోకేష్

**పసుపు దళం గర్వించే తిరుగులేని సైనికుడు ప్రత్తిపాటి**

చిలకలూరిపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: తెలుగువారి ఆత్మగౌరవం, ఆవేశం, ఆలోచన నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాంటి




పార్టీకి నేడు మూడోతరం నాయకత్వంలో రాజకీయ ప్రస్థానం కొనసాగించడం దేశ రాజకీయ చరిత్రలో ఒక సువర్ణాధ్యయనానికి నాంది పలికిందనే చెప్పాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. టిడిపి జాతీయ, రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. నారా లోకేశ్.. ఇది కేవలం పేరు కాదని,. రాష్ట్ర రాజకీయాల్లో వినూత్న పాలనా సంస్కరణలకు బీజం వేసిన స్ఫూర్తి అని అన్నారు. ప్రజా సంక్షేమానికి సరికొత్త భాష్యం చెప్పింది టిడిపి అని అన్నారు. నారా లోకేశ్ కేవలం నాయకుడే కాదు.. ప్రజల మనసులు గెలిచిన పోరాట యోధుడు అని వ్యాఖ్యానించారు. పార్టీ సైన్యం గర్వించే పసుపు సైనికుడని, తన తాత ఎన్టీఆర్ స్ఫూర్తితో.. తండ్రి చంద్రబాబునాయుడి దూరదృష్టితో నవనాయకుడు లోకేశ్ అని అన్నారు. తెలుగుదేశం కొత్త శకం ఆరంభానికి, కొత్త తరానికి లోకేశ్ వారధిగా నిలుస్తారని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదన్నారు. . పార్టీలో, ప్రభుత్వంలో తనకు అప్పగించిన బాధ్యతల్ని త్రికరణ శుద్ధిగా నెరవేర్చిన ఘనత లోకేశ్ ది అని పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో ఉచిత మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభయ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలివేందాన్ని గురువారం ఉదయం కలెక్టర్ కృత్తిక శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్



కృత్తికా శుక్లా మాట్లాడుతూ, జిల్లా కార్యాలయానికి వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం పట్ల ట్రస్ట్ చైర్మన్ చరణ్ ను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ నారదముని, ఆర్డీవో బాలకృష్ణ సీనియర్ అసిస్టెంట్ బ్రహ్మేశ్వర రావు, ట్రస్ట్ సభ్యుల బృందం కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రస్ట్ చైర్మన్ చరణ్ మాట్లాడుతూ, పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలానే జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు.

# పదవ తరగతి ఫలితాలలో జెడ్పీ హైస్కూల్ ప్రభంజనం

**పెదకూరపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించా రు.99.33 శాతం విద్యార్థుల పాస్ అయ్యారని ప్రధానోపాధ్యాయులు రమణ తెలిపారు. షేక్ అఫ్రోజా 600కు 580 మార్కులు వచ్చా యన్నారు. దాసరి అనూష 558, బత్తుల మరియరాణి





548 మార్కులు వచ్చే అన్నారు. బాలికలే ప్రథమ స్థానంలో నిలిచారని హెచ్ ఎం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చేత విద్యాబోధన జరుగుతుందని ఆయన అన్నారు. 45 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయగా 42 మంది పాసయ్యారని అందులో 500కు పైదా మార్కులు పదిమందికి వచ్చాయని ఆయన అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపి ఉన్నతమైన చదువు విద్యను అభ్యసించేందుకు తమ పిల్లలను బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రమణ కోరారు. పలువురు తల్లిదండ్రులు హెచ్ఎం రమణ అభినందించారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దారి చూపించండి .. తరవాతే ఇళ్లు తొలగించండి

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** బీబీ నగర్ నుండి గుంటూరు వరకు కొత్త రైల్వేలైను భూ సేకరణ నిమిత్తం పిడుగురాళ్ల పట్టణంలో కుమ్మరిపాలెం ఐదో సచివాలయం వెనుకవైపు ఇళ్లు కోల్పోతున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలు తాము ఇక్కడే నివశిస్తున్నాం.. ఇప్పుడు అకస్మాత్తుగా రైల్వే డబ్లింగ్ పనులు నిమిత్తం మా ఇళ్లను కోల్పోవాల్సి వస్తుంది.. అంతేకాకుండా బజారు కూడా రైల్వే కింద కోల్పోవాల్సి వస్తుంది.. దీనివల్ల మాకు కనీసం నడవడానికి దారి ఉండదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బజారు ఉన్న ప్రాంతం ఒక్కసారిగా బజారు కోల్పోవాల్సి వసఉ్తుందన్నారు. రైల్వే వారు గోడ కడితే తమకు దారి ఉండదన్నారు. అధికారులు తమకు నడవడానికి దారి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# మీడియాకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో విలేకరుల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. గురువారం స్థానిక గుంటూరు రోడ్డులోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఏప్రిల్ 28న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి వారణాసి జగన్మోహన్ రెడ్డి (49) ను మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన దుండగులు వెంటాడి హత్య చేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ ఘటనకు కారకులైన రౌడీషీటర్ మహబూబ్ బాషా ఎలియాస్ తమీమ్ ను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇటీవల గంజాయి కేసులో బెంగళూరు పోలీసులు నిండితుడు రౌడీ షీటర్ ను అరెస్టు చేసి జైలుకు పంపించారని తెలిపారు. బెయిల్ పై వచ్చిన అతను తనపై వార్తలు రాసినందుకు హత్య చేశారని తెలిపారు. నిజాయితీగా వార్తలు రాసి సమాజాన్ని చైతన్యపరిచే ఇటువంటి విలేకరులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అన్నారు. విలేకరులు సమాజంలోని కష్టనష్టాలను వెలికితీసి ప్రజలకు తెలియజేయడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తారని చదలవాడ అన్నారు. కరోనా సమయంలో ప్రజలంతా ఇళ్లకే పరిమితమైన వేళ తాను ఎమ్మెల్యేగా పట్టణంలో పర్యటించినప్పుడు విలేకరులు తనతోపాటు ప్రజల్లో తిరిగారని తెలిపారు. ఆ సమయంలో పేద ప్రజలకు ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు, అన్నం, పెరుగన్నం అందించడానికి సుదూర గ్రామాలకు వెళ్లి సేవలందించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ కొనియాడారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కపల విజయకుమార్ పాల్గొన్నారు.

# తిరుమల ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పిడుగురాళ్లలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఆర్ హిమబిందు 592 మార్కులు, ఎం సాయి జనీషా 588 మార్కులు, పి అమృతవర్షిణి 586 మార్కులు, కె దుర్గా ప్రసాద్ 581 మార్కులు, బి శివరాం నాయక్ 580 మార్కులు సాధించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బొల్లా గిరిబాబు, అకడమిక్ డీన్ ఎస్వి శ్రీనివాసరావు, హెచ్ఎం నరేష్‌లు అభినందించారు.



# క్రమశిక్షణతో కూడిన విద్య ప్రతిభావంతుల్ని చేస్తుంది : ముంతాజ్

**పెదకూరపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుకోవాలని ఆశ ఆసక్తి ఉన్నప్పుడు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడు వారు తప్పకుండా ప్రతిభావంతుల వుతారని జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ అన్నారు. గురువారం 10వ తరగతి ఫలితాలు వెలబడిన సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99.3 ఉత్తీర్ణత సాధించడం పై అభినందనలు తెలిపారు. జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని మండలం ఫస్ట్ రావడంతో కరస్పాండెంట్ రాము మాస్టర్ ని ఆమె దుశ్యాలువాతో సత్కరించారు. ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే పాఠశాల జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య హై స్కూల్ అని ఆమె అన్నారు. విద్యార్థుల యొక్క మానసిక స్థితిని బట్టి, ప్రేమ ఆప్యాయతలు చూపిస్తూ, వారు విద్య పట్ల ఆసక్తి చూపేలా, వారి అభిరుచులను మరచి విద్యావంతులుగా తీర్చిదిద్దటమే ఆ పాఠశాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహించి రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేశారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదువుకొని మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ముంతాజ్ కోరారు.



# పదో తరగతి ఫలితాలలో సత్తా చాటిన నకరికల్లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

**నకరికల్లు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలో 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. పదో తరగతి పరీక్షల్లో మొత్తం 493 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 426 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల ఉత్తీర్ణత శాతం 86.40గా నమోదైంది.వీరిలో బాలురు 226 మంది హాజరుకాగా, 183 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు 267 మంది హాజరై, 243 మంది ఉత్తీర్ణత



సాధించారు.మండల ఫస్ట్‌ఏపీ మోడల్ స్కూల్ నిలిచింది.( దేచవరం ) మద్దుకూరి భాను చంద్రిక - 582 మార్కులు సాధించింది. మండలంలో ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ హై స్కూల్,(నకరికల్లు )బెల్లంకొండ పావని - 578 మార్కులు సాధించారు.జిల్లా పరిషత్ హై స్కూల్, కండ్లకుంట - గంట మురళి గంగాధర్ - 578 మార్కులు పొందారు.మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



## కనగాలలో వైసిపి శ్రేణులతో పీటా నాగ మోహన్



**చెరుకుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కనగాల గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీటీసీ లు తిరుమల రావు, కౌతరపు గణేష్ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ పీటా నాగ మోహన్ కృష్ణ గురువారం వారి స్వగృహంలో పరామర్శించారు. పార్టీ నాయకులు ,కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలని గతంలో కన్నా భిన్నంగా పార్టీ శ్రేణుల యోగక్షేమాలను చూసే బాధ్యత పార్టీ అధినేతత్వం నిశితంగా పరిశీలిస్తుందని ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్మోహన్, జిల్లా జనరల్ సెక్రెటరీ లుక్కా బాపనయ్య, మండల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు భాను, స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి: ఏడి లక్ష్మి



**చెరుకుపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు గురించి ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తరణ అధికారిని లక్ష్మి అన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయ విధానాలైన పి ఎం డి ఎస్, జీవామృతం, కషాయాలు, ఏటీఎం మరియు ఏ గ్రేడ్ మోడల్స్ పద్ధతులు ఆచరించడం ద్వారా మేలైన దిగుబడులతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని రైతుల లాభాలు గడించవచ్చునని ఏవో ఎండిపరుక్ వివరించారు. కార్యక్రమంలో విఏఏస్ ,విహెచ్ఏఎస్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులకు10 సెగ.. ప్రైవేటు పాఠశాలల హవా..!

### కర్లపాలెం మండలంలో దారుణంగా సర్కారు స్కూళ్ల ఫలితాలు
### పేరలిలో సగానికి సగం ఫెయిల్.వంద శాతం ఫలితాలతో సత్తా చాటిన ప్రైవేటు విద్యాసంస్థలు
### అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా? విద్యాశాఖ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

**కర్లపాలెం, ఏప్రిల్ 30: ప్రభాతవార్త:** పదో తరగతి ఫలితాల్లో కర్లపాలెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు చతికిలపడ్డాయి. గురువారం విడుదలైన ఫలితాల్లో సర్కారు బడుల పనితీరు అత్యంత నిరాశాజనకంగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. మండల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు వంద శాతం ఫలితాలతో దూసుకుపోగా, ప్రభుత్వ పాఠశాలలు కనీస ఉత్తీర్ణత సాధించడంలోనూ వెనుకబడ్డాయి.

**అట్టడుగున సర్కారు స్కూళ్ల ప్రదర్శన**

మండలంలోని పలు హైస్కూళ్లలో ఫలితాలు దారుణంగా ఉన్నాయి. ముఖ్యంగా పేరలి హైస్కూల్‌లో 42 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఏకంగా 20 మంది ఫెయిలవ్వడం గమనార్హం. కర్లపాలెం ప్రభుత్వ హైస్కూల్‌లో 11 మందికి కేవలం ఆరుగురు మాత్రమే పాసయ్యారు. గణపవరంలో 22 మందికి 17 మంది, పెద గొల్లపాలెంలో 13 మందికి ఎనిమిది మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. యాజలిలో 38 మందికి 23 మంది, ఎం.వి.రాజుపాలెంలో 21 మందికి 12 మంది మాత్రమే పాసయ్యారు. ఒక్క చింతాయపాలెం హైస్కూల్‌లో మాత్రం 53 మందికి 42 మంది ఉత్తీర్ణులై కొంత మెరుగైన ప్రదర్శన కనబరిచారు.

**ప్రైవేటు స్కూళ్ల టాప్ షో...**

ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడిన చోట ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. హై వెండ్ హైస్కూల్, కర్లపాలెం హైస్కూల్ వంద శాతం ఫలితాలతో సత్తా చాటాయి. శ్రీ భార్గవి హైస్కూల్ నుంచి 30 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇదే స్కూల్‌కు చెందిన ముజమ్మిల్ 590 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచాడు.టాప్ స్కోర్లు సాధించిన విద్యార్థులు (మార్కులు):ముజమ్మిల్ (శ్రీ భార్గవి): 590 (మండల టాపర్)షేక్ రెహమునిన (హై వెండ్): 587పి. రజిని (యాజలి హైస్కూల్): 585షేక్ సమీర్ (హై వెండ్): 583కె. వర్ష (కె పిస్కూల్): 580విశ్లేషణ అవసరం.. అధికారుల మౌనంపై విమర్శలుమండలం మొత్తం మీద 283 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 211 మంది (73.6 ) ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన 71 మంది విద్యార్థుల్లో అత్యధికులు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వారే కావడంతో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోధనా లోపమా లేక పర్యవేక్షణ రాహిత్యమా అన్న కోణంలో ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. లక్షలు వెచ్చించి 'నాడునేడు' కింద భవనాలు నిర్మించినా, ఫలితాల్లో మాత్రం సున్నా చుట్టడంపై తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కుల వివక్ష లేని సమాజమే లక్ష్యం

### ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



**బాపట్ల,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల సమాజంలో నెలకొన్న కుల వివక్షను పూర్తిగా రూపుమాపి, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) రాజా దెబోరా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణచివేత ధోరణులను నిర్మూలించేందుకు ప్రతి నెలా చివరి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండే ఈ సభను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు: ఎంపీడీవో బాబురావుగ్రామసభలో వచ్చిన వినతులపై ఎంపీడీవో బాబురావు సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంతాల్లో మంచినీటి సమస్య, ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల స్థలాలు, నూతన పింఛన్ల మంజూరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ కోసం స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, అర్జీదారుల సమస్యలను ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈతేరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ అధికారిణి శారద అధ్యక్షతన జరిగిన ఈ సభలో రూరల్ ఎస్.ఐ. శ్రీనివాసరావు, స్వర్ణ డిప్యూటీ ఎంపీడీవో పల్నాటి శ్రీరాములు, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కూచిపూడి సాల్మన్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి షణ్ముఖ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కాగిత నాగభూషణమ్మతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ ప్రభంజనం



**బాపట్ల. ఏప్రిల్30.ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి ఫలితాల్లో స్థానిక ఇస్లాంపేటలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ మిరియాల సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

**అసాధారణ ప్రతిభ.. అద్భుత మార్కులు**

పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన అబ్దుల్ సాద్ ఉనైస్ అనే విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు డైరెక్టర్ వెల్లడించారు. పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 58 మంది విద్యార్థులలో వంద శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషమన్నారు. వీరిలో 22 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, 8 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని కొనియాడారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**చదువుతో పాటు క్రీడల్లోనూ మేటి**

ప్రథమ స్థానంలో నిలిచిన అబ్దుల్ సాద్ ఉనైస్ కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ తన ప్రతిభను చాటుతున్నాడన్నారు.. అండర్14 రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టులో ఉమ్మడి జిల్లా తరఫున ఎంపికైన ఏకైక విద్యార్థి ఉనైస్ అని ఆయన గర్వంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అంబటి గిరిధర్, తూనుగుంట్ల సుబ్బారావు, అబ్దుల్ కరీం, సాయిరాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వీపర్లు సేవలు ఎల్లప్పుడూ గణనీయమే: ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని



**చెరుకుపల్లి ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** 40 సంవత్సరాల పాటు గ్రామ ప్రజలకు స్వీపర్ గా నిరాటంకంగా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. చెరుకుపల్లి గ్రామపంచాయతీ స్వీపర్ గా చేజర్ల ఆంజనేయులు, గుల్లపల్లి గ్రామపంచాయతీ సూపర్ గా కత్తి జాలయ్యలు గురువారం పదవీ విరమణ చేశారు. దీర్ఘకాలం ఎండనక, వాననక విధులు నిర్వర్తించిన ఇరువురిని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గ్రామాల పరిశుభ్రత ,పారిశుధ్య నిర్వహణ ,ప్రజారోగ్య పరిరక్షణలో మీరు అంకిత భావంతో పని చేశారని ఎంపీడీవో ప్రశంసించి దృశ్యాలు వాళ్ళు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పదవి విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా ఉండాలని తమ వంతు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు పదవి విరమణ పొందిన ఇరువురికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నగరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాశాఖ అధికారి వీరాంజనేయులు, కోటేశ్వం 'రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉల్లిపాలెం గ్రామంలోని అల్లపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని సైకం జషిక్త 583 అత్యధిక మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## స్టేట్ ర్యాంకు సాధించిన బావిరెడ్డి దివ్య తేజశ్రీకు పలువురి అభినందనలు



**కొల్లూరు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :** గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలంలోని జడ్‌ఫిహెచ్ స్కూల్ బాలికల పాఠశాలల 596/600మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించిన దివ్యతేజశ్రీని స్కూలు హెడ్ మాస్టర్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు. పలువురు రాజకీయ నాయకులు కూడా ఆమెకు అభినందనలు తెలియజేశారు. కొల్లూరు జడ్పీహెచ్ బాలుర హైస్కూల్లోకే పార్థసారధి 567/600, ఎ.లీల గణేష్ 561/600 మార్కులు సాధించి కార్పొరేట్ స్కూలుకు ధీటుగా ప్రభుత్వ స్కూల్లో మార్కులు సాధించారు. 596మార్కులు సాధించిన దివ్య తేజశ్రీ సొంత గ్రామం కొల్లూరు మండలం గాజుల్లంక వారది వ్యవసాయ కుటుంబం. దివ్య తేజశ్రీ ఫస్ట్ నుంచి అన్ని సబ్జెక్టుల్లోనూ మంచి మార్కులు సాధిస్తూ ఉండేదని స్కూల్ హెడ్ మాస్టర్ ధనలక్ష్మి తెలిపారు. స్కూలుకి మంచి పేరు తెచ్చిన దివ్య తేజస్విని హెచ్ఎం అభినందించారు.

## నూరు శాతం ఫలితాలు సాధించిన కొల్లూరు శ్రీసాయి వాసవి విద్యా సంస్థలు

**కొల్లూరు, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త) :** గురువారం విడుదలైన పదో





తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రమైన కొల్లూరులోని శ్రీ సాయి వాసవి విద్యాని కేతనంలోని కందెపు సత్యశ్రీ, సమ్మెట హేమశ్రీలు 600మార్కులు కాను 585మార్కులు సాధించారు. అదే విధంగా 582మార్కులతో కే చరిష్మా, 580 మార్కులతో ఒంకార్ సాధించడం పట్ల స్కూల్ డైరెక్టర్ ఉప్ప శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి ఫలితాల్లో విజయ్‌బేరి మోగించిన కొల్లూరు వివేక హైస్కూల్



**కొల్లూరు, ఏఫ్రియల్ 30 (ప్రభాతవార్త) :** గురువారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో వివేక హైస్కూల్ మరోసారి అత్యుత్తమ ఫలితాలను సాధించింది. ఈ సంవత్సరం మా పాఠశాల నుంచి పరీక్షలకు హాజరైన మొత్తం 44మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఫలితాన్ని సాధించినట్లు స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. బి.మునీషాబాయి 600లో 580మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా పి.లక్ష్మీప్రసన్న 579మార్కులు, జి.చాందిని 576మార్కులు సాధించినటు వారు తెలిపారు. అదనంగా 575, 561, 556, 555, 552, 551, 550మార్కులు తదితరంగా మొత్తం 23మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించిన పట్ల స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పోటీతత్వాన్ని అలవర్చుకోండి...నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోండి

### -గ్రంథాలయాధికారి సత్యమ్మ



**కొల్లిపర,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవటంతో పాటు నూతన పరిజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలని గ్రంధాలయాధి కారి సత్యమ్మ అన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగి,వల్లభాపురం తూములూరు గ్రంధాలయాలలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తూములూరు గ్రంధాలయాధికారి సత్యమ్మ మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు గ్రంధాలయాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.విద్యార్థులు పోటీ పరీక్షలకు కూడా గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఆయా కార్యక్రమాల్లో గ్రంధాలయాధికారులు జ్యోతి,సాంబశివనాయక్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి లేని వారు తప్పనిసరిగా నిర్మించుకోవాలి

### - ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్



**కొల్లిపర,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మరుగుదొడ్డి లేని వారు తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్ అన్నారు.మండల స్థాయి అధికారులు మండల కేంద్రం కొల్లిపర గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మరుగుదొడ్లు లేని వారు నిర్మాణం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన చట్టరీత్యా నేరమన్నారు.పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి కిషోర్‌కుమార్,డిప్యూటి ఎంపీడీవో దానయ్య,సెక్రటరీ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావుకి భాజపా నేతల నివాళి

**తెనాలి ఏప్రిల్30(ప్రభాతవార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే.నాదెండ్ల భాస్కరరావు మృతికి సంతాప సూచకంగా గురువారం,గంగానమ్మపేట లోని భారతీయ



జనతాపార్టీ కార్యాలయం,నందు బీజేపీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి, స్వర్గీయ నాదెండ్ల భాస్కరరావు మృతి తీరని లోటని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ నాదెండ్ల భాస్కర రావుచిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాలతో ఘనంగా నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు కఠారి వాసుదేవనాయుడు, 2వ మండల అధ్యక్షులు దేవరాజ్, రూరల్ మండల అధ్యక్షులు కడియాల నందకిషోర్,3వ మండల అధ్యక్షులు వై. సందీప్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తమిరిశ రఘు,యార్డ్ డైరెక్టర్ కొత్తపల్లి యోగానంద కిషోర్, తెనాలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గుండపనేని పూర్ణచంద్ర రావు, కనుగోలు రామస్వామి, శాఖమూరి శంకరరావు, కొవ్వూరు శ్రీనివాస్, డి.హనుమంత రావు, తోటకూర కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**తెనాలి ఏప్రిల్30(ప్రభాతవార్త):** తెనాలి పట్టణం బాలాజీరావు పేట లోని శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం నందు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో



భాగంగా ట్రస్ట్ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ చలివేంద్రం నందు బాటసారులకు, పాదచారులకు ప్రతి రోజు మంచినీరు, గురువారం రోజున మజ్జిగ పంపిణీ చేయడం జరుగు చున్నదన్నారు.చలివేంద్రం నందు గురువారం భాస్కరుని శివ వెంకట రామ బ్రహ్మ ప్రసాద్, శ్రీ సంధ్య దంపతుల కుటుంబ సభ్యులు సహకారంతో బాటసారులకు ,పాదచార్లకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్టు సభ్యులు శివ వెంకట రామ బ్రహ్మ ప్రసాద్ మాట్లాడుతూ వేసవి దాహార్తి తీర్చేందుకు ట్రస్టు చలివేంద్రంను ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు , ట్రస్టు జీవితకాల సేవా సభ్యులు అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మృత దేహానికి అంత్యక్రియలు

**తెనాలి ఏప్రిల్30(ప్రభాతవార్త):** తెనాలి రైల్వే పోలీస్ వారి సూచనల మేరకు, పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి సభ్యులు,నిస్సహాయ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం, బీహార్ కు చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తి బెంగుళూరులో పెయింట్ పనులు చేస్తుంటాడని, అయితే పనులు ముగించుకొని స్వస్థలం బీహార్



వెళుతూ ఏప్రిల్ 28వ తేదీ మంగళవారం చుండూరు రైల్వే స్టేషన్ సమీపంలో ట్రైన్ నుండి జారిపడి మృతి చెందగా రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో భద్రపరచి మృతుని కుటుంబ సభ్యులకు తెలియపరచగా, వారు మృతదేహాన్ని బీహార్ దాకా తీసుకు వెళ్లలేమని ఇక్కడే అంత్యక్రియలు చేరమని కోరటంతో,రైల్వే పోలీసుల సూచనల మేరకు పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి సభ్యులు గురువారం స్థానిక బుర్రిపాలెం రోడ్డు లోని మహాప్రస్థానంలో మృతునికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లెల వాసు బి పోతురాజు మరియు శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చేతివృత్తులతో మహిళలకు ఆర్థికాభివృద్ధి

### మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సి పాలిటీ ఏప్రిల్30, (ప్రభాతవార్త):** మహిళలు చేతివృత్తులతో స్వయంఉపాధి పొంది ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. గురువారం కొత్తపేట లోగల మహిళా మండలి భవనం మెప్మా కార్యాలయంలో మహిళలకు కాగితపు చేతి సంచుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పాల్గొని, కాగితపు చేతి సంచుల వినియోగం వలన ప్రయోజనాలను మహిళలకు వివరించారు. కాగితపు చేతి సంచులను తయారుచేసి వాటిని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా మహిళలు ఉపాధి పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కాగితపు చేతి సంచులు వాడే విధంగా అవగాహన కల్పించాలని, కాగితపు సంచుల వాడకం వలన ప్లాస్టిక్ కవర్ల వాడకం తగ్గిపోతుందని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, దానినీ నివారించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాగితపు సంచులు తయారు చేసేందుకు ఎక్కువ మందిని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిఎండి ఎం.విజయ కుమారి,పెద్ద సంఖ్యలో మహిళలు,ఆర్పీలు పాల్గొన్నారు.

## సాంఘిక నాటకాల్లో తెనాలి కి ప్రత్యేకస్థానం



**తెనాలి ఏప్రిల్30(ప్రభాతవార్త):** సాంఘిక నాటకరంగంలో, తెనాలి కి ప్రత్యేకస్థానం కలదు.చరిత్ర సృష్టించిన అద్దేపల్లి ఆరాధ్యుల ఆర్ట్స్ మరియు బృందా అవ్యాన్ ఆర్ట్స్ శ్రీ సరస్వతి శిశు మందిర్.తెనాలి నాటక రంగంలొ అద్దేపల్లి ఆరాధ్యుల ఆర్ట్స్ బ్యానర్ చరిత్ర సృష్టించింది.మొట్టమొదటి సారిగా తెనాలి నుండి టీటీడీ వారు శ్రీ వెంకటేశ్వర నాట్య కళా పరిషత్ అనుబంధ సంస్థ ద్వారా ప్రతి యేడు ఘనంగా నిర్వహించు ఖిగరుడఖి నాటక పోటీలలో సాంఘిక నాటికల విభాగంలో తుది పోటీలకు ఖిఎవరుఖి సాంఘిక నాటిక ఎంపికైంది.మే 22న మహతి ఆడిటోరియం ప్రదర్శనకు అవకాశం కల్పించినట్లు గరుడ కమిటీ జాయింట్ సెక్రెటరీ గజేంద్ర తెలియచేసారు,అలాగే బాలల పద్య నాటికలు విభాగంలో ఖివైకుంఠంఖి బాలల పద్య నాటిక కూడా ప్రతిష్ఠాత్మక ఖిగరుడఖిపోటీలకు తెనాలి నుండి ఎంపికైన మొదటి పద్య నాటికగా ఎంపికై తెనాలి బాలల నాటికల విభాగంలొ చరిత్ర సృష్టించింది.ఈ పద్య నాటిక ప్రదర్శన మే 22న మహతి ఆడిటోరియంలొ ప్రదర్శనకు అవకాశం కల్పించారు.

## జలధార..జలహారతి పథకాలను పూర్తి చేయాలి

### డ్వామా ఏపిడి శంకర్

**కొల్లిపర, ఏప్రిల్30, ప్రభాతవార్త:** జలధార..జలహారతి పథకాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డ్వామా ఏపిడి శంకర్ అన్నారు.మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఆయన సమీక్షా సమా వేశం నిర్వహించి వారు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు. .సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జలధార.. జలహారతి క్రింద 34 పనులను గుర్తించటం జరిగిందని చెబుతూ ప్రస్తుతం 29 పనులను ఆమోదించటం జరిగిందని చెప్పారు.ఉపాధిహామీ పథకం ద్వారా ఎక్కువ మంది కూలీలకు పనికల్పించాలన్నారు. మండలంలో రోజుకు 2600 మంది కూలీలకు పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రస్తుతం రోజుకు 1300 మంది కూలీలు మాత్రమే ఉపాధి పనులకు హాజరు అవుతున్నారని చెప్పారు .కొలతలను బట్టి కూలీలకు వేతనం ఇవ్వటం జరుగుతుందన్నారు.



అత్తోటలో తూర్పు చెరువు తవ్వకానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని స్పష్టం చేసారు .సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్, డిప్యూటి ఎంపీడీఓ దానయ్య, పరిపాలనాధికారి కిషోర్ కుమార్,ఏపివో వెంకయ్య,ఫీల్డ్ అసిస్టెంటు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగించుకోవాలి

### -జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్ లక్ష్మణరావు

**కొల్లిపర,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చదువు చెప్పినప్పటికీ తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్ లక్ష్మణరావు అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో జరిగిన వేసవి శిక్షణా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కొల్లిపర మిత్ర మండలి అధ్యక్షుడు బొంతు పోతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగించు కోవాలన్నారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లక్ష్మణరావు కమిటీ సభ్యులతో కలసి బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో రిటైర్డు ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి,డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి,రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఈదా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు

- ❖ పెనుభారం మోపిందని కేబినెట్‌లో ప్రధాని షరీఫ్ ఆందోళన
- ❖ 800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గత రెండేళ్లలో తాము సాధించిన ఆర్థిక పురోగతిపై తీవ్ర ప్రభావం చూపిందని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా దేశ చమురు దిగుమతి బిల్లు 300 మిలియన్ డాలర్ల నుంచి 800 మిలియన్ డాలర్లకు పెరిగిపోయిందని, ఇది ఆర్థిక వ్యవస్థపై పెనుభారం మోపుతోందని కేబినెట్ సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియాలో శాంతిని పునరుద్ధరించి, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలను కేబినెట్‌కు వివరిస్తూ ఏప్రిల్ 11న ఇస్లామాబాద్ వేదికగా అమెరికా,ఇరాన్ ప్రతినిధుల మధ్య ఏకంగా 21 గంటల పాటు మారథాన్ చర్చలు జరిగాయని, ఇది దౌత్యపరంగా ఒక ముఖ్యమైన ముందడుగు అని షెహబాజ్ పేర్కొన్నారు. ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ఉప ప్రధాని ఇషాక్ దార్ వంటి సీనియర్ అధికారుల సమన్వయంతో ఈ చర్చలు విజయవంతమయ్యాయని, దాని ఫలితంగానే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోందని వివరించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి తన బృందంతో పాకిస్థాన్‌లో పర్యటించి, పలు దఫాలు చర్చలు జరిపారని ప్రధాని వెల్లడించారు. తనతో రెండు గంటల పాటు సమావేశమయ్యారని, తమ నాయకత్వంతో సంప్రదించిన తర్వాత సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరఘ్చి హామీ ఇచ్చారని చెప్పారు. అరఘ్చి రష్యా పర్యటనకు ముందు ఫోన్‌లో మాట్లాడానని, ఒమన్‌లో జరిగిన సమావేశాలు సానుకూల దృక్పథంతో జరిగాయని ఆయన చెప్పినట్లు షెహబాజ్ తెలిపారు. త్వరలోనే ఈ వివాదం ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో రెండో విడత చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తోంది. శాంతి పరిష్కారం కోసం ఇరాన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, పలువురు ఉన్నత కమాండర్లు మరణించడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలతో ఈ ఘర్షణ గల్ఫ్ ప్రాంతమంతటా విస్తరించిన విషయం తెలిసిందే.



పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

### ఇరాన్ యుద్ధంకోసం రూ.2.1 లక్షలకోట్లు ఖర్చు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెనుభారాన్ని మోపింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటివరకు 25 బిలియన్ డాలర్లు భారత కరెన్సీలో దాదాపు రూ.2.1 లక్షల కోట్లు ఖర్చయినట్లు పెంటగాన్ బడ్జెట్ చీఫ్ అధికారికంగా ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన అత్యంత సమగ్రమైన అంచనా ఇదే కావడం గమనార్హం. ఇరాన్‌పై జరిపిన దాడుల వల్ల అమెరికా వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణులు, బాంబుల నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వినియోగించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో రక్షణ బడ్జెట్‌పై జరిగిన కీలక సమావేశంలో అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పాల్గొన్నారు. రక్షణ బడ్జెట్‌ను 40 శాతం పెంచడం ద్వారా గతంలో జరిగిన తక్కువ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, యుద్ధంపై ప్రతిపక్ష డెమొక్రాట్లు, కొందరు రిపబ్లికన్ల వ్యాఖ్యలు "ఓటమిని కోరేవిగా" ఉన్నాయని ఆయన విమర్శించారు. చైనాతో ఆధిపత్యం కోసం కాకుండా, ఒక సమతుల్య సంబంధాన్ని కొనసాగించడానికే అమెరికా ప్రయత్నిస్తుందని హెగ్సెత్ స్పష్టం చేశారు. ఇరాన్‌తో యుద్ధంలో సహకరించని మిత్రదేశాలు, ముఖ్యంగా నాటో సభ్య దేశాలు, తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, పోలెండ్ వంటి దేశాలను ఆదర్శవంతమైన మిత్రదేశాలుగా ఆయన కొనియాడారు. గతంలో ఇరాన్ కూడా యుద్ధం వల్ల తమకు రూ. 25 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని, దానికి అమెరికా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేత మా సొంత నిర్ణయమే!

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని ఆయన అన్నారు. కానీ అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికీ తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిలిపివేత వ్యూహాత్మక నిర్ణయమేనని అన్నారు. కానీ సామర్థ్యం లేక నిలిపివేయలేదని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు ఒక ఉదాహరణ అన్నారు. మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని ప్రశంసించారు. సొంత నిబంధనలు, నిర్ణయం ప్రకారమే సరైన సమయంలో దానిని ముగించామని తెలిపారు. ఇది మనం స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అని రాజ్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దానిని కూకటివేళ్లతో పెకలించాలని ఆయన పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనునిత్యం ఉగ్రవాదానికి మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే పాకిస్థాన్‌మాత్రం తీవ్రవాదానికి కేంద్రబిందువు అని రాజ్‌నాథ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్

పర్షియన్‌గల్ఫ్‌లో 2379

## అమెరికా సైనికుల డేటా లీక్..

**హండాలా సైబర్‌గ్రూప్ వాట్సాప్‌లలో సందేశాలు**

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో సంబంధాలున్న ఓ హ్యాకర్ల బృందం అమెరికాకు గట్టి షాక్ ఇచ్చింది. పర్షియన్ గల్ఫ్‌లో మోహరించిన 2,379 మంది అమెరికా మెరైన్స్ వ్యక్తిగత వివరాలను లీక్ చేసినట్లు హండాలా అనే సైబర్ గ్రూప్ ప్రకటించింది. తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో సైనికుల పేర్లు, ఇతర వివరాలను విడుదల చేసినట్లు తెలిపింది. తమ నిఘా సామర్థ్యాలను చాటుకునేందుకే ఈ లీక్‌కు పాల్పడినట్లు హ్యాకర్లు పేర్కొన్నారని అమెరికా పత్రిక ఒకటి వెల్లడించింది. అంతటితో ఆగకుండా ఆ సైనికుల వాట్సాప్‌కు మేం మిమ్మల్ని గమనిస్తున్నాం, మిమ్మల్ని లక్ష్యంగా చేసుకోవచ్చు అంటూ బెదిరింపు సందేశాలు పంపినట్లు ఇరాక్‌కు చెందిన షఫాక్ న్యూస్ రిపోర్ట్ చేసింది. సైనికుల కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి చిరునామాలు, వారి దినచర్యలు, కదలికల సమాచారం తమ వద్ద ఉందని హ్యాకర్ల బృందం హెచ్చరించింది. ఈ ఘటనపై అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ తీవ్రంగా స్పందించింది. సైనికుల వివరాలు బహిర్గతం కావడం భద్రతకు పెను ముప్పు అని భావిస్తూ ఈ సైబర్ దాడిపై ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. డేటా ఎలా చోరీకి గురైందనే దానిపై అధికారులు దృష్టి సారించారు. ఇదే హండాలా గ్రూప్ గత నెలలో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వ్యక్తిగత ఈమెయిల్‌ను హ్యాక్ చేసినట్లు ప్రకటించుకోవడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ సైబర్ దాడి జరగడం ప్రాధాన్యంను సంతరించుకుంది. ఈ ఘటనతో అంతర్జాతీయ ఘర్షణల్లో సైబర్ దాడులు మరింతకీలకంగా పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

### భారత్‌కు క్షమాపణలు చెప్పిన నేపాల్ ఎయిర్‌లైన్స్

**ఖాట్మండు, ఏప్రిల్ 30:** నేపాల్ ఎయిర్‌లైన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వివాదాస్పద మ్యాప్ విషయంలో వెనక్కితగ్గి, భారత్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పింది. జమ్మూకశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపడం వంటి సున్నితమైన అంశంపై తలెత్తిన వివాదాన్ని ఆ సంస్థ సకాలంలో గుర్తించి సరిదిద్దుకుంది. సోషల్ మీడియాలో షేర్‌చేసిన నెట్‌వర్క్ మ్యాప్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు సంబంధించి భౌగోళిక వ్యత్యాసాలు ఉన్నాయని నేపాల్ ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఆ మ్యాప్ తమ దేశ అధికారిక వైఖరికాదని, కేవలం అది ఒక సాంకేతిక పొరపాటు మాత్రమేనని పేర్కొంటూ హృదయపూర్వక క్షమాపణలు కోరింది. భారత్‌తో ఉన్న బలమైన సంబంధాలను గౌరవిస్తామని, ఎవరి మనస్సాపానికైనా చింతిస్తున్నామని తెలిపింది. వివాదం రేగిన వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు తలెత్తకుండా అంతర్గత సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మన దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన జమ్మూకశ్మీర్ విషయంలో జరిగిన ఈ తప్పిదంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు రావడంతో నేపాల్ ఎయిర్‌లైన్స్ వేగంగా స్పందించింది. ఇరు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఇలాంటి పొరపాట్లు దౌత్యపరమైన ఇబ్బందులకు దారితీయకుండా ఉండటానికి వెంటనే క్షమాపణ చెప్పింది.

## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**15 మంది దుర్మరణం... 30 మందికి తీవ్ర గాయాలు**



సంఘటనా స్థలంలో రోదిస్తున్న బాధితుల కుటుంబసభ్యులు,

**థార్, ఏప్రిల్ 30:** మధ్యప్రదేశ్‌లోని ధార్‌జిల్లాలో గత రాత్రి కూలీలతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడటంతో 15 మంది దుర్మరణం చెందారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరో 30మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇండోర్ అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఈ విషాద ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, పనులు ముగించుకుని సుమారు 40 మందికి పైగా కూలీలు ఒక పికప్ వ్యాన్‌లో తమ గ్రామాలకు తిరుగు ప్రయాణమయ్యారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులతో, అతివేగంతో వెళ్తున్న వాహనం చిక్లియా ఫాటా సమీపంలో నియంత్రణ కోల్పోయింది. దీంతో వాహనం పలుమార్లు పల్టీలు కొట్టి, డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ఎస్‌యూవీని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వ్యాన్‌లో ఉన్నవారు దాని కింద నలిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ధార్‌లోని జిల్లా భోజ్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం ఇండోర్‌లోని ఆసుపత్రులకు తరలించారు.

ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ ఘటనపై తిర్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రెవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్షుడిగా పంజాబ్ – హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (పదవీ విరమణపొందిన) అనుపిందర్ సింగ్ గ్రెవాల్‌ను నియమించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సిబ్బంది,శిక్షణ శాఖ(డిఒపిటి) జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, "పంజాబ్ – హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన జస్టిస్ అనుపిందర్‌సింగ్ గ్రెవాల్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్ష పదవికి నియమించాలన్న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నియామకం రూ.80,000 (స్థిర వేతనం) (సవరణకు ముందు) వేతన శ్రేణిలో, పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి ఐదేళ్ల పాటు లేదా ఆయనకు 67 ఏళ్లు నిండే వరకు ఈ రెండింటిలో ఏది ముందుగా సంభవిస్తే అప్పటి వరకు అమలులో ఉంటుంది," అని ఆ ప్రకటన పేర్కొంది. ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా నవంబర్ 1, 2021 నుండి సేవలందించి, ఈ ఏడాది ప్రారంభంలో పదవీ విరమణ చేసిన జస్టిస్ రామలింగం సుధాకర్ స్థానంలో జస్టిస్ గ్రెవాల్ బాధ్యతలు స్వీకరిస్తారు. పంజాబ్‌లోని లూథియానా జిల్లాకు చెందిన ఒక రైతు కుటుంబంలో మార్చి 10, 1964న జన్మించిన జస్టిస్ గ్రెవాల్, ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అక్కడ ఆయన 1985లో చరిత్రలో బిఎ (ఆనర్స్), 1987లో చరిత్రలో ఎంఎ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన ఎల్ఎల్‌బి పట్టా పొందారు. 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఆయన 1992లో పంజాబ్ – హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, పంజాబ్ ప్రభుత్వంలో అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్, డిప్యూటీ అడ్వకేట్ జనరల్, సీనియర్ డిప్యూటీ అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్ వంటి అనేక ముఖ్యమైన న్యాయ పదవులలో పనిచేశారు. జస్టిస్ గ్రెవాల్ నవంబర్ 2009లో పంజాబ్ – హర్యానా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులను వాదించడానికి సీనియర్ ప్యానల్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. బెంచ్‌కు పదోన్నతి పొందే వరకు ఆ పాత్రలో కొనసాగారు. ఆయన సెప్టెంబర్ 25, 2014న పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తరువాత, డిసెంబర్ 2014లో రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ అయ్యి, మే 2016లో అక్కడ శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత, ఆయన తిరిగి పంజాబ్ –హర్యానా హైకోర్టుకు బదిలీ అయ్యారు, అక్కడ అక్టోబర్ 2016లో బాధ్యతలు స్వీకరించారు.



### హెచ్1బి లాటరీతో ఉద్యోగం కోల్పోయిన ఎన్నారై టెక్కీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** అమెరికాలో ఏటా 2 లక్షల డాలర్ల (సుమారు రూ.1.6 కోట్లు) భారీ వేతనం అందుకుంటున్న ఓ ఎన్నారై టెక్కీ హెచ్ 1బీ వీసా లాటరీలో ఎంపిక కాకపోవడంతో ఉద్యోగం కోల్పోయి భారత్‌కు తిరిగి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం రూ.40 లక్షల అప్పుతో ఇక్కడి కఠినమైన ఉద్యోగ మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని సోషల్ మీడియాలో తన ఆవేదనను పంచుకున్నారు. హెచ్ 1బీలో ఎంపిక కాకపోవడంతో భారత్‌కు బలవంతంగా తిరిగి వచ్చాడు. తన వీసా గడువు ముగిసిపోవడం, పనిచేస్తున్న యూఎస్ కంపెనీకి భారత్‌లో కార్యాలయం లేకపోవడంతో బదిలీకి అవకాశం లేక తప్పనిసరి పరిస్థితుల్లో వెనక్కి రాక తప్పలేదని తెలిపారు. ఉన్నట్టుండి భారీ ఆదాయం సున్నాకి పడిపోవడం, స్వదేశానికి తిరిగి రావడం తనను తీవ్ర షాక్‌కు గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడి జాబ్ మార్కెట్ అతిపెద్ద అడ్డంకిగా మారింది. పోటీ చాలా తీవ్రంగా ఉంది. కానీ, నన్ను ఆశ్చర్యపరిచిన విషయం ఇంటర్వ్యూల కఠినత్వం. అమెరికాతో పోలిస్తే ఇక్కడ అడుగుతున్న ప్రశ్నలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని వాపోయారు. రూ.40 లక్షల అప్పు తీర్చాలన్న ఒత్తిడి తన మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తోందని వివరించారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో నెటిజన్లు పలు సలహాలు ఇచ్చారు. అధిక జీతంపై ఆశలు తగ్గించుకుని, ముందు ఏదో ఒక ఉద్యోగంలో చేరడంపై దృష్టి పెట్టండని ఒకరు సూచించారు. మీ అంతర్జాతీయ అనుభవం, 2 లక్షల డాలర్ల జీతం అనే అహాన్ని పక్కనపెట్టండి. ఇప్పుడు రూ.15-20 లక్షల ప్యాకేజీ వచ్చినా అదృష్టమే అని మరో యూజర్ వ్యాఖ్యానించారు. అమెరికా జీతంతో పోల్చుకోవద్దని, భారత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అంచనాలు పెట్టుకోవాలని చాలామంది సలహా ఇచ్చారు.

### ఇరాన్‌పై భూతల దాడిచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు..!

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్నింగ్**

**మాస్కో, ఏప్రిల్ 30:** ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలాచేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. ఇరువురి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా పుతిన్ ఈ హెచ్చరిక చేసినట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 90 నిమిషాల పాటు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన కీలక సమాచారం రష్యాకు చెందిన విదేశీ సలహాదారు యురి ఉషకోవ్ వెల్లడించారు. ట్రంప్, పుతిన్ ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలపై చర్చించారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయడం ప్రమాదకరమని, అలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్‌ను హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ అంశంలో ట్రంప్ సూచనను పుతిన్ స్వాగతించారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ట్రంప్‌తో చెప్పారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా ట్రంప్‌తో పుతిన్ తెలిపారు. ఈ అంశంపై ట్రంప్ కూడా స్పందించారు. పుతిన్‌తో చర్చలు బాగా సాగాయని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడంలో సాయం అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. త్వరలోనే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని ట్రంప్ అన్నారు. త్వరలోనే దీనిపై ఒక సానుకూల ప్రకటన వెలువడే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూడో కాన్పుకు ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే

- తమిళనాడు ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఆదేశం
- మెటర్నిటీ లీవ్స్ విషయంలో వివక్ష చూపకూడదని వ్యాఖ్య



**చెన్నై, ఏప్రిల్ 30:** ఉద్యోగులకు ప్రసూతి ప్రయోజనాలను, ముఖ్యంగా మూడో కాన్పుకు ఇచ్చే సెలవును మంజూరు చేయడంలో ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. షాయీ నిషా దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ, జస్టిస్‌లు ఆర్. సురేష్ కుమార్, ఎన్. సెంథిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఫిబ్రవరి 2, 2026 నుండి ఫిబ్రవరి 1, 2027 వరకు ప్రసూతి సెలవు కోరుతూ పిటిషనర్ దాఖలు చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ విల్లుపురం ప్రధాన జిల్లా జడ్జి మార్చి 27, 2026న జారీ చేసిన ఉత్తర్వులను, ఏప్రిల్ 27, 2026న తిరిగి విధుల్లో చేరమని ఆమెను కోరిన విల్లుపురం మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను ధర్మాసనం రద్దు చేసింది. మార్చి 13, 2026 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను పరిగణనలోకి తీసుకోకుండా, నిషా సమర్పించిన దరఖాస్తును పరిశీలించి, మొదటి, రెండవ గర్భం దాల్చిన మహిళలకు ఇచ్చే ప్రసూతి సెలవుతో సమానంగా ఒక వారంలోగా ప్రసూతి సెలవును మంజూరు చేయాలని ధర్మాసనం జిల్లా జడ్జిని ఆదేశించింది.

## వారి కోసం ఆ చట్టాలను మార్చండి

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం.. బాలిక అబార్షన్ కేసులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మైనర్ బాలికలపై జరిగిన అత్యాచారాల కారణంగా ఏర్పడిన గర్భాలను చట్టబద్ధంగా తొలగించుకోవడానికి ఉన్న కాల పరిమితిని తొలగించేందుకు, వైద్యపరమైన గర్భ విచ్ఛేద చట్టాన్ని (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్) సవరించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం 30 వారాల గర్భంతో ఉన్న 15 ఏళ్ల బాలిక గర్భాన్ని తొలగించాలన్న ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశానికి వ్యతిరేకంగా, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) దాఖలుచేసిన క్యూరేటివ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. గర్భం 24 వారాల గరిష్ట పరిమితిని దాటిందని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈదశలో, మైనర్లపై అత్యాచారాల కేసులలో గరిష్ట పరిమితిని తొలగించేందుకు చట్టాన్ని సవరించాలని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. "మైనర్ బాలికపై అత్యాచారం కారణంగా అవాంఛిత గర్భం దాల్చిన సందర్భాలలో,కాలపరిమితి వర్తించకుండా ఉండేలా దయచేసి మీ చట్టాన్ని సవరించండి," అని సిజెఐ అన్నారు. మైనర్ బాధితురాలు గర్భం దాల్చిన విషయాన్ని గ్రహించి, చట్టబద్ధమైన పరిష్కారాల గురించి తెలుసుకునేలోపే, కాలపరిమితి ముగిసిపోతుందని ధర్మాసనం పేర్కొంది. చాలా మంది బాధితులు ఈ విషయాన్ని బయట పెట్టడానికి వెనుకాడతారని కూడా ధర్మాసనం ఎత్తి చూపింది. అటువంటి పరిస్థితిలో, పరిష్కారాలను నిలిపివేయలేమని తెలిపింది. బాలికలపై అత్యాచారాల కేసులలో విచారణలు వీలైనంత త్వరగా జరిగేలా చట్టాన్ని సవరించాలని సిజెఐ అన్నారు. నేటి విచారణ సందర్భంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను ఉపయోగించి గర్భస్రావానికి అనుమతి ఇచ్చినప్పుడు, చట్టబద్ధమైన పరిమితులు వైద్యులకు మాత్రమే వర్తిస్తాయని, అవి కోర్టుకు వర్తించవని ధర్మాసనం ఏఎస్‌జీకి తెలిపింది. ఎయిమ్స్ అభ్యర్థనను స్వీకరించడానికి కోర్టు నిరాకరించింది. ఆసుపత్రి తన నిర్ణయాన్ని మైనర్‌పై రుద్దలేదని పేర్కొంది. గర్భాన్ని కొనసాగించాలా లేదా తొలగించుకోవాలా అనేది నిర్ణయించుకోవాల్సింది ఆ బాలికేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



### ఇరాన్ అమ్ములపొదిలోకి కొత్త అస్త్రం!

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో అమెరికాకు ఇరాన్ నౌకాదళ కమాండర్, రియర్ అడ్మిరల్ షహ్రామ్ ఇరానీ సరి కొత్త హెచ్చరిక జారీ చేశారు. శత్రువు వెన్నులో వణుకుపుట్టించే ఒక ఆయుధాన్ని టెహ్రాన్ త్వరలో మోహరిస్తుందని, వారికి గుండెపోటు రాదని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన ఆ ఆయుధం వివరాలను వెల్లడించనప్పటికీ, అది యుద్ధభూమిలో పరిస్థితిని ఏకపక్షంగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ అనేక ప్రతీకార చర్యలు చేపట్టిందని, వాటిలో అమెరికా విమానవాహక నౌక అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన పలు క్షిపణి దాడులు కూడా ఉన్నాయని షహ్రామ్ ఇరానీ తెలిపారు. ఈ దాడులు అమెరికా వైమానిక కార్యకలాపాలకు తాత్కాలికంగా అంతరాయం కలిగించాయని వివరించారు. పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ బలగాలు 100కు పైగా విడత దాడులు చేసినట్లు గుర్తు చేశారు. మా కొత్త ఆయుధం అమెరికా గెండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు.

## భూ వివాదాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్

- సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు
- విచారించిన ధర్మాసనం... కేంద్రానికి నోటీసులు
- నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్ కేడర్‌ను ఏర్పాటు చేయాలని, భూ వివాదాలను పరిష్కరించే అధికారులకు కనీస న్యాయ అర్హతలను నిర్దేశించాలని ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) దాఖలైంది. ఈ పిల్‌ను పరిశీలించడానికి సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. అధికారిక న్యాయ విద్య, న్యాయ శిక్షణ లేని రెవెన్యూ, కన్సాలిడేషన్ అధికారులు టైటిల్, వారసత్వం, సంక్రమణ, స్వాధీనం, ఇతర ఆస్తి హక్కులపై తీర్పులు ఇవ్వడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21, 50లను ఉల్లంఘిస్తుందని ఈ పిటిషన్‌లో వాదించారు. విచారణ సందర్భంగా సిజెఐ కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "ఈ అంశం చాలా ఆసక్తికరంగా కూడా ఉంది.

కానీ ఇది శాసనసభ పరిధిలోకి వస్తుందని వారు అంటారు" అని వ్యాఖ్యానించింది. స్వయంగా హాజరైన ఉపాధ్యాయ్, ఈ సమస్య జిల్లాల వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో వ్యాజ్యదారులు లేవనెత్తిన అత్యంత తీవ్రమైన ఆందోళనలలో ఒకటిగా మారిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. "అవును, నేను ప్రతి వారం 2-3 జిల్లాలకు వెళ్తాను. చాలా అభ్యర్థనలు ఈ విషయానికి సంబంధించినవే. ఏ దస్తావేజు చెల్లుబాటు అవుతుందో నిర్ధారించడానికి ఒక చక్‌బందీ అధికారి (ఏకీకరణ అధికారి) వద్ద 40 ఏళ్లుగా ఒక కేసు పెండింగ్‌లో ఉంది. ఇది అధికారాల విభజనను ప్రభావితం చేస్తుంది" అని ఆయన అన్నారు. లేవనెత్తిన సమస్యలు చాలా వరకు శాసనపరమైనపరిధిలోకి రావచ్చని వ్యాఖ్యానిస్తూనే,సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "నాలుగు వారాల్లోగా తిరిగి సమాధానం ఇవ్వవలసిన నోటీసు జారీ చేయండి," అని ఆదేశించింది.

పిటిషన్ ప్రకారం, భారతదేశంలో దాదాపు 66 శాతం సివిల్ వ్యాజ్యాలు భూమి, ఆస్తి వివాదాలకు సంబంధించినవే, కానీ అటువంటి విషయాలు తరచుగా అధికారిక న్యాయ శిక్షణ లేని కార్యనిర్వాహక అధికారులచే మొదటి దశలోనే నిర్ణయించబడుతున్నాయి, దీని ఫలితంగా అస్థిరమైన, ఆలస్యమైన, చట్టపరంగా లోపభూయిష్టమైన నిర్ణయాలు వెలువడుతున్నాయి.

# భక్తిశ్రద్ధలతో నరసింహుని జయంతి

**నరసరావుపేట టౌన్,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** నరసరావుపేట, కోటబజారు పులుపులవారి వీధిలో వేంచేసినటువంటి వీరాంజనేయ సహిత యోగానందలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో నరసింహస్వామి జయంతి కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో



పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో నూతనంగా స్వామివారికి నిర్మిస్తున్న రాతిదేవాలయానికి పలువురు దాతలు విరాళం అందజేశారు.శివకుమార్ లక్ష్మి దంపతులు రూ .2,51,005/ లు అందించారు.చలువాది బ్రహ్మయ్య సౌభాగ్యమ్మ దంపతులురూ.2,00,116/ అందించారు. చీమకుర్తి నరసింహారావు రాజేశ్వరి ల జ్ఞాపకార్థం శ్రీనివాసరావు రాధికలురూ.51,116/లు,కందకట్ల వెంకట కోటయ్య వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం వెంకటకృష్ణారావుసుభద్రాదేవిరూ.51,116/లు,యక్కల వెంకటేశ్వర్లు సుజాత రూ..25,116/లు,ఆతుకూరి లక్ష్మీనారా యణ వాసవి రూ .51,116/లు, కాసా శ్రీనివాసరావు (వాసు) పుష్పావతి రూ .25 116/లు, సీతారామయ్య దుర్గా మల్లేశ్వరి లు రూ .25116/లు, పందరి శ్రీనివాసరావు శ్రీదేవి రూ .25,116/లు,దోగిపర్తి సాంబశివరావు లక్ష్మి సునీత దంపతులురూ.25116/లు,కాకుమాను హనుమాయమ్మ రూ.11,116/లు,శ్రీరామ్ సత్యనారాయణరూ.11,116/లు,వేములపాటి బాజీ బాబు భ్రీ.11,116/లు,కాసా మహిపతి ఆంజనేయులురూ.11,116/లు,తవ్వా సుబ్బారావు జ్ఞాపకార్థం భార్య నాగరత్నమ్మ, కుమారుడు శ్రీనివాసరావు గారు రూ.25,116/లు,పూల రామకోటేశ్వరరావు ధర్మపత్ని వెంకట నరసమ్మ రూ.25,116/లు విరాళాలు అందజేశారు. దేవస్థాన కమిటీకి అందజేయడం జరిగినది. వారి కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని దేవస్థాన కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమాకృష్ణ,శ్రీనివాసరావు,కోవూరు శివ శీను బాబు, జి.మురళి,ఏసిరెడ్డి సుబ్బారెడ్డి,ఆర్ వెంకటేశ్వర్రావు లు కోరుకున్నారు.

# ప్రకృతి సాగుతో రాబోయే ఎన్నినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చు

### -మండల వ్యవసాయ అధికారి వెంకట నరసయ్య

**రాజుపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని రాజుపాలెం రైతు సేవ కేంద్రంలో జాతీయ నేషనల్ మిషన్ ఆన్ నేచరల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయం శాఖల సిబ్బందికి రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెండురోజుల కార్యక్రమంలో భాగంగా మండల



వ్యవసాయ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం కింద రాజుపాలెం మండలంలో 4 గ్రామాలను ప్రకృతి వ్యవసాయ గ్రామాలలో తీసుకోవడం జరిగింది. రాజుపాలెం ఏపీఎం శివకుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమిలో కార్బన్ శాతం పెరిగి, నీటి నిల్వ సామర్థం గణనీయంగా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పీఎండీఎస్ వినియోగం ద్వారా పంటలకు చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి లభిస్తుందని, ప్రధాన పంటకు అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రకృతి వ్యవసాయం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ ఉపకరణాలు తయారు చేసుకోలేని రైతుల కోసం గ్రామాల్లో బయో రిసోర్స్ సెంటర్లు (బీఆర్సీ) రైతులకు కావలసిన ఇన్పుట్స్ ఘనజీవామృతం, నీమాస్త్రం, కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం, అగ్నిస్త్రం, దశపరిని కషాయం పలు కషాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, కషాయాలు, ద్రావణాలు అందుబాటులో ఉంటాయని, ప్రతి రైతు తన భూమిలో కనీసం కొంత భాగమైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాల రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకులు సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రధానమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలు గురించి వివరించారు. అదేవిధంగా వరి, పత్తి, మిరప, పంటలకు సంబంధించిన పురుగులు, తెగుళ్ల నివారణకు, పలు కషాయాల గురించి తెలియపరచడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రధాన పంటతో పాటు పలుపంటల విధానంతో పంటలు పండించడం ద్వారా రైతుకు అదనపు ఆదాయం వస్తుందని, రసాయనాలు వీడి కషాయాలు వాడటం వలన ఖర్చు తగ్గి, రైతుకు అధిక లాభం చేకూరుతుందని తెలిపారు. ప్రధానంగా 365 రోజులు భూమి పచ్చగా ఉండే విధంగా సిబ్బంది చూడాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న భూముల్లో 31 రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి పొలంలో చల్లాలని తెలిపారు. విత్తన గుళికలు తయారు చేసే విధానాన్ని లైవ్ డెమోలో సిబ్బందికి తయారుచేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రాజుపాలెం మండలం ఎఫ్ఎమ్టీలు జ్యోతి, రమణయ్య, మల్లికార్జునరావు, గ్రామ వ్యవసాయ, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి మార్కులు సాధించిన ఉప్పలపాడు పాఠశాల విద్యార్థినిలు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన విద్యార్థిని అడుసుమల్లి మహాలక్ష్మి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 590 మార్కులు సాధించిందని స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. సుందరరావు గురువారం తెలిపారు. 590 మార్కులుతో అడుసుమల్లి మహాలక్ష్మి పల్నాడు జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత మార్కులు సాధించిన వారిలో 3వ స్థానంలో నిలిచిందన్నారు. పాఠశాలకు చెందిన వి. నాగ శ్రీజ 581, ఏం. సాయి మణి పూజిత 564, టి. చంద్రశేఖర్ 551 తో పాటు 18 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించాలని తెలిపారు. 10వ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల 100కు 100 ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లా స్థైల్ మూడవ ర్యాంకులు సాధించిన మహాలక్ష్మి గతంలో జిల్లా రాష్ట్రస్థాయిలో పలు వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీలలో ప్రధాన స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె. రామారావు, ఉప విద్యాశాఖ అధికారి షేక్. సుభాని, పాఠశాల ఉపాధ్యాయులు ఏపీ. మధుకుమార్, కెవి. సుబ్బారెడ్డి, నాగప్రసాద్, ఎన్. నాగేశ్వరరావు, సిహెచ్. కోటేశ్వరరావు, పి. మస్తాన్వలి ఖాన్, ఎన్. రాజ్యలక్ష్మి, ఎం. బేగం. ఎం. కృష్ణ, జి. సుధాకర్ రెడ్డి, పి. వెంకటాచార్యులు పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# మే 10న పేద ముస్లిం పిల్లల ఉచిత సామూహిక ఖత్నా మహోత్సవం

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :: నరసరావుపేట ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 10 వ తారీఖున నరసరావుపేట షాదీఖానాలో పేద ముస్లింల ఉచిత సామూహిక ఖత్నా మహోత్సవం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం నరసరావుపేట లోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు తెలియజేశారు. ఈ ఖత్నా మహోత్సవములో ఎన్రోల్మెంట్ చేసిన వారికి ఉచితంగా ఖత్నాతో పాటు మెడికల్ కిట్టు, గోధుమ పిండి, నెయ్యి, బెల్లం, మినప గుళ్ళు, గోధుమ రవ్వతో కూడిన కిట్ ను అందజేస్తూ ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా చూస్తామని తెలిపారు.మరిన్ని వివరాలకు మరియు ఎన్రోల్మెంట్ చేయదలచిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ వివరాలు, ఆధార్ నెంబరు, అడ్రస్సు తీసుకురావాలని చెప్పారు. మరిన్ని వివరాలకు షేక్. బడే బాబు 9399907039, షేక్. మొహమ్మద్ రఫీ 9885647235. లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్. మీరావలి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాసరయ్య కుటుంబానికి కూటమి అండగా ఉంటుంది : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో కాంట్రాక్టు ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న చిరుమామిళ్ల నాసరయ్య కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 2 లక్షలు నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ మూడు నెలల క్రితం కోటప్పకొండ దేవస్థానంలోని లడ్డుపోర్ట్ లో విధులు నిర్వహించే నాసరయ్య గుండెపోటుతో చనిపోవడం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఉద్దేశంతో దేవస్థానం ఈవో మరియు ఛైర్మన్ మరియు ఉద్యోగులు అందరి సమిష్టి కృషితో ప్రభుత్వానికి విన్నవించిన నేపథ్యంలో వారు రెండు లక్షల రూపాయలు నగదు మరియు వారి భార్యకు ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మరో రెండు నెలల్లో ఆమె విధుల్లో జాయిన్ అయ్యేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. దీని మీద కొంతమంది కావాలని రాజకీయం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. నాసరయ్య కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, ఈవో చంద్రశేఖర్, టిడిపి నాయకులు కపలవాయి విజయకుమార్ చేతుల మీదగా నాసరయ్య సతీమణికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.

# పేట రూరల్ పరిధిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

**చిలకలూరిపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఎస్ఐ జి. అనిల్ కుమార్ తమ సిబ్బందితో కలిసి



మెరుపు దాడులు నిర్వహించారు. పసుమర్రు గ్రామ పరిధిలోని గొర్రెల మండి రోడ్డు వద్ద పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి ..2,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, మానుకొండవారిపాలెం పొలాల్లో పేకాటాడుతున్న మరో ఆరుగురిని పట్టుకుని, వారి వద్ద నుండి ..3,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేశామని, మండల పరిధిలో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# టెన్త్‌లో 595 మార్కులు సాధించిన షేక్ సుహానా అసిఫా

చిలకలూరిపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 595 సాధించి చిలకలూరిపేట పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న షేక్. సుహానా అసిఫాకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.అలాగే మంచి క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పెదనందిపాడురోడ్డులో గల వికాస్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# 10లో రాణించిన కస్తూర్బా బాలికలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కెజిబివి) లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 31మందికి 30మంది బాలికలు పరీక్షల్లో ఘంటా మోగించారు. 97శాతంగాను కెజిబివి ఫస్ట్ పి.ఆదర్శ శ్రావ్య 527, డి.సంజన 526 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. ఈ బాలికల తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో ఈ ఇద్దరు బాలికలు ఈ పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించి కెజిబివిలో ఫస్ట్ సెకండ్‌గా రాణించడం పట్ల బాలికల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ విజయ సుందరిని సిబ్బందిని ప్రశంసించారు.



# సైకం వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల..

ముప్పాళ్ల ఏప్రిల్ 30 ప్రభాత వార్త: ముప్పాళ్ళ మండలం కుందురు వారి పాలెం గ్రామం మాజీ సర్పంచ్ సైకం వెంకటప్ప రెడ్డి కుమార్తె గిరిజ గారి వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

**డాక్టర్ గజ్జల సుధీర భార్గవ రెడ్డి ..**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో స్కూల్ రెడీనెస్ మేళ

**కంచికచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని మున్నలూరు, చెవిటికల్లు, కునికినపాడు గ్రామాలలో గురువారం అంగన్వాడి స్కూల్ రెడీనెస్ మేళ




ఐసిడిఎస్ ప్రాజెక్టు నందిగామ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశానుసారం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారుల ప్రతిభను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడంతో పాటు వారి వయసుకు తగిన ఎత్తు, బరువు ఉన్నారా లేదా వాళ్లు ఏ గ్రేడ్‌లో ఉన్నారనేది తల్లిదండ్రులకు వివరించారు. అంగన్వాడి కేంద్రంలో తయారు చేసిన ప్రీ స్కూల్ హెల్డ్ మేడ్ మెటీరియల్ ప్రదర్శించారు. పిల్లాల్లో వివిధ అభివృద్ధి అంశాలను అంచనా వేయడానికి ఉపయోగించినట్లు రిపోర్టు కూడా తల్లిదండ్రులకు చూపించారు. ఆహ్లాదకరమూన వాతావరణంలో ఆటపాటల ద్వారా ఎలాంటి ఒత్తిళ్ల చిన్నారుల దరి చేరకుండా అంగన్వాడి కేంద్రాలకు రావడానికి చిన్నారులు ఆసక్తిని కనపరిచేలా అంగన్వాడి కార్యకర్త, ఆయాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూపర్వైజర్ షేక్ కరీమా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవదేవుడను దర్శించుకున్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**ముప్పాళ్ళ ఏప్రిల్ 30 ప్రభాత వార్త:** ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో శివాలయం ప్రతిష్ట కార్యక్రమంలో



పాల్గొని ఆ దేవదేవుడకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదముల స్వీకరించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

**డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి..**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కొత్తచంద్రగూడెం విద్యార్థుల విశిష్ట ఫలితాలు

**మైలవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) కొత్తచంద్రగూడెం ఈ సంవత్సరం పదవ తరగతి (ఎస్ఎస్సి) పరీక్షల్లో విశిష్ట ఫలితాలు సాధించింది. మొత్తం 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణత సాధించి 95.45 శాతం ఫలితంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. పాఠశాల టాపర్‌గా చిట్టూరి శైలజ 543 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా ఉండ్రకుంట సోమి ధాత్రిక 522 మార్కులతో ద్వితీయ స్థానం షేక్ ఈశ్వర్ 510 మార్కులతో తృతీయ స్థానం పొందారు. 500కు పైగా మార్కులు సాధించిన వారిలో చిట్టూరి శైలజ (543), ఉండ్రకుంట సోమి ధాత్రిక (522), షేక్ ఈశ్వర్ (510), షేక్ రేష్మా (506) ఉన్నారు. సబ్జెక్టుల వారీగా తెలుగు సబ్జెక్టులో చిట్టూరి శైలజ, షేక్ రేష్మా, తాత లక్ష్మి వెంకటేశ్వరి, ఉండ్రకుంట సోమి ధాత్రికలు 98 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. హిందీలో షేక్ రేష్మా 95 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఇంగ్లీషులో ఉండ్రకుంట సోమి ధాత్రిక 85 మార్కులతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. గణితంలో చిట్టూరి శైలజ 99 మార్కులతో అగ్రస్థానం సాధించగా, సైన్స్‌లో 86 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 96 మార్కులతో కూడా ఆమె ముందంజలో నిలిచింది.తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితము, సాంఘిక శాస్త్రాలలో ఎటువంటి ఫెయిల్యూర్స్ లేకపోవడం విశేషం. మొత్తం ఫలితాల్లో బాలికలు బాలుర కంటే మెరుగైన ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శివపార్వతి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల విజయదుందుబి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో చిలకలూరిపేట పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ (ఖిజులీదిజులీ) ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని చాటారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు.సిహెచ్. యుక్తి: 580 మార్కులతో స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. కె. శ్రీ శారదా వేదాద్రి: 564 మార్కులు సాధించింది. టి. శరణ్య పద్మావతి: 563 మార్కులు సాధించి మెరిసింది.

**ఘనంగా అభినందన సభ..**

ఈ ఘన విజయం సందర్భంగా పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యా సంఘం ప్రెసిడెంట్ తేళ్ల సుబ్బారావు,సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల బోధన, మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘనవిజయం సాధ్యమైంది. రాబోయే రోజుల్లో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. యాజమాన్యం,ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ స్కూల్ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు మరియు ప్రతిభకు బాటలు వేసిన ఉపాధ్యాయ బృందానికి మేనేజ్మెంట్ శుభాకాంక్షలు తెలియజేసింది.పాఠశాల సాధించిన ఈ విజయంతో పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



# ఆంధ్ర సీతక్కకు వరల్డ్ రికార్డ్ పురస్కారం

**మైలవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మానవ హక్కుల పరిరక్షణ కోసం అంతర్జాతీయ స్థాయిలోఅరుదైన గుర్తింపుదక్కింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం గణపవరంకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి వరల్డ్ రికార్డ్ హోల్డర్‌గా ఎంపికై బుధవారం బెంగళూరులో జరిగిన ప్రతిష్టాత్మక వేడుకలో పురస్కారాన్నందుకున్నారు.గత కొన్నేళ్లుగా మానవ హక్కుల ఉల్లంఘనలపై అలుపెరుగని పోరాటం చేస్తూ సామాన్యులకు అండగా నిలుస్తున్న ఆమె సేవలను అమెరికన్ విజ్‌డమ్ పీస్ అకాడమీ అమెరికన్ విజ్‌డమ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలు గుర్తించి బెంగుళూరులో జరిగిన అంతర్జాతీయ స్థాయి సదస్సులో అధికారికంగా వరల్డ్ సర్టిఫికేట్ బంగారు పతకాన్ని బహూకరించారు.ఆ క్రమంలో డాక్టర్ జ్ఞాన సుందరి మాట్లాడుతూ ఎదురుదెబ్బలు తగిలినా వెనకడుగు వేయకుండా పేదల పక్షాన నిలబడటమే నా లక్ష్యం. ఈ అంతర్జాతీయ గౌరవం నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని డా.జ్ఞాన సుందరి పేర్కొన్నారు. జిల్లా ప్రజలు మన ప్రాంతానికి చెందిన మహిళకు అంతర్జాతీయ స్థాయిలో ఈ స్థాయి గౌరవం



లభించడం పట్ల ఎన్టీఆర్ జిల్లావాసులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చారిత్రాత్మక ఫలితాలను సాధించిన ఈతరం పాఠశాల విద్యార్థులు

### - పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల హవా -ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేసిన డైరెక్టర్లు

### - 500 మార్కులతో 26 మంది విద్యార్థులు

నాదెండ్ల (చిలకలూరిపేట), ఏప్రిల్ 30, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హై స్కూల్ విద్యార్థులు నేడు విడుదలైన పదోతరగతి ఫలితాల్లో కనీ విని ఎరుగని రీతిలో ఉత్తమ ఫలితాలను సాధించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని యన్నం లక్ష్మి లోహిత (చందవరం) 585/600 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) లు తెలిపారు. షేక్ తస్లీమా 571/600 (గొరిజవోలు) ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. ఈతరం పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందులో 26 మంది విద్యార్థులు 500/600 మార్కులు, ఆ పైన సాధించినట్లు వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఈతరం పాఠశాల గత నెలలో 30 వసంతాలు పూర్తి చేసుకుని, ఘనంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# టెన్త్‌లో మండల టాపర్‌గా అనూష..

### అభినందనలు తెలిపిన టిడిపి నేతలు గడ్డికృష్ణారెడ్డి రోజారాణి

**ఎ కొండూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం స్వర్గీయ గుంటక లక్ష్మారెడ్డి జిల్లా పరిషత్ మైస్కూల్ విద్యార్థిని మోటూరి అనూష పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాణించిన అనూష 600కి 581మార్కులు సాధించి మండల పస్ట్‌గా మోత మ్రోగించింది. రామచంద్రాపురం గ్రామానికి చెందిన అనూష మధ్య తరగతి కుటుంబంలో జన్మించినా చదువు పట్ల ప్రత్యేక ఇష్టంతో చదివి మండలంలో టాపర్‌గా రాణించడం పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ మండల టిడిపి మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు అనూషను ప్రత్యేకంగా అభినందించారు. మండలంలో పదిలో ఈ విధమైన ఫలితాలు సాధించడం పట్ల మండల విద్యశాఖాధికారి ఎం.రాజశేఖర్ హైస్కూళ్ల హెచ్ఎంలను సిబ్బందిని ప్రశంసించారు.



MN 11PAGE-GNTv:MN 11PAGE-GNTv 01/01/2001 11:03 Page 1



# 2వ సారి సత్తా చాటిన పీఎం శ్రీ జడ్పీ పాఠశాల విద్యార్థులు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిన్న ప్రకటించిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ముట్లూరు పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో రెండవసారి సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెనాలి జోష్ మేరి తెలిపారు. గురువారం పాఠశాల కార్యాలయంలో వార్త ప్రతినిధితో పదోతరగతి ఫలితాలపై



వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2025 26 విద్యాసంవత్సరానికి సంబంధించి మా పాఠశాల నుండి 36 మంది బాలురు, 36 మంది బాలికలు మొత్తం 72 మంది విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. వీరిలో 29 మంది బాలురు, 33 మంది బాలికలు, మొత్తం 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వివరించారు. మొత్తం 86శాతం ఉత్తీర్ణత పొందినట్లు పేర్కొన్నారు. మా పాఠశాలకు చెందిన గడ్డం పావని దుర్గ 581 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా, టి.జ్ఞాన దీపిక 572 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. వీరితో పాటు 11మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన తోటకూర జ్ఞాన దీపిక తండ్రి కరోనా సమయంలో మృతి చెందడంతో విద్యార్థిని తల్లి కాయకష్టం చేస్తూ తమ కుమార్తెను చదివించుతున్నట్లు తెలిపారు. తల్లి కష్టాన్ని గుర్తించిన జ్ఞాన దీపిక కష్టపడి చదివి మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన గడ్డం పావని దుర్గ తల్లిదండ్రులు కూడా వ్యవసాయ పనులు చేస్తూ తమ కుమార్తెను చదివిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి, చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు వివరించారు. తమ కుమార్తెలకు ట్రిబుల్ ఐటీలో సీటు వస్తే చదువుకోవాలని ఆశపడుతున్నారని తెలిపారు. చదువుకోవాలనే మనసుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విజయాలు సాధించగలమని వారు నిరూపించారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని వారు తెలిపారు. మండల స్థాయిలో మా పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినీలకు స్వీట్లు తినిపించి అభినందించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో నిలిచిన విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కాల్వ శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, తులువ నాగ ప్రసన్న, బాలశౌరి, కె.శ్రీనివాసరావు, అచ్యుతరావు(అచ్చారావు), శ్రీదేవి, ఆండాలు, నిర్మల, రమేష్, కృష్ణకుమారి, నాగేశ్వరరావు, విజయ, జ్యోతి, విజయ జ్యోతి, రమాదేవి, పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సభ్యులు, గ్రామస్తులు, తదితర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 83వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు

### -హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామివారి 83వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయని హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ తెలిపారు. 11వ తేదీన ఉదయం విఘ్నేశ్వరపూ, పుణ్యాహవాచనము, దీక్షాధారణ, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి రోజు నిత్యవిధితోపాటు పలు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ లలితా,విష్ణు సహస్రనామ పారాయణలు జరుగుతాయన్నారు. 12వ తేదీ హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం 6.30గంటలకు నిత్య అనుష్టానములు, అభిషేకాలు, విశేషార్చనలు జరుగుతాయన్నారు. రాత్రికి ఎదురుకోలోత్సవం, కళ్యాణోత్సవం జరుగుతాయన్నారు. 13వ తేదీన ఉదయం 5గంటలకు 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రి 6గంటలకు కళ్యాణ మూర్తులకు గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం సాయంత్రం 7గంటలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని వల్లూరు శ్రీనివాసశర్మ కోరారు.



## ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్‌తో ల్యాబ్‌ల నాణ్యతకు అంతర్జాతీయ గుర్తింపు

### -విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ అవగాహనా సదస్సు

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** విద్యాసంస్థల్లోని ల్యాబ్‌లకు ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని బెంగళూరుకు చెందిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిపుణుడు డాక్టర్ పుల్లారెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ పరిధిలోని సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాట్లాడిన డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ పొందడానికి ల్యాబ్‌లు ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు, ప్రామాణికత పరీక్షా విధానాలు, సమగ్ర రికార్డుల నిర్వహణ, సాంకేతిక ప్రమాణాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి పద్మావతీదేవికు సన్మానం

### -ఎంపీపీ పద్మావతి

**కొల్లిపర,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులు ప్రజల మన్ననలు పొందుతారని అటువంటి వారిలో పద్మావతిదేవి ఒకరని ఎంపీపీ భీమవరపు పద్మావతి



కొనియాడారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ చేస్తున్న వల్లభాపురం పంచాయతీ కార్యదర్శి ఎం.పద్మావతీదేవి సన్మాన సభ సరిగింది.ఒన్చార్జి ఎంపీడీవో భార్గవ్ అద్యక్షతన జరిగిన సభలో పద్మావతి మాట్లాడుతూ పద్మావతీదేవి నీతి..నిజాయతీలతో పనిచేసి ఒక వైపు అధికారులు..మరో వైపు ప్రజల మన్ననలు పొందారన్నారు. అనంతరం పద్మావతీదేవిని ఎంపీపీ పద్మావతి,వివిధ శాఖాధికారులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పరిపాలనాధికారులు కిషోర్‌కుమార్, చంద్రమోహన్,డిప్యూటి ఎంపీడీవో దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రథోత్సవం

### -భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వినతి

### -అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ

పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 1వ తేదీన సాయంత్రం 4గంటలకు రథోత్సవం జరుగుతుందని దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ తెలిపారు. సాయంత్రం ప్రారంభమయ్యే రథోత్సవానికికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పద్దె ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. రథోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రథోత్సవం ప్రశాంతంగా జరిగేందుకు భక్తులందరూ సహకరించాలని ఆమె కోరారు.

## విజయ ఢంకా మోగించిన సరోజినీ విద్యాలయ విద్యార్థులు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట గ్రామంలో చుక్కపల్లి భూలక్ష్మి ఆధ్వర్యంలో నడిచే సరోజినీ విద్యాలయం విద్యార్థులు 20252026 విద్యా సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో విజయ ఢంకా మోగించారు.






ఈ సందర్భంగా డైరెక్టర్ భూలక్ష్మి మాట్లాడుతు.. మా విద్యా సంస్థలోని విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మా సంస్థ నుండి 10మంది బాలురు, 7 బాలికలు మొత్తం 17 మంది పదో తరగతి పరీక్షలకు హాజరవ్వగా అందులో బాలబాలికలందరూ ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. 500 మార్కులకు పైన 11మందికి వచ్చాయన్నారు. తమ విద్యా సంస్థలో చదవిన కుర్రా జయ శివనాగిని 573 మార్కులతో స్కూల్ టాపర్ గా, కటారి ప్రవీణ్ కుమార్, కూరపాటి దివ్య 572 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, సర్వేపల్లి రాధాకృష్ణ 551 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని వెల్లడించారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని, తాము పడ్డకష్టం తమ పిల్లలకు రాకూడదనే భావనతో తల్లిదండ్రులు మండలంలోని పుల్లడిగుంట గ్రామంలో ఉన్న సరోజినీ విద్యాలయంలో చేర్పించారని చెప్పారు. వారి శ్రమను గుర్తించి తమ విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయులందరు వారికి మంచి శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థలో విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, చెస్ వంటి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా సరోజిని విద్యాలయ ఆవరణలో అభినందన సభ ఏర్పాటుచేసి నలుగురు విద్యార్థులతో పాటు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వివేక విద్యార్థులు

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ప్రభుత్వం గురువారం ప్రకటించిన పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో పట్టణంలోని వివేకా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించినట్లు వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్ తెలిపారు. యలవర్తి సిరి చందన, షేక్ క్రమాన్ అక్మాల్ ఇరువురు 592మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో




నిలిచారన్నారు. మొత్తం 187మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 97శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా ప్రతి ఇద్దరిలో ఒకరు 500పైగా మార్కులు సాధించారన్నారు. ప్రతి సబ్జెక్టులోనూ నూటికి నూరు మార్కులు సాధించారన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీలు సుబ్బారావు, సాంబశివరావు, దిల్షాద్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ 1, 2 సత్యనారాయణమూర్తి, నిర్మల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి పదో తరగతి ఫలితాలను ఎంఈఓలు వివరించారు. మండల వ్యాప్తంగా ఎనిమిది జడ్పీ ఉన్నత పాఠశాలలు,ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల నుండి 303 మంది పరీక్షలు రాయగా 268 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 35 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 88 శాతం ఉత్తీర్ణత వచ్చిందని వివరించారు. మండల స్థాయిలో ముట్లూరు







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జి. పావని దుర్గ 581మార్కులతో మొదటి, టి.జ్ఞాన దీపిక, కొర్నె పాడు, గారపాడు జడ్పీ పాఠశాలల నుండి బి.హారిక, ఎస్.కె.నజీమా బేగం 572 మార్కులతో రెండవ స్థానం, పల్లపాడు జడ్పీ పాఠశాల నుండి కె.సాయి నరసింహా 571 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారని తెలియజేశారు. అన్ని పాఠశాలల్లోని మిగతా విద్యార్థులు కూడా ఉత్తమమైన మరియు అత్యుత్తమమైన మార్కులు సాధించారన్నారు. అన్ని పాఠశాలల నుండి 145 మంది బాలురు, 178 మంది బాలికలు పది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 120 మంది బాలురు, 148 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 63 మంది ఉన్నారని వివరించారు. 2025 26 విద్యా సంవత్సరమునకు సంబంధించి మండలంలో ఉన్న ఎనిమిది జడ్పీ ఉన్నత పాఠశాలలలో ఒక్క పాఠశాల కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించలేదని వెల్లడించారు. 202425, 202526 విద్యా సంవత్సరాలకు సంబంధించి ముట్లూరు పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిందని ఉద్ఘాటించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదోతరగతిలో సత్తాచాటిన కొల్లిపర మండల విద్యార్థులు

**కొల్లిపర,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాలలో మండలంలో 80.68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ఝాన్సిలత స్పష్టం చేసారు.గురువారం స్థానిక విద్యాభవనంలో జరిగిన సమావేశంలో ఆమె





మాట్లాడుతూ 264 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 214 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.మండలంలోని అత్తోట హైస్కూల్‌కు చెందిన కె.అనూషకు 589 మార్కులు సాధించగా మున్నంగి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన కె.యమునశ్రీకు 585 మార్కులు వచ్చాయి.అత్తోట హైస్కూల్‌కు చెందిన హెబ్సిబాకు 582 మార్కులు సాధించి మండలంలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచారన్నారు.

## పద కవితా పితామహా శ్రీతాళ్ళపాక అన్నమాచార్య 618వ జయంతి మహోత్సవం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో పద కవితా పితామహుడు శ్రీతాళ్ళపాక అన్నమయ్య 618వ జయంతి మహోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 2వ తేది సాయంత్రం కార్యక్రమాలను ఎంబికే ప్రభుత్వ సంగీత మరియు నృత్య పాఠశాల విద్యార్థులచే నాదస్వరంతో శుభారంభం,పూజా కార్యక్రమం అనంతరం 200మంది స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తనల మహా గోష్టి గానం విశేషంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.లలిత సంగీత విశారద డాక్టర్ రామాచారి కొమండూరి కి ప్రత్యేక, విశిష్ట అతిథులచే ఘన సన్మానం,వెను వెంటనే డాక్టర్ రామాచారి కొమండూరి మరియు వారి బృందం చే అన్నమయ్య సంకీర్తన గానం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో పుర ప్రముఖులు,రాజకీయ నాయకులు,వ్యాపార వేత్తలు కళాకారులు పాల్గొంటారని ఆందరూ ఆహ్వానితులేనని కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో సంస్థ కార్యవర్గం పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల్లో శ్రీ వేద విజయ ఢంకా

**పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వేద హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అగ్రగామిగా నిలిచారని డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. పరీక్షకు 84మంది విద్యార్థులకు



హాజరుకాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జీ.టీనా 594మార్కులు సాధించినట్లు చెప్పారు. ఎం.లోహిత, పి.అనుదీప్ 592, మార్కులతో ద్వితీయస్థానంలో నిలిచారన్నారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో పెదనందిపాడు మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**పెదనందిపాడు, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది 183 మంది పరీక్షలు వ్రాయగా. 165 మంది పాసై. 90. 16 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి1. సిహెచ్ రమేష్ బాబు. మండల విద్యాశాఖ అధికారి 2. పోపూరి జాకప్ లు గురువారం పేర్కొన్నారు.





మండలంలో ప్రథమ ర్యాంకు గోగులమూడి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని పఠాన్ మహి ఆఫ్రిన్. 592 మార్కులు పొంది మండలంలో ప్రథమ ర్యాంకు సాధించింది. పాలపర్రు ఎస్ ఎన్ గవర్నమెంట్ హై స్కూలు విద్యార్థిని ఎస్. ఫజిల్ తబ్సమ్ 590 మార్కులు సాధించి ద్వితీయ ర్యాంకు సాధించగా. ఏ బి పాలెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి కే రూప 589 మార్కులు సాధించి తృతీయ ర్యాంకు పొందినది.ఈ సందర్భంగా మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులను అందరిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయు లను. ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి

**పెదనందిపాడు ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :** జ్వరంతో ఆసుపత్రి వచ్చే వారికి మలేరియా ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కొరకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించి ఫలితం వెంటనే వారికి తెలియజేసి సత్వరమే చికిత్సలు పొందునట్లు ఆస్పత్రి సిబ్బంది కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి టిఎంకె సుబ్బా రాయ్నున అన్నారు. గురువారం



పెదనందిపాడు పీహెచ్ సి ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.లాబొరేటరీ ని సందర్శించి రికార్డ్స్ పరిశీలించారు.మండలం లోని కట్రపాడు, నాగులపాడు, ఉప్పలపాడు, కొప్పర్రు మరియు వరగాని గ్రామాల్లో ఉన్న బోధకాలు వ్యాధి తో బాధ పడుచు చికిత్స పొందుచున్న వారికి ఎం ఎం డి ప్రోగ్రాం క్రింద మంజూరైన కిట్స్ అనగా టబ్, మగ్, సబ్బు, ఆయింట్మెంట్ మరియు టవల్ అందరికి జిల్లా అధికారి మరియు వైద్యాధికారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కురుపులు ఎక్కువ గా పెరగకుండా ఉండేందుకు గాను తీసుకోవలసిన జాగ్రత్త ల పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎస్ నంద కుమార్ . సి హెచ్ ఓ ఎస్ ఆర్ ప్రసాద స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్స్ శివ గణేష్, కె. ప్రశాంత్ కుమార్, ఎం పి హెచ్ ఎస్ నరసింహా రావు, చెన్నయ్య మరియు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### రోమన్ కతోలిక చర్చి గుంటూరు మాత్రాసనం పీఠాధిపతి

**గుంటూరు విద్య ఏప్రిల్ 30 ప్రభాతవార్త** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రోమన్ కాథోలిక చర్చ్ గుంటూరు మేత్రాసనం పీఠాదిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య కోరారు. ఈ మేరకు బ్రాడీపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రక్షణ చట్టం హక్కులను హరిస్తూ రాజ్యాంగ వ్యతిరేక తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పుతో దళిత క్రైస్తవుల్లో అభద్రత భావం నెలకొందన్నారు. ఈ తీర్పుపై సుప్రీం కోర్టు పునః సమీక్ష చేయాలని కోరారు. అదే విధంగా భవిష్యత్తులో దళిత క్రైస్తవులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను క్రైస్తవ, దళిత, ప్రజా సంఘాలతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాడి దళిత క్రైస్తవుల హక్కులను కాపాడేందుకు కార్యచరణ సిద్దం చేశామన్నారు. ఇందులో భాగంగా 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు చేయాలని, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలోనే ఉంచాలని కోరుతూ ఈ నెల 20వ తేదిన ఎల్ఈఎం స్కూల్ గ్రౌండ్(అంబేడ్కర్ సర్కి), గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ముందుగా బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జోహాన్ బాబురావు, దళిత, ప్రజా సంఘాల నాయకులు గద్దె రత్నశ్రీ, మధిర శేషయ్య, మద్దు ప్రేమజ్యోతిబాబు, జీఆర్ భగత్ సింగ్, ఏటుకూరి విజయ్‌కుమార్ మాదిగ, నల్లపు నీలాంబరం, సాధు మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో గీతాంజలి స్కూల్ టౌన్ ఫస్ట్

**వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:**

పది పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులతో తమ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించినట్లు గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్ పి.కృష్ణవేణి



తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 594 మార్కులతో డి వర్షిత టౌన్ ఫర్ సాధించగా 592 మార్కులతో బి శృతి,591 మార్కులతో పి నారాయణస్వామి,590 మార్కులతో ఆర్ దాక్షిణ్య బాయిలు సాధించినట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణ,కఠోర శ్రమ విలువలతో కూడిన విద్యలు,క్రమశిక్షణతో కూడినటువంటి పరీక్షలు ఈ నాటి చిన్నారుల విజయానికి కారణమని అభినందించారు. గత 16 సంవత్సరాలుగా 10వ తరగతి పరీక్షా ఫలితాలను టౌన్ ఫస్ట్ సాధిస్తూ ఈ 17వ సంవత్సరం కూడా టౌన్ ఫస్ట్ సాధించడం చాలా ఆనందంగా ఉందని అలాగే గర్వకారణంగా కూడా ఉన్నదని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అద్భుత ఫలితాలు సాధించిన చిన్నారులను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వై శేషగిరిరావు, కరస్పాండెంట్ వైఎల్ కిషోర్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయాలు,అపజయాలు జీవితంలో సహజం..

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** విజయాలు అపజయాలు అనేవి మానవ జీవితంలో సహజమని స్థానిక ఎస్సై ఎం. బాబురావు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్సై బాబురావు పదో తరగతి ఫలితాలపై మాట్లాడుతూ..పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించినా, సాధించలేకపోయిన విద్యార్థులు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించి తమ విద్యార్థులలో ధైర్యం నింపి, ఓదార్చాలన్నారు. అంతేగాని వారి మనసు నొప్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ మాట్లాడకూడదని వివరించారు.నేను పదో తరగతి ఫెయిల్ అయిన వాడినేనని, మరల కష్టపడి చదువుకొని ఉత్తీర్ణత సాధించి పోలీస్ ఉద్యోగం పొంది, అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఎస్సైగా కొనసాగుతున్నానని వివరించారు.అపజయం వెనుక విజయం దాగుంటుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు.ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడుతుంటే నా వద్దకు తీసుకురావాలని ఎస్సై సూచించారు. జీవితం అమూల్యమైనదని ఎవరూ కూడా చేజేతులారా పాడు చేసుకోవద్దని ఈసారి కాకపోతే వచ్చే ఏడాది విజయం సాధించవచ్చని ఉద్ఘాటించారు.



## బ్రహ్మోత్సవాలలో రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సందడి

**పెదనందిపాడు ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)** నాగులపాడు లోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 48వ కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామివారికి మూలమంత్ర జపములతో నిత్య పూజా కై కార్యాలు సాయంత్రం జపం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి స్తోత్రం పూర్వక



అక్కినలు విశేష మంగళ నీరాజనం లు తదితర కార్యక్రమాల ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గొల్లపూడి సాంబశివరావు సభ్యుల సహకారంతో స్వామివారి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.







# హైదరాబాద్ పాంచ్ పటాకా

(వార్త క్రీడా విభాగం)

సన్ రైజర్స్ హైదరాబాద్. నిలకడైన ఆటతీరుతో పంజాబ్ కింగ్స్ స్థానానికే ఎసరు పెట్టేలా కనిపిస్తోంది. ఒక్క మ్యాచ్ లో తప్పిస్తే ఆరెంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటింగ్ కొనసా గింది. ప్రతిమ్యాచ్‌లో 200 ప్లస్ పరుగులు సాధిస్తూ వస్తోంది. ఛేజింగ్‌లోనైనా, లక్ష్యాన్ని కాపాడుకోవడంలోనైనా ఈసీజన్‌లో మేమే టాప్ అనిపించుకుంటున్నారు. వరుసగా 5 విజయాల తో ప్లే ఆఫ్ రేసులో దూసుకుపోతోంది.

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయాలతో అదరగొడుతోంది. ఆరంభంలో తడబడ్డా... సొంత గడ్డ ఇచ్చిన బూస్టింగ్‌తో వరుస విజయాలు సాధిస్తోంది. ముంబై ఇండియన్స్ 244 రన్స్ టార్గెట్‌ను సైతం ఉఫ్ మనిపించింది. వరుసగా అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్లే ఆఫ్ రేసులో స్ట్రాంగ్ కంటెండర్ టీమ్‌గా నిలిచింది.

ఆరెంజ్ ఆర్మీ.. ఐపీఎల్ 2026 సీజన్‌ను ఓటమితో ఆరంభించింది. కోల్‌కతాపై విజయంతో రెండో మ్యాచ్‌లో గెలుపు బోణీ చేసినా...ఆతర్వాత వరుసగా రెండుఓటములు ఖాతాలో చేరాయి. సొంతగడ్డ ఉప్పల్ స్టేడియం వేదికగా ఆడిన తొలి మ్యాచ్‌లోనూ ఓటమి పొందడంతో సన్‌రైజర్స్‌పై నమ్మకం సడలింది. ఇక్కడి నుంచి అందరీ అంచనాలను భిన్నంగ్ ఆరెంజ్ టీమ్ గెలుపు ట్రాక్‌లో పడింది. సొంతగడ్డపై హాట్రిక్ విజయాలు అందుకుంది. ఉప్పల్ విజయాల బూస్టింగ్‌తో సన్‌రైజర్స్... జైపూర్, వాంఖడే లోనూ విజయ దుంధుబి మోగించింది. ముఖ్యంగా ముంబై మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆట పీక్‌కు చేరింది. భారీ టార్గెట్‌ను కూడా అలవోకగా ఛేధించింది. టార్గెట్ ఛేధించడంలోనే కాదు తమ స్కోర్లను కూడా కమిన్స్ సేన కాపాడుకుంటూ వస్తోంది.

సన్‌రైజర్స్ ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉంది. టాపార్డర్ మొత్తం పరుగుల వేటలో ఉంది. విధ్వంసకర బ్యాటింగ్ లైనప్... ఆరెంజ్ ఆర్మీకి విజయాల మీద విజయాలు కట్టబెడుతోంది. ఆరంభంలో విఫలమైన అభిషేక్ ఒక్కసారిగా ఆట గేర్ మార్చాడు. ఓ సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో 425 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండో స్థానంలో ఉంది కూడా సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్ హెన్రీ క్లాసెన్. అతను నాలుగ అర్ధసెంచరీలతో ఇప్పటివరకు 414 రన్స్ సాధించాడు. ఇక ఇషాన్ కిషన్ 40.25 బ్యాటింగ్ సగటుతో 312 పరుగులతో ఉన్నాడు. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఓ అర్ధసెంచరీతో సహా 262 రన్స్ చేశాడు. సూపర్ ఆల్‌రౌండర్‌గా ఎదిగిన నితీష్ కుమార్ బ్యాటింగ్‌లోనూ కీలక సమయంలో పరుగులు సాధిస్తూ జట్టు విజయాల్లో తనదైన రోల్ పోషిస్తున్నాడు.

సన్‌రైజర్స్ ఇపుడు భారీ లక్ష్యాలను ఛేధించడంలో దిట్టగా మారింది. బ్యాటర్లు పవర్ ప్లే నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకు పడుతున్నారు. టాప్‌ఆర్డర్‌లోని ట్రావిస్ హెడ్, అభిషేక్, ఇషాన్, క్లాసెన్‌లలో కనీసం ముగ్గురు ప్రతి మ్యాచ్‌లో ఇరగదీస్తూండడమే సన్‌రైజర్స్ విజయ రహస్యంగా మారింది. ఒకరు కాకపోతే మరొకరు బాధ్యత తీసుకుని మ్యాచ్ ఫినిషర్లుగా మారుతున్నారు. క్లాసెన్ నిలకడైన బ్యాటింగ్ కూడా ఆరెంజ్ ఆర్మీకి కలిసివస్తోంది. నితీష్ కుమార్-క్లాసెన్ జోడీ... చివరి ఓవర్లలో ప్రశాంతంగా ఆడుతూ మ్యాచ్‌లను గెలిపిస్తున్నారు.

ఇక పాట్ కమిన్స్ వచ్చిన తర్వాత సన్‌రైజర్స్ బౌలింగ్ మరింత పటిష్టంగా మారింది. కమిన్స్ బౌలింగ్‌లో కీలక మార్పులు చేస్తూ, జట్టును విజయపథంలో నడిపిస్తున్నారు. ఈ కారణాల వల్లనే సన్‌రైజర్స్ వరుస విజయాలతో దూసుకుపోతూ, పాయింట్ల పట్టికలో మూడోస్థానానికి చేరింది. ఇదే ఆటతీరు కొనసాగితే టాప్ ప్లేస్ కూడా ఖాయం.

*ముంబై 243 చేసినా ఓటమే
*రాజస్థాన్ 229 ఇచ్చినా పరాజయమే
*ఢిల్లీ ముందు 242 సెట్ చేసి విజయం
*చెన్నైకు 194 ఇచ్చి కాపాడుకుంది
*రాజస్థాన్‌ను పేకమేడలా కూల్చింది
* వరుసగా 5 మ్యాచ్‌ల్లో గెలుపు
* 12 పాయింట్లతో మూడో స్థానం



## బ్యాటింగ్‌లో ఆర్సీబీ వైఫల్యం
# గుజరాత్ విక్టరీ

**అహ్మదాబాద్:** డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌కు గుజరాత్ టైటాన్స్ షాకిచ్చింది. సొంతగడ్డపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆర్సీబీ ఉంచిన 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని గుజరాత్‌టైటాన్స్ 15.5ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఐపీఎల్‌లో అయిదో విజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను పదిలంగా ఉంచుకుంది.

శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 18 బంతుల్లో 43 రన్స్ సాధించాడు. జాస్ బట్లర్ కూడా 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో చెలరేగి 39 రన్స్ చేసి గెలుపుకు బాట వేశారు. సాయి సుదర్శన్(6), వాషింగ్టన్ సుందర్(12), షారుక్ ఖాన్(8) నిరాశపర్చినా.. మిగతా పనిని రాహుల్ తెవాటియా(27), రషీద్ ఖాన్(7) పూర్తి చేసి గుజరాత్ టైటాన్స్‌కు విజయం అందించారు.



వరుసగా 5 ఫోర్లు బాదిన విరాట్ కోహ్లిని అవుట్ చేసిన ఆనందంలో కగిసో రబడ

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి విరాట్ కోహ్లి దూకుడు ఆరంభం ఇచ్చాడు. రబడ తొలి ఓవర్‌లో 5 వరుస బౌండరీలతో అలరించాడు. అయితే వెంటవెంటనే ఓపెనర్లు బెతెల్(5)ను సిరాజ్, కోహ్లి(28)ను రబడ అవుట్ చేశారు. పడిక్కల్, రజత్ పాటిదార్(19) మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ఆర్సీబీ వేగంగా వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌ను అర్షద్, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ కుప్పకూల్చారు. మరో ఎండ్‌లో దేవదత్ పడిక్కల్ ధాటిగా ఆడుతూ 24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40 పరుగులతో రాణించడంతో ఆర్సీబీ జట్టు వంద మార్కు దాటింది. చివర్లో భువనేశ్వర్ కుమార్ బ్యాట్‌తో 15 బంతుల్లో 15 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. గుజరాత్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ 19.2 ఓవర్లలోనే 155 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బౌలర్లలో అర్షద్ 3 వికెట్లు.. రషీద్ ఖాన్, హోల్డర్ రెండేసి వికెట్లు.. సిరాజ్, రబడ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## క్వార్టర్ ఫైనల్లో చైనీస్ తైపీతో భారత్ ఢీ

**హార్సెన్స్ (డెన్మార్క్):** థామస్ కప్ బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు.. క్వార్టర్‌ఫైనల్లో చైనీస్ తైపీతో తలపడనుంది. హార్సెన్స్‌లో నాకౌట్ డ్రా తీశారు. 2022ఛాంపియన్ భారత్.. గ్రూప్-ఎలో రెండో స్థానంలో నిలిచింది. కెనడా పై 4-1తో, ఆస్ట్రేలియాపై 5-0తో నెగ్గిన భారత్.. చివరి లీగ్ మ్యాచ్‌లో చైనా చేతిలో 3-2తో ఓటమి చవిచూసింది. గ్రూప్-ఎలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన చైనా, భారత్.. క్వార్టర్ ఫైనల్ చేరాయి. మరోవైపు చైనీస్ తైపీ చెమటోడ్చి క్వార్టర్‌ఫైనల్ చేరింది. గ్రూప్-సిలో అతిథ్య డెన్మార్క్‌పై నెగ్గింది. కాగా గ్రూప్-ఎలో అజేయంగా నిలిచి అగ్రస్థానంలో నిలిచిన డిఫెండింగ్ ఛాంపియన్ చైనా.. క్వార్టర్ ఫైనల్లో మలేషియాతో తలపడుతుంది. 14సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఇండోనేషియాను అద్భుత రీతిలో ఓడించిన ఫ్రాన్స్‌తో.. గ్రూప్ బి టాపర్ జపాన్ తలపడుతుంది. మరోవైపు, గ్రూప్- సిలో రెండవ స్థానంలో నిలిచిన ఆతిథ్య డెన్మార్క్..థాయిలాండ్‌తో తలపడనుంది. ఇండోనేషియా తర్వాత 11 టైటిళ్లతో చైనా రెండవ అత్యంత విజయవంతమైన జట్టుగా ఉంది. 2022లో బ్యాంకాక్‌లో భారత్ చరిత్ర సృష్టించింది, ఫైనల్‌లో ఇండోనేషియాను 3-0 తేడాతో ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. మరోసారి అప్పటి ఫీట్ సాధించాలని భారత పురుషుల జట్టు ఉవ్విళ్లూరుతోంది.

## మాడ్రిడ్ ఓపెన్ టెన్నిస్
# సెమీస్‌లో సినర్

**మాడ్రిడ్:** ప్రపంచ నెంబర్ వన్ జానిక్ సినర్ జోరు మాడ్రిడ్ ఓపెన్‌లో కొనసాగుతోంది. జానిక్ సినర్ 6-2, 7-6 (7/0) తేడాతో విజయంతో సంచలనాల రఫెల్ జోడార్‌కు ముగింపు పలికి సెమీఫైనల్లో ప్రవేశించాడు. దీంతో సినర్... వరుసగా తొమ్మిదో మాస్టర్స్ 1000 టోర్నీలోనూ సెమీఫైనల్స్‌కు చేరి రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. 19 ఏళ్ల జోడార్ ఈ క్లే సీజన్ టూర్‌లో సంచలనం సృష్టించాడు. మారకేష్‌లో తన తొలి ఏటీపీ టైటిల్‌ను గెలుచుకోవడమే గాక, బార్సిలోనాలో సెమీస్‌కు, మాడ్రిడ్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అయితే ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడి చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన సినర్‌కు... రెండో సెట్‌లో జోడార్ నుంచి అనూహ్యంగా పోటీ ఎదురైంది. పోటాపోటీగా పాయింట్లు సాధించడంతో సెట్ టైబ్రేకర్ వరకు కొనసాగింది. చివరకు విజయం అనుభవజ్ఞుడైన సినర్‌కు వరించింది. మరో క్వార్టర్ ఫైనల్లో ఆర్థర్ ఫిల్స్ 6-3, 6-4 తేడాతో జిరి లెహెకాను ఓడించాడు. సెమీ ఫైనల్లో సినర్‌తో తలపడేదుకు సిద్ధమయ్యాడు.




## కోస్టియుక్ జైత్రయాత్ర

మహిళల సింగిల్స్‌లో మార్టా కోస్టియుక్ జైత్రయాత్ర కొనసాగిస్తూ సెమీఫైనల్ చేరింది. క్వార్టర్ ఫైనల్లో ఆమె 7-6, 6-0తో 13వ సీడ్ లిండా నోస్కోవాపై గెలిచి వరుసగా 10వ విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో ఆమె లక్కీ లూజర్ అనస్తాసియా పొటపోవాతో సెమీ ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. 26వ సీడ్ అయిన ఈ ఉక్రేనియన్ క్రీడాకారిణి 23 బ్రేక్ పాయింట్లను సృష్టించింది.




## పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్
# నష్టాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 30:** అమెరికా,ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భగ్గుమనడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూ శాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడం తో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 582.86పాయింట్లు నష్ట పోయి 76,913.50 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 180.10 పాయింట్లు క్షీణించి 23,997.55 వద్ద ముగిసింది.ఇరాన్ శాంతి ప్రతిపాదనను అమెరికా తిరస్కరించడం, కీలకమైన చమురు రవాణా మార్గం హర్మ్యాజ్ జలసంధి వద్ద దిగ్బంధనాన్ని తీవ్రతరం చేయడంతో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుం దనే ఆందోళనలను పెంచింది. ఫలితంగా ద్రవ్యో ల్బణం భయాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.ఈ ప్రభావంతో ఐటీ, ఫార్మా వంటి డిఫె న్సివ్ రంగాలు మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్, నిఫ్టీ కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్స్ సూచీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో టాటామోటార్స్, హిందా ల్కో ఇండస్ట్రీస్ వంటివి టాప్ లూజర్లుగా నిలి చాయి. మరోవైపు, ముడిచమురు ధరలు 120 డాలర్ల సమీపానికి చేరడంతో రూపాయి విలువ కూడా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 95.20 స్థాయికి బలహీనపడింది. ఎల్అండ్‌టి 2.03, ఐసిఐసిఐబ్యాంకు 1.09, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.98శాతం క్షీణించాయి.

బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచ 1.01శాతం, స్మాల్ క్యాప్ సూచీ 0.50శాతం చొప్పున పతనం అయ్యాయి. బిఎస్ఇలో 1649 షేర్లు పెరిగితే 2532 షేర్లు పతనం అయ్యాయి. 165 షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. శుక్రవారంమేడే కావడంతో స్టాక్ మార్కెట్లు సెలవులో ఉంటాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.78శాతంపెరిగి రూ.1.51,700కి పెరిగింది. అమెరికా పదేళ్ల బాండ్లు 0.41శాతంపెరిగి 4.40శాతానికి చేరా యి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడి చమురు జూన్ సెటిల్‌మెంట్‌ధరలు 1.29డాలర్లు తగ్గి బ్యారెల్‌కు 116.74 డాలర్లుగా ఉన్నాయి. దీనికి తోడు ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను పెంచేందుకు అంగీకరించలేదు. ఫెడరల్ ఓపెన్ మార్కెట్‌కమి టీలో 8 మందిలో నలుగురు వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించాలని, 3.5 నుంచి 3.75శాతంవద్దనే ఉంచాలని వెల్లడించారు. దీనితో జెరోమ్‌పావెల్ వడ్డీరేట్లజోలికి వెల్లలేదు.

ఇక స్టాక్ విభాగాలపరంగా యూనిలీవర్ 2.70 శాతం క్షీణించింది. బజాజ్‌ఫైనాన్స్ 0.72 శాతం పెరిగింది. బజాజ్‌ఫిన్‌సెర్వ్ 0.99శాతం,బజాజ్ ఆటో 4.78శాతం, మీషూ11.72 శాతం చొప్పున పెరిగాయి.ఎంటార్ టెక్నాలజీస్ 14.09శాతం జంప్‌చేసింది. కెమ్‌ఇండియా ప్రాజెక్ట్స్ ఎగువ సర్క్యూట్‌లో అంటే 20శాతంమేర పెరిగింది. నికర లాభాలుపెరగడమే ఇందుకు కీలకం. టెక్నో ప్లాస్ట్ ఇండియా 4.89శాతం ర్యాలీతీస్తే ఆదాని పవర్ 1.35శాతం ముందుకు కదిలింది. ఆర్పీజీ లైఫ్‌సైన్సెస్ 13.07శాతం ఒక్కసారిగాపెరిగింది. ఎంఫసిస్ కూడా 1.17శాతంపెరిగింది. కంపెనీ లాభాలు పెరగడమే ఇందుకు కీలకం.

# చరిత్రాత్మక కనిష్టానికి రూపాయి!

**ముంబయి, ఏప్రిల్ 30:** దేశీయ కరెన్సీ రూపాయి గురువారం భారీ పతనం చవిచూసింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ తొలిసారిగా 95 మార్కును దాటి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అమెరికా, ఇరాన్ మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన వైఖరి వంటి అంశాలు రూపాయిని తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాయి. గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 95.07 వద్ద ఆల్‌టైమ్ కనిష్టాన్ని తాకింది. ఆ తర్వాత మరింత బలహీనపడి ఇంట్రాడేలో 95.126 స్థాయికి, సెషన్ మధ్యలో 95.20 స్థాయికి కూడా పడిపోయింది.

# చందాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) చందాదారులకు త్వరలో గుడ్ న్యూస్ అందుతోంది. ఉద్యోగుల కనీస పెన్షన్‌ను భారీగా పెంచడంతో పాటు ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించడంపై ప్రభుత్వం,ఈపీఎఫ్ఓ దృష్టి పెట్టాయి. ఉద్యోగుల పింఛను పథకంకింద ఇస్తున్న కనీస పెన్షన్ రూ.1,000గా ఉంది.దీనిని ఏకంగా రూ.7,500కు పెంచాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడి, పార్లమెంటరీ కమిటీ సిఫార్సుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఇదే సమయంలో చందాదారుల ఖాతాలకు 8.25 శాతం వడ్డీ రేటును జమ చేసే ప్రతిపాదన ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. ఏటీఎం విత్ డ్రాయల్స్ చందాదారులకు మరింత ఊరటనిచ్చేలా, ఏటీఎంల ద్వారా నేరుగా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యంపై ఈపీఎఫ్ఓ కసరత్తు చేస్తోంది. మరోవైపు క్లెయిమ్స్ పరిష్కారంలో ఈపీఎఫ్ఓ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 8.31 కోట్ల క్లెయిమ్స్‌ను పరిష్కరించింది.

# ఆల్ఫాబెట్ రాబడులు 94.7 బిలియన్ డాలర్లు

**కాలిఫోర్నియా, ఏప్రిల్ 30:** అంతర్జాల సెర్చింజన్‌గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ తొలి త్రైమాసికంలో అమ్మకాలు 94.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గూగుల్ క్లౌడ్‌సేవలు 63శాతం రాబడులు పెంచుకోగలిగింది. మార్కెట్ నిపుణుల అంచనాలు 91.6 బిలియన్ డాలర్లను అధిగమించింది. కంపెనీ ప్రతి వాటాకు 5.11డాలర్లు రాబడులుసాధించినట్లు వాల్‌స్ట్రీట్‌లో నిపుణులు అంచనావేసారు. ఆల్ఫాబెట్ షేర్లు 7.6శాతంపెరిగి 376.35 డాలర్లకు పెరిగాయి. బుధవారం నాటి ముగింపుతో స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకూ 12శాతం పెరిగింది. బిల్డ్ ఎఐ మోడళ్లు, ఎఐ టూల్స్ అభివృద్ధిచేయడంతో గూగుల్ రాబడులు కూడా గణనీయంగాపెరిగాయి. మూడేళ్లక్రితం ప్రారంభించిన గూగుల్ క్లౌడ్ బిజినెస్ సేవలు ఇపుడు లాభదాయకంగా మారాయి. ఎఐ సాఫ్ట్‌వేర్; మౌలికవసరులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెంచాయి. జెమిని చాట్‌బాట్‌యాప్, ఎంటర్‌ప్రైజ్ టూల్స్ వంటివి మంచి ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇక సందేహాల తనిఖీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. గూగుల్ ఇంటిగ్రేటెడ్ ఎఐ టూల్స్ విశ్వవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు అందిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ వీడియోకాల్‌లో వెల్లడించారు.

## భారత్‌లో 70 కోట్లు దాటిన
# ఫోన్‌పే యూజర్లు

**ముంబయి, ఏప్రిల్ 30:** భారత డిజిటల్ పేమెంట్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఫోన్‌పే మరో రికార్డు సాధించింది. ప్లాట్‌ఫామ్‌పైరిజిస్టర్డ యూజర్ల సంఖ్య 70కోట్లు దాటినట్లు గురువారం అధికారికంగా ప్రకటించింది.దేశ జనాభాలో ఇంత భారీ స్థాయిలో యూజర్లను కలిగి ఉండటం, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల పంపిణీలో ఫోన్‌పే ఎంతగా విస్తరించిందో తెలియజేస్తోంది. ప్రతి 6 రోజులకు 10 లక్షల కొత్త యూజర్లు చేరుతున్నట్లు ప్రకటించింది. తొలినాళ్లలో మొదటి 10లక్షల మంది వినియోగదారులను చేరడానికి 136రోజులు తీసుకోగా ప్రస్తుతం కేవలం 6రోజుల్లోనే 10 లక్షల మంది కొత్త యూజర్లు తమ ప్లాట్‌ఫామ్‌లో చేరుతున్నారని కంపెనీ తెలిపింది. 2023నుంచి 2025 ఆర్థికసంవత్సరం వరకు,ఫోన్‌పే 56.25 శాతం స్థిరమైన వార్షిక వృద్ధి రేటును నమోదు చేసింది. వినియోగదారుల నమ్మకం, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, సులభమైన, సురక్షితమైన డిజిటల్ చెల్లింపుల అనుభవాన్ని అందించడంపై దృష్టి పెట్టడమే ఈ వృద్ధికి ప్రధాన కారణం.




## నేటినుంచి కొన్ని రూల్స్‌లో
# మార్పులు, చేర్పులు

**ముంబయి, ఏప్రిల్ 30:** మేనెల ప్రారంభం అవుతుండటంతో పలు నిబంధనలు, పలు సవరణలు, మార్పులు చేర్పులుఅమలులోకి వస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ ధరల నుంచి క్రెడిట్ కార్డు చార్జీల వరకు, ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణల వరకు అనేక రంగాల్లో కొత్త నిబంధనలు అమలు కాను న్నాయి. ప్రతి నెలా మొదటి తేదీన చమురు మార్కెటింగ్ సంస్థలు గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తాయి. ఈ క్రమంలో మే 1న గృహ, వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. దీని ప్రభావం సాధారణ కుటుంబాల నుంచి హోటళ్లు, రెస్టారెంట్ల వరకు అందరిపైనా పడుతుంది.ఇకపై గ్యాస్ బుకింగ్ విషయంలో కూడా కొత్త నిబంధనలు రానున్నాయి. ఒకసారి సిలిండర్ బుక్ చేశాక, మళ్లీ బుక్ చేయడానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల నిరీక్షణ కాలాన్ని తప్పనిసరి చేస్తోంది.డెలివరీ ప్రక్రియలో భద్రతను పెంచేందుకు డెలివరీ అథెంటికేషన్ కోడ్ విధానాన్ని తప్పనిసరి. వినియోగ దారుడు ఓటీపీని డెలివరీ ఏజెంట్‌కు చెప్పాల్సి ఉంటుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14